# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 12-03-2024 | సంపుటి: 16 | సంచిక: 354 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్ఠి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్ఠి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## దేశ సాంకేతిక విప్లవంలో మహిళలే కీలకం

మరింత విస్తరించనున్న డ్రోన్ సాంకేతికత

సశక్తి నారీ వికసిత్ భారత్ కార్యక్రమంలో మోడీ

మరోమారు తమదే అధికారమని ధీమా



న్యూఢిల్లీ,మార్చ్11: భారత్‌లో సాంకేతిక విప్లవాన్ని మహిళలే ముందుండి నడిపిస్తారని మిగతా 2లో..

## మిషన్ దివ్యాస్త్ర సక్సెస్..

అగ్ని-5 క్షిపణి ప్రయోగం విజయవంతం

బహుళ లక్ష్యాలను ఛేదించగల క్షిపణి

శాస్త్రవేత్తలకు మోదీ అభినందనలు



న్యూఢిల్లీ,మార్చ్11: భారత్ రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ ..ఆర్డీవో మరో విజయం సాధించింది. మిషన్ దివ్యాస్త్ర పేరుతో చేపట్టిన అగ్ని-5 క్షిపణి ప్రయోగం విజయవంతమైంది. ఈ క్షిపణికి బహుళ లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యం ఉంది. మిగతా 2లో..






## డబుల్ఇళ్ల పేరుతో పేదలకు
# కేసీఆర్ మోసం
## డబుల్ ఇళ్లున్న ఊరుచూపి ఓట్లు అడగబోం



- కేసీఆర్‌కు సిఎం రేవంత్ సవాల్
- భద్రాద్రి వేదికగా ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం
- పథకాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్
- ఎన్ని ఇళ్లు కట్టించారో చూపాలని బిజెపికి కూడా సవాల్
- వరదనీటి కరకట్ట నిర్మించేందుకు 500కోట్లు మంజూరు
- ఇందిరమ్మ సాయంలో ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక సాయం
- వారికి అదనంగా మరో లక్ష ఇవ్వనున్న ప్రభుత్వం
- 6లక్షల సాయం అందిస్తామన్న భట్టి

భద్రాద్రి కొత్తగూడెం,మార్చ్11: భద్రాచలంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆశీస్సులతో ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభం ఎంతో సంతోషంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భగవంతుడి సన్నిధిలో ఈ కార్యక్రమం ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. అన్నింటికి మిగతా 2లో..

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

- పట్టువస్త్రాలు సమర్పించిన సిఎం రేవంత్ దంపతులు
- మంత్రులు భట్టి, ఉత్తమ్ ,తదితరుల రాక
- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- తీర్థప్రసాదాలు ఇచ్చి, ఆశీర్వాదం చేసిన పండితులు



యాదగిరిగుట్ట,మార్చి11: శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు వేడుకలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సతీసమేతంగా పాల్గొన్నారు. ఆయనతోపాటు మిగతా 2లో..

# 14 ఎంపీ సీట్లు గెలుస్తాం..

## బీఆర్ఎస్, బీజేపీ.. రెండు పార్టీలు ఒక్కటే

- కాంగ్రెస్ ఓడించాలని భ్రమలు పడుతున్నాయి
- ప్రభుత్వాన్ని కూల్చేయాలని చూస్తున్నాయి
- మణుగూరు ప్రజాదీవెన సభలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మార్చి11: తెలంగాణలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం ముమ్మరం చేసింది. మహబూబ్ నగర్ లో తొలి సభ నిర్వహించి ఎన్నికల సమర శంఖారాన్ని పూరించింది. తాజాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో ప్రజాదీవెన సభ నిర్వహించింది. ఈ సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. బీఆర్ఎస్, బీజేపీలపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఈ రెండు పార్టీలు ఒక్కటేనని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి కాంగ్రెస్ ను లక్ష్యంగా చేసుకున్నాయని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడించాలని భ్రమలు పడుతున్నాయని విమర్శించారు. తమ ప్రభుత్వాన్ని కూల్చేయాలని చూస్తున్నాయని సీఎం రేవంత్ ఆరోపించారు. మణుగూరు సభ వేదికగా బీఆర్ఎస్ కు సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరికలు జారీ చేశారు. తాము గేట్లు తెరిస్తే గులాబీ పార్టీలో ఎవరూ మిగలరని స్పష్టంచేశారు. కేసీఆర్ ఫ్యామిలీ తప్ప అందరూ కాంగ్రెస్ లోకి వచ్చేస్తారని అన్నారు. బీజేపీ ప్రకటించిన 9 సీట్లలో బీఆర్ఎస్ తమ అభ్యర్థులను ప్రకటించలేదని తెలిపారు. బీఆర్ఎస్ ప్రకటించిన 4 సీట్లలో బీజేపీ అభ్యర్థులను ప్రకటించడంలేదన్నారు.వీళ్ల అవగాహన ఎలా ఉందో ప్రజలు మిగతా 12లో..

## భట్టిని కింద కూర్చోబెట్టారు

- దళితజాతికి తీరని అవమానం
- మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ విమర్శలు
- స్వామి సన్నిధిలోనే భట్టికి అవమానం
- సిఎం రేవంత్ క్షమాపణలు చెప్పాల్సిందే
- ఎమ్మెల్సీ కవిత డిమాండ్



హైదరాబాద్,మార్చి11: యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి సాక్షిగా డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు అవమానం జరిగిందని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ... రెడ్డి నాయకుల దగ్గర ఒక ఎస్సీ బిడ్డను క్రింద కూర్చోబెట్టారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సతీమణినిపైన కూర్చోబెట్టి బీసీ బిడ్డ అయిన కొండా సురేఖను కింద కూర్చోబెట్టారన్నారు. దేవుడి దగ్గరే ఇంత అవమానం జరిగితే దళిత జాతి ఎక్కడ చెప్పుకోవాలి?... ఎవరికి చెప్పుకోవాలని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడైనా భట్టి విక్రమార్కనే అవమానించారన్నారు. 4 యేండ్ల స్వాతంత్ర భారతంలో దళితులకు కాంగ్రెస్ పార్టీలో మిగతా 12లో..

## ఎన్నికల బాండ్ల వివరాలు
# వెల్లడించాల్సిందే

నేడే ఈసీకి అందచేయాలని ఎస్‌బిఐకి సుప్రీం ఆదేశాలు

మరింత గడువు ఇవ్వాలన్న అభ్యర్థనను తోసిపుచ్చిన ధర్మాసనం



న్యూఢిల్లీ,మార్చి11: ఎన్నికల బాండ్ల వివరాలను వెల్లడి చేయడానికి గడువును జూన్ 30 వరకూ పొడిగించాలంటూ ఎస్‌బీఐ దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం సోమ వారం విచారణ జరిపింది. రాజకీయ పార్టీల కు రహస్యంగా నిధులు అందించడానికి వీలు కల్పించే ఎన్నికల బాండ్ల పథకాన్ని గత నెల 15న సుప్రీంకోర్టు రద్దు చేసిన సంగతి తెలిసిందే. వాటి ద్వారా పార్టీలకు అందిన సొమ్ము, ఇచ్చిన దాతల వివరాలను ఈ నెల 6లోగా ఎన్నికల సంఘానికి అందించాలని నాడు ఎస్‌బీఐని ధర్మాసనం ఆదేశించింది. ఈ క్రమంలో మరింత గడువు కావాలంటూ ఎస్‌బీఐ సుప్రీంను ఆశ్రయించింది. దాతలు, గ్రహీతల వివరాలను మిగతా 12లో..

**ఎన్నికల బాండ్ల వివరాల వెల్లడికి భారతీయ స్టేట్ బ్యాంకు ఎస్‌బీఐకి అదనపు గడువు ఇవ్వలేమని సుప్రీం తేల్చిచెప్పింది. మంగళవారంలోగా వెల్లడించాల్సిదేనని స్పష్టం చేసింది అదనపు సమయం కోరడంపై సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. మార్చి 12లోగా విరాళాల వివరాలు వెల్లడించాలని ఆదేశించింది. ఈ మేరకు బ్యాంకు చేసిన అభ్యర్థనను తోసిపుచ్చింది. అలాగే ఆ సమాచారాన్ని మార్చి 15 సాయంత్రం 5 గంటల్లోగా బహిర్గతపర్చాలని ఈసీకి స్పష్టం చేసింది.**

## అన్ని రాష్ట్రాల అధికారులతో
# సీఈసీ భేటీ

ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష

ఈ వారంలోనే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం!?




న్యూఢిల్లీ,మార్చ్11: సార్వత్రిక ఎన్నికల నిర్వహణ కోసం కేంద్ర ఎన్నికల సంఘం సన్నద్ధమవుతోంది. త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుంది. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు తెలుస్తోంది. కేంద్ర ఎన్నికల సంఘం బృందం ఇప్పటికే ఆయా రాష్ట్రాల్లో పర్యటించి పరిస్థితులను అంచనా వేశారు. ఇక ఈ వారంలోనే ఎన్నికల నోటిఫికేషన్ రావొచ్చని వార్తలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే ఎన్నికల నిర్వహణలో భాగంగా సోమవారం రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించిన ఎన్నికల మిగతా 12లో..

## పౌరసత్వ సవరణ చట్టం-2019 అమలుకు చర్యలు

గెజిట్ విడుదల చేసిన కేంద్ర హోం మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ,మార్చ్11: ఎంతో వివాదాస్పదమైన పౌరసత్వ సవరణ చట్టం-2019 కు సంబంధించిన విధి విధానాలు, అమలు నిబంధనలను.. నాలుగేళ్ల తర్వాత నేడు ప్రకటించింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ వీటిని గెజిట్ విడుదల చేసింది. మిగతా 12లో..







# సంపాదకీయం

## అధికారమే అన్ని పార్టీల లక్ష్యం !

దేశంలో రాజకీయాల తీరు మారుతోంది. అధికారమే లక్ష్యంగా ఎత్తులు పైఎత్తులు వేస్తున్నారు. రాజకీయ నాయకులు కూడా తమకు ఎక్కడ అనుకూలమో అక్కడ చేరుతున్నారు. అధికారమే పరమావధిగా నేతలు పావులు కదుపుతున్నారు. తెలంగ్యాణలె ఎన్నికైన ప్రజాప్రతినిధులంతా అధకార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఓటమి చెందిన లేకుంటా ఇంతకాలం రాజకీయంగా అవకాశం కోల్పోయిన వారంతా బిజెపిలో చేరుతు న్నారు. ఎపిలో బిజెపితో పొత్తుకోసం వెంటపర్లాడిన టిడిపి-జనసేన కూటమి ఎట్టకేలకు ఎన్‌డిఎ కూటమిలో భాగస్వామ్యం అయ్యింది. మొత్తంగా రాజీయ నాయకులు గెలుపు ఎలా అన్న సూత్రం ఆధారంగా తమ రాజకీయాలను నెరపుతున్నారు. అయితే ప్రజలు సచ్ఛీల రాజకీయాలను కోరుకుంటున్నారు. బతకాడానికి అవకాశాలు కలిగేలా పాలన చేసే నేతలు రావాలని ఆశిస్తున్నారు. ప్రజలకు కావాల్సింది సమస్యలను పరిష్కరించడం.. శాంతిభద్రతలను పరిరక్షించడం..అవినీతికి దూరంగా ఉండడం ముఖ్యం. ప్రజలు విజ్ఞులు. రాజకీయ నేతలను మించి ఆలోచన చేయగలరు. రాజకీయ నేతలు అదేపనిగా తాయిలాలు ఎందుకు ఇస్తున్నారో తెలుసుకోగలరు. చిత్తశుద్ధితో పనిచేస్తున్నారా లేదా తెలుసుకోగలరు. అందుకే ఎప్పుడైనా ఫలితాలు ప్రజల విజ్ఞతకు దర్పణంగా చూడాలి. వారు విచక్షణతో వేసిన ఓటుగా భావించాలి. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కూడా అన్నాహజారే స్ఫూర్తితో అవినీతికి వ్యతిరేకంగానే రాజకీయాల్లోకి వచ్చారు. ఢిల్లీలో కొత్తగా ప్రయోగాలు చేయడానికి ఏమీ లేకున్నా సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇచ్చారు. దాని ప్రభావం పంజాబ్‌పై పడింది. సాగుచట్టాలపై మొండి వైఖరి కారణంగా పంజాబ్‌లో బిజెపి భారీ మూల్యం చెల్లించుకుందనే చెప్పాలి. అయితే పన్నుల రూపంలో వసూలు చేస్తున్న ఆదాయాన్ని పాలకులు సంక్షేమం పేరిట అప్పనంగా నగదుబదిలీలు, ఉచిత పంపిణీ పథకాలతో ప్రజలను ఓట్ల యంత్రాలుగా మారుస్తున్నారు. ఈ విషయంలో ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు ఢిల్లీ ముందంజలో ఉంది. తాత్కాలికంగా ఇది మంచి ఫలితమే ఇచ్చినా అభివృద్ధికి నిరోధకంగా తయారవుతుందని గుర్తించాలి. ఇకపోతే యూపిలో యోగి ఆదిత్యనాథ్ రాకుముందు ఉన్న యూపికి..నేటి యూపికి భారీ తేడాను గమనించవచ్చు. ఎస్పీ కాలంలో అక్కడ గూండారాజ్యం కొనసాగింది. ములాయం సిఎంగా ఉన్నప్పుడు, అఖిలేశ్ యాదవ్ సిఎం అయిన తరవాత కూడా ఇదే కొనసాగింది. గుండాలు తమ ఇష్టం వచ్చినట్లుగా రాజ్యాన్ని ఏలారు. యూపిలో పాలనపై దృష్టి పెట్టిన యోగి గూండాలను నిర్దాక్షిణ్యంగా అణచివేశారు. అక్రమార్కులకు సింహస్వప్నంగా నిలిచారు. శాంతిభద్రతలకు ప్రాధాన్యం ఇచ్చారు. గ్రామాల్లో ప్రజలు నిర్భయంగా తమ పనులు చేసుకునే విధంగా పాలనను తీర్చి దిద్దారు. రేపులు, దందాలు చేసే వారిని అణచివేశారు. ఈ క్రమంలోనే ప్రజలు మరోమారు యోగికి పట్టం కట్టారని తెలుసుకోవాలి. ప్రజల పాలనను మరచి ఇప్పుడు ప్రశాంత్ కిశోర్ లాంటి వారిపై ఆధారపడి గెలుపు ఎలా అనే సూత్రాన్ని పాటించాలనుకునే వారికి ప్రజలు ఎప్పటికప్పుడు బుద్ధ ఇచెబుతూనే ఉన్నారు. నిజానికి ప్రజలకు కావాల్సింది ఇది కాదు. వారికి ప్రశాంత జీవనం, బతకడానికి అవకాశాలు కావాలి. ప్రజలను ప్రేమతో,పనులతో గెలవాల్సిన పాలకులు ఎదుటి వారిని శతృవులుగా చూస్తున్నారు. సవాళ్లు విసురుతున్నారు. అభివృద్ధి, పాలన తదితర అంశాలనే ప్రధానంగా దృష్టి సారిస్తే ప్రలజు తప్పకుండా ఆదరిస్తారు. అయినా కాంగ్రెస్ తన రాజకీయాల తీరును మార్చుకోవడం లేదు,. అధికార బిజెపి తప్పులను ఎత్తిచూపి తాము ఎలా ముందుకు పోవాలనుకుంటున్నామో..ప్రత్యామ్నాయం ఎందుకో చెప్పడం లేదు. కొడుకు, కూతురు మాత్రమే కాంగ్రెస్ అన్న విధానంలో ఉన్న సోనియా తీరు ప్రజలకు రుచించలేదు. అందుకే వారు ఎక్కడ ప్రచారం చేసినా కాంగ్రెస్ ఓటమి పొందుతోంది. ఇండియా కూటమి కూడా బలంగా అడుగులు వేయడం లేదు. బెంగాల్లో తృణమూల్ ఒంటరి పోరాటం చేస్తామని ప్రకటించింది. ఇది కాంగ్రెస్‌పై నమ్మకం లేకనే అని తెలుసుకోవాలి.ప్రతిఎన్నికల్లో గెలుపోటములు సమజమే అయినా గెలిచిన వారి ప్రత్యేకతను మాత్రమే చర్చించాలి. ఇదే క్రమంలో జాతీయ కాంగ్రెస్ తిరుగులేని పతనాన్ని లిఖించు కుంది. తాజా ఎన్నికల ఫలితాలతో దేశంలోనే కాంగ్రెస్ ఒక అప్రధాన రాజకీయ శక్తిగా మిగిలిపోయింది. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్‌కు పూర్వ వైభవాన్ని పునరుద్ధరించేందుకు చేస్తున్న ప్రయత్నా లు ఫలించడంలేదు. ఇండియా కూటమి పెట్టినా పెద్దగా ముందుకు కదలడం లేదు. ఇందుకు కారణాలను వారే విమర్శ చేసుకోవాలి. ఓ రకంగా చెప్పాలంటే కాంగ్రెస్ పునరుజ్జీవానికి ఎంతగా ప్రయత్నం చేసినా ప్రజలను ఆకట్టుకోలేక పోయారు. అంటే ప్రజలు నమ్మగలిగేలా వారి ప్రయత్నాలు లేవనే చెప్పాలి. పదేళ్ల యూపిఎ పాలనలో మన్మోహన్‌ను కీలుబొమ్మ ప్రధానిగా పెట్టుకున్న సోనియా,రాహుల్‌లు అవినీతిలో మునిగి తేలారు. గత పదేళ్ల యూపిఎ పాలనతో పోలిస్తే మోడీ పదేళ్ల పాలన వెయ్యి రెట్లు మెరుగన్న భావనలో ప్రజలు ఉన్నారు. గతంలో తమ పాలనలో ప్రజల విశ్వాసాన్ని చూరగొనడంలో కాంగ్రెస్ విఫలమయింది. తత్ఫలితంగానే అధికారాన్ని మళ్లీ కైవసం చేసుకోలేకపోయింది. అందుకే ప్రస్తుత నాయకత్వంలో కాంగ్రెస్ మళ్లీ జాతీయ రాజకీయాలలో ప్రధాన శక్తి కావడం అసంభవమనే చెప్పాలి. ప్రజలతో మమేకం కావడం ద్వారా వారి మనసులను గెలుచునే రాజకీయాలు చేయాలి. అప్పుడే ప్రజలు నమ్ముతారు. ప్రజలను నమ్మించేలా కార్యక్రమాలు ఉండాలి. కార్యాచరణ ఉండాలి. అప్పుడే విజయానికి చేరువ అవుతారు.

## మిషన్ దివ్యాస్త్ర సక్సెస్..

మొదటిపేజీ తరువాయి..

మిషన్ దివ్యాస్త్ర విజయవంతం కావడంపై ప్రధాని నరేంద్ర మోదీ సంతోషం వ్యక్తం చేశారు. డీఆర్డీవో శాస్త్రవేత్తలను అభినందించారు. అగ్ని-5 మిషన్ దివ్యాస్త్రను స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించారు. ఈ క్షిపణిని మల్టిపుల్ ఇండిపెండెంట్ టార్గెటబుల్ రీ-ఎంట్రీ వెహికల్ సాంకేతికతతో డెవలప్ చేశారు. మిషన్ దివ్యాస్త్ర అగ్ని-5ను ఒకే క్షిపణి సాయంతో వార్ హెడ్లను వివిధ టార్గెట్ పై ప్రయోగించే అవకాశం కలుగుతుంది. అగ్ని-5కి 5 వేల



కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యం ఉంది. ఇది ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి. అలాగే అణ్వాయుధాల తీసుకెళ్లే సత్తా కూడా ఉంది. చైనాకు ఈ విషయంలో సామర్థ్యం ఉంది. ఆ దేశం వద్ద డాంగ్ ఫెంగ్ -41 లాంటి క్షిపణులు ఉన్నాయి. ఈ క్షిపణులు 12 వేల నుంచి 15 వేల కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగలవు. ఈ నేపథ్యంలో భారత్ కూడా తన సామార్థ్యాన్ని పెంచుకునే చర్యలు చేపట్టింది. ఈ క్రమంలోనే అగ్ని-5 ను రూపొందించింది. మిషన్ దివ్యాస్త్ర అగ్ని-5 ఆసియా పరిధిలోనికి ఏ దేశంలోకైనా దూసుకెళ్లగల సత్తా ఉంది. అగ్ని-1 నుంచి అగ్ని-4 వరకు రూపొందించిన క్షిపణులు కనిష్టంగా 700 కిలోమీటర్లు, గరిష్టం 3,500 కిలోమీటర్లు మధ్య దూరంలోని లక్ష్యాలను ఛేదించగలవు. అగ్ని-1 నుంచి అగ్ని-4 వరకు భారత్ రక్షణ బలగాలకు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయి.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

మొదటిపేజీ తరువాయి..

మంత్రులు, ఇతర కాంగ్రెస్ నేతలు పూజల్లో పాల్గొన్నారు. తొలిసారిగా సీఎం హోదాలో యాదగిరిగుట్టకు వచ్చిన రేవంత్ రెడ్డికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొలిరోజు పూజలో పాల్గొన్న రేవంత్ రెడ్డి



సతీసమేతంగా స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పండితుల వేదాశీర్వచాలు తీసుకున్నారు. వారికి వేద పండితులు ప్రత్యేక తీర్థప్రసాదాలు అందించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా జరిగిన తొలి రోజు వేడుకలో సీఎం రేవత్‌తోపాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కొండా సురేఖ, కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ పూజల్లో పాల్గొన్నారు. యాదగిరిగుట్టలో లక్ష్మీనరసింహ స్వామివారి బ్రహ్మోత్సవాలు సోమవారం నుంచి 11 రోజులపాటు జరుగనున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి యాదగిరి గుట్టకు వస్తున్న వేళ భారీగా కాంగ్రెస్ శ్రేణులు అక్కడకు చేరుకున్నారు. ఈ సందర్భంగా కాసేపు తోపులాట జరిగింది. కొందరు కాంగ్రెస్ నేతలను గుడి వద్దకు వెళ్లనీయకుండా పోలీసులు అడ్డుకోవడం చర్చనీయాంశమైంది. పోలీసుల తీరుకు నిరసనగా వారంతా ధర్నా చేపట్టారు. పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వారికి సర్దిచెప్పడంతో వారంతా శాంతించి ఆందోళన విరమించారు. ఇకపోతే యాదగిరిగుట్టపై వెలసిన లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు ఇప్పటికే పూర్తి చేశారు. కాంగ్రెస్ సర్కారు వచ్చిన తర్వాత జరుగుతున్న తొలి బ్రహ్మోత్సవాలు కావడంతో ఆ పార్టీ నాయకులు కూడా దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. తొలి రోజు స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వస్తీవాచనం, అంకురారోపణం, విశ్వక్సేనారాధన, రక్షాబంధనంతో ఉత్సవాలకు శ్రీకారం



చుట్టారు. ఉదయం 11 గంటలకు సీఎం రేవంత్ తో పాటు సీనియర్ మంత్రులు వేడుకల్లో పాల్గొని భద్రాచలం వెళ్లారు. యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి వస్తున్న నేపథ్యంలో కొండపైన దేవస్థానం అధికారులు ఆంక్షలు విధించారు. ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు దర్శనాలను నిలిపివేసారు. కొండపైకి వచ్చే భక్తుల వాహనాలను అనుమతించలేదని స్పష్టం చేశారు. సీఎం, మంత్రుల పర్యటన తర్వాత యధావిధిగా భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. 11 రోజులపాటు జరగనున్న స్వామి వారి బ్రహ్మోత్సవాలు 21న జరిగే శృంగార డోలోత్సవంతో ముగియనున్నాయి. ప్రధాన ఆలయ ఉద్ఘాతన తర్వాత రెండోసారి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఉత్తర మాడ వీధుల్లో స్వామివారి కళ్యాణం నిర్వహించనున్నారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరిగే 11 రోజులపాటు స్వామి వారికి నిత్య మొక్కు, కళ్యాణాలు, సుదర్శన నారసింహ హవన పూజలను నిలిపివేసినట్లు అధికారులు వెల్లడించారు. కాగా బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను పూర్తి చేసినట్లు అధికారులు చెప్పారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలను వీక్షించేందుకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు. పదివేల మంది కూర్చునేలా ప్రత్యేక కళ్యాణ మండపాన్ని ఆలయ అధికారులు సిద్ధం చేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 17న స్వామివారి ఎదుర్కోలు, 18న తిరు కళ్యాణ మహోత్సవం, 19న స్వామి వారి దివ్య విమాన రథోత్సవం నిర్వహించనున్నారు. 13 నుంచి స్వామి వారి అలంకార సేవలు కొనసాగనున్నాయి. ఈనెల 15 నుంచి సంగీత సాహిత్య మహాసభలు జరగ నున్నాయి. బ్రహ్మోత్సవాలు జరిగే 11 రోజులపాటు ఆర్జిత సేవలైన నిత్య, శాశ్వత మొక్కు కళ్యాణాలు, సుదర్శన నారసింహ హోమం, బ్రహ్మోత్సవం వంటి పూజలను తాత్కాలికంగా రద్దు చేశారు.

## దేశ సాంకేతిక విప్లవంలో మహిళలే కీలకం

మొదటిపేజీ తరువాయి..

ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన దిల్లీలో జరిగిన సశక్తి నారీ వికసిత్ భారత్ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. 21వ శతాబ్దంలో మహిళలు ఐటీ, స్పేస్, సైన్స్ రంగాల్లో ఎలా పేరు తెచ్చుకొంటున్నారో చూస్తున్నాం. ప్రపంచంలోనే కమర్షియల్ విమానాలను నడిపే మహిళా పైలట్ల సంఖ్య భారత్‌లోనే అత్యధికం. రానున్న రోజుల్లో దేశంలో డ్రోన్ సాంకేతికత మరింత విస్తరించనుంది. అసంఖ్యాక అవకాశాలు 'నమో డ్రోన్ దీదీ'లకు లభించనున్నాయి. గత పదేళ్లలో దేశంలోని స్వయం సహాయక



బృందాల విస్తరణ అనేది ఓ పరిశోధించదగిన అంశం. అవి మహిళా సాధికారతలో చరిత్ర సృష్టించాయని ప్రధాని పేర్కొన్నారు. ఇదే సమయంలో ప్రతిపక్షాల తీరును మోదీ తప్పుపట్టారు. నేను మహిళల సాధికారతపై మాట్లాడిన ప్రతిసారీ కాంగ్రెస్ వంటి పార్టీలు అవహేళన చేస్తుంటాయి. మోదీ పథకాలు క్షేత్రస్థాయి అనుభవాలకు లభించిన ఫలితాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం లక్‌పతి దీదీల విజయగాథలను వెల్లడించారు. ఈ సందర్భంగా స్వయం సహాయక బృందాలకు రూ.2,000 కోట్లు మూలధన సహాయ నిధిని అందించారు. దీంతోపాటు ఈ బృందాలకు రూ.8,000 కోట్లు విలువైన బ్యాంక్ రుణాలను అందించారు. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా 1,000 మంది మహిళలకు డ్రోన్లను పంపిణీ చేశారు. ఇప్పటికే వీటి వినియోగంపై వీరికి శిక్షణ ఇచ్చారు. ఈ పథకం కింద దాదాపు 15,000 స్వయం సహాయక బృందాలకు చెందిన మహిళలకు వ్యవసాయంలో వీటి వాడకంపై శిక్షణ ఇవ్వాలన్నది దీని లక్ష్యం. పంట పర్యవేక్షణ, ఎరువుల పిచికారీ, విత్తనాలు వేయటం వంటివి నేర్పిస్తారు.ముచ్చటగా మూడోసారి కేంద్రంలో బీజేపీ సర్కార్ అధికారంలోకి వస్తుందని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. మూడోసారి తానే ప్రధానిగా బాధ్యతలు చేపడతానని.. మహిళలే ప్రాధాన్యతగా పథకాలు తీసుకొస్తామని స్పష్టం చేశారు. 'కాంగ్రెస్ హయాంలో మహిళల జీవితాలు దుర్భరంగా ఉండేవి. వారికి సాయం చేయడానికి బీజేపీ అన్నివిధాలా సహకరిస్తోంది. మరుగుదొడ్ల ఉపయోగం, శానిటరీ ప్యాడ్‌ల వాడకం, కలప, బొగ్గు వంటి వాటి వల్ల కలిగే దుష్పరిణామాలు, బ్యాంకు ఖాతాల ఆవశ్యకత వంటి అనేక విషయాలను మహిళలకు వివరించాను. ఇలా చేసినందుకు నన్ను కాంగ్రెస్ వంటి పార్టీలు ఎగతాళి చేసి, అవమానించాయి. వివిధ ప్రభుత్వ పథకాల కింద రూ.8 లక్షల కోట్లకుపైగా మహిళలకు పంపిణీ చేశాం. మహిళలకు చిన్నపాటి సాయం చేసినా వారు ఇతరులకు సాయం చేస్తారనేది నా అనుభవంలో తెలుసుకున్నాను. తమ కుటుంబాల కోసం ఆలోచించే రాజకీయ నాయకులు ఈ అంశాల గురించి ఎప్పుడూ అర్థం చేసుకోలేరు' అని మోదీ విమర్శించారు. 'సశక్త్ నారీ-విక్షిత్ భారత్' కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక బృందాలకు బ్యాంకు రుణాలుగా దాదాపు రూ.8,000 కోట్లను మోదీ పంపిణీ చేశారు.

# డబుల్‌ఇళ్ల పేరుతో పేదలకు కేసీఆర్ మోసం

మొదటిపేజీ తరువాయి..

మించి కాంగ్రెస్‌ను ఆదరిస్తున్న ఖమ్మం జిల్లా నుంచి కార్యక్రమం చేపట్టడం మరింతి ద్విగుణీకృతంగా ఉందన్నారు. సోమవారం భద్రాద్రిలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పేదల సొంతింటి కల నాడు ఇందిరమ్మ పాలనలో ఉంటే నేడు ప్రజా పాలనలో మళ్లీ ఇందిరమ్మ ఇళ్ల పథకం అని అన్నారు. ఇల్లాలి ముఖంలో సంతోషం ఉండేలా పేద వాళ్ళ ఆత్మ గౌరవంతో బతికేలా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఇంటి పట్టా ఆడబిడ్డ పేరు మీద ఇస్తామన్నారు. డబ్బా ఇళ్ళు వద్దు పండగ పూట బిడ్డ అల్లుడు వస్తే ఎక్కడ ఉంటారు అంటూ పేదల కలల మీద కేసీఆర్ రాజకీయ వ్యాపారం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ మోసానికి కాలం చెల్లిందని తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను బొంద పెట్టారన్నారు. ఇలా పదేళ్లు ప్రజలను మోసం చేశారని అన్నారు. బడుగు వర్గాల ఆత్మ గౌరవమే ఇందిరమ్మ ఇళ్లని.. పేదల కష్టాలు చూసి ఆనాడు ఇందిరాగాంధీ ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భద్రాచలం స్వామి వారి ఆశీర్వాదం తీసుకుని పథకం ప్రారంభించానని.. ఇల్లాలి ముఖంలో సంతోషం ఉంటే ఆ ఇల్లు బాగున్నట్లేనని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు మహిళల పేరుతోనే ఉంటాయని స్పష్టం చేశారు. అంతకు ముందు సీఎం రేవంత్ భద్రాచలం సీతారాముని ఆలయానికి వెళ్లారు. ఆలయ ఈవో, వేద పండితులు పూర్ణ కుంభంతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామిని దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించారు. సీఎం వెంట మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క ఉన్నారు. పేదవాడి సొంతింటి కలను సాకారం చేయడమే ఈ పథకం లక్ష్యమని చెప్పారు. రూ.22,500 కోట్లతో 4,50,000 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని.. పదేళ్లు చెప్పిన కథనే మళ్లీ మళ్లీ చెప్పి తెలంగాణ ప్రజలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మోసం చేశారని మండిపడ్డారు. అందుకే కేసీఆర్ పాలనను బొందపెట్టి ప్రజలు ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ కు సవాల్ విసిరారు. ఏ ఊరిలో కేసీఆర్ డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చారో ఆ ఊర్లోనే ఆయన ఓట్లు అడగాలని.. ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన గ్రామాల్లో తాము ఓట్లు అడుగుతామని ఛాలెంజ్ చేశారు. పేదలకు ఇళ్లు ఇస్తామన్న బీజేపీ తెలంగాణ రాష్ట్రంలో ఎన్ని ఇళ్లు ఇచ్చిందో చెప్పాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని డిమాండ్ చేశారు. 2022 నాటికి అందరికి ఇళ్లు అని చెప్పి మోడీ మోసం చేశారని అన్నారు. ఢిల్లీలో రైతులను బలి తీసుకున్న ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వమని ధ్వజమెత్తారు. కేసీఆర్‌తో పాటు బీజేపీ నేతలు కిషన్‌రెడ్డి, లక్ష్మణ్‌లకు కూడా ముఖ్యమంత్రి సవాల్ విసిరారు. 'తెలంగాణలో ఎన్ని ఇళ్ళు ఇచ్చారో బీజేపీ నాయకులు చెప్పాలి. ఢిల్లీలో రైతులను తుపాకీ తూటాలకు బలి తీసుకుంది మోదీ సర్కార్. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఎక్కడ బీజేపీ నేతలని నిలదీయాలి. కేసీఆర్, మోదీనీ బహిరంగ సభలో బండకేసి ఉతుకుతాం' అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు.'ఖమ్మం జిల్లాకు కాంగ్రెస్ కు ఓ బలమైన బంధం ఉంది. అందుకే ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ఖమ్మం జిల్లాలో ప్రారంభించామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పేదలకు ఇల్లు కట్టుకునేందుకు రూ.5 లక్షలు అందించేందుకు ఈ పథకాన్ని ప్రారంభించాం. నిజమైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం అని రేవంత్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజల బాధ చూసే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రకటించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. 'ఇచ్చిన హామీలను 90 రోజుల్లోగా అమలు చేస్తున్నాం. సొంతింటి కల సాకారం కోసం ప్రజలు పదేళ్లుగా ఎదురు చూశారు. ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించాం. గత ప్రభుత్వాలు కట్టిన ఇళ్లకూ పట్టాలు ఇస్తాం. భద్రాచలం అభివృద్ధికి మా వద్ద కార్యాచరణ ప్రణాళిక ఉందని భట్టి పేర్కొన్నారు. అటు, భద్రాద్రి రాముడిని కూడా కేసీఆర్ మోసం చేశారని.. ఆలయ అభివృద్ధికి రూ.100 కోట్లు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని మంత్రి పొంగులేటి మండిపడ్డారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చారని.. పదేళ్ల పాలనలో రూ.7 లక్షల కోట్లు అప్పు చేశారని విమర్శించారు. డబుల్ బెడ్రూం ఇళ్ల పేరుతో పేదలను మోసం చేస్తే.. తాము పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ కమ్యూనిస్టల మధ్య గతంలో వైరుధ్యాలున్నా నేడు కాంగ్రెస్ సీపీఐ కలిసి పనిచేస్తున్నామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు కేసీఆర్‌ను నమ్మలేదన్నారు. రామాలయం అభివృద్ధిపై మంత్రి తుమ్మల చెప్పారని.. రిటైనింగ్ వాల్ కోసం రూ.500



కోట్లు ఈరోజే మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. 92 రోజుల్లోనే గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని మరోసారి స్పష్టం చేశారు. 24 కోట్ల మంది ఆడ బిడ్డలు ఉచిత ప్రయాణం చేశారన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకంతో పేదల ఆరోగ్యం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఆడబిడ్డల కన్నీళ్ళు తుడవడానికి సోనియమ్మ ఆలోచనలతో రూ.500 కే గ్యాస్ సిలిండర్‌ను అందజేస్తున్నట్లు చెప్పారు. పేదల ఇళ్లకు కరెంట్ బిల్లులు భారం లేకుండా గృహ జ్యోతి పథకం తీసుకొచ్చామన్నారు. 4 లక్షల 50 వేల ఇళ్లు నిర్మాణం కోసం నేడు ఇందిరమ్మ పథకం ప్రారంభించామన్నారు. వేలాది మంది ఆడ బిడ్డల సమక్షంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించామని తెలిపారు. మీడియా రంగంలో ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం వర్తిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రులు తుమ్మల, పొంగులేటి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ , శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అలాగే ఎమ్మెల్యేలు కూనంనేని, తెల్లం వెంకట్రావ్, కోరం కనకయ్య, రాగమయి, జారే ఆదినారాయణ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. పేదల సొంతింటి కలను నిజం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. సోమవారం 'ఇందిరమ్మ ఇళ్ల పథకం'ను సీఎం రేవంత్ రెడ్డి భద్రాచలంలో ప్రారంభించారు. ఈ పథకం కింద అర్హులకు ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం అందించనుంది. కాగా, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమరో గుడ్ న్యూస్ చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా దళితులు, గిరిజనులకు మరో రూ.లక్ష అదనంగా.. ఇంటి నిర్మాణానికి మొత్తం రూ.6 లక్షలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. భద్రాద్రి రామయ్య సన్నిధిలో ఇళ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని.. ప్రతీ నియోజకవర్గానికి 3,500 చొప్పున అర్హులందరికీ ఇళ్లు రాబోతున్నాయని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లుగా ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని విమర్శించారు. 'రాష్ట్ర ప్రజల బాధ చూసే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రకటించింది. ఇచ్చిన హామీలను 90 రోజుల్లోగా అమలు చేస్తున్నాం. సొంతింటి కల సాకారం కోసం ప్రజలు పదేళ్లుగా ఎదురు చూశారు. ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించాం.' అని భట్టి పేర్కొన్నారు. భద్రాచలం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక తయారు చేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఆలయ అభివృద్ధికి నిధులు ఇచ్చిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ హయాంలో ఆలయ అభివృద్ధికి రూ.100 కోట్ల నిధులు ఇస్తామని చెప్పి.. మోసం చేశారని మండిపడ్డారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల పేరుతో పేదలను మోసం చేశారని ధ్వజమెత్తారు. గోదావరిపై వంతెన, మంచినీటి సదుపాయం, భద్రాచలం అభివృద్ధికి పూర్తి స్థాయిలో చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. అలాగే, గత ప్రభుత్వాలు నిర్మించిన ఇళ్లకు సైతం త్వరలోనే పట్టాలిస్తామని అన్నారు. నలుగు విడుతల్లో సాయం అందిస్తామని అన్నారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia.
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

టెండర్ ప్రకటన నం: 4_GS_HYB_24_OT, Dated : 08-03-2024. PUB/0249

భారత రాష్ట్రపతి తరపున, చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ / గతి శక్తి యూనిట్, హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు 02-04-2024 15:00 గంటల వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా కింది పనుల కోసం ఓపెన్ టెండర్‌లను ఆహ్వానిస్తున్నారు.

టెండర్ నం.: 4_GS_HYB_24_OT. పని పేరు: హైదరాబాద్ విభాగం : గతి శక్తి : సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేయడం, మొత్తం స్టేషన్/DGPSతో సవివరమైన సర్వే, ఆమోదించబడిన అలైన్‌మెంట్‌ను గుర్తించడం, భూసార పరిశోధన, సికింద్రాబాద్ - ముద్ఖేడ్ సెక్షన్ సహ జానకంపేట్ - బోధన్ (LC నం. 188, 190A, 192, 196, 198, 211, 36A, 165, 179, 201, 242A, 166, 172, 174, 178, 182, 183, 185, 205, 206, 235, 255, 1/JB, 5/JB, 7/JB, 9/JB & 10/JB). 27 నం.ల LCలకు బదులుగా 27 నం.ల ROB/RUBల నిర్మాణానికి DPR రూపకల్పన మరియు సమర్పణ సుమారు విలువ : రూ. 2,54,96,439.39. ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ : రూ.2,77,500.00.

మరిన్ని వివరాలకు వెబ్‌సైట్ www.ireps.gov.inని దర్శించండి

డిప్యూటీ చీఫ్ ఇంజినీర్ / గతిశక్తి/ హైదరాబాద్

టెండర్ ప్రకటన నం: 5_GS_HYB_24_OT, Dated : 07-03-2024. PUB/0250

భారత రాష్ట్రపతి తరపున, చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ / గతి శక్తి యూనిట్, హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు 02-04-2024 15:00 గంటల వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా కింది పనుల కోసం ఓపెన్ టెండర్‌లను ఆహ్వానిస్తున్నారు.

టెండర్ నం.: 5_GS_HYB_24_OT. పని పేరు: హైదరాబాద్ విభాగం : గతి శక్తి : అమృత్ స్టేషన్ పథకం కింద ధర్మాబాద్ (DAB), మేడ్చల్ (MED), షాద్‌నగర్ (SHNR), జెడ్చర్ల (JCL) మరియు గద్వాల్ (GWD) స్టేషన్ల వద్ద 12.00 M వెడల్పు గల ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం మరియు ఎస్కలేటర్లు మరియు లిఫ్ట్‌ల ఏర్పాటు కోసం నిర్మాణాత్మక ఏర్పాట్లు
సుమారు విలువ : రూ. 89,37,31,159.17
ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ : రూ.46,18,700.00.

మరిన్ని వివరాలకు వెబ్‌సైట్ www.ireps.gov.inని దర్శించండి

డిప్యూటీ చీఫ్ ఇంజినీర్ / గతిశక్తి/ హైదరాబాద్

A0310

For further tender conditions / details and for downloading the tender documents, Please visit website at https://www.ireps.gov.in or www.scr.indianrailways.gov.in

తెలంగాణ ప్రభుత్వం
పబ్లిక్ హెల్త్ అండ్ మునిసిపల్ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్
NIT NO. 30/SE/PH/Circle/Wgl/DPRs/Treated Water/NIT/2023-24/1327 Dt: 11-03-2024

01 నం.ల. పని: రెవెన్యూయేతర నీటిని తగ్గించడం, శుద్ధి చేసిన వ్యర్థ జలాల పునర్వినియోగ సంభావ్యతను అంచనా వేయడం, అక్విఫెర్ మేనేజ్‌మెంట్ ప్లాన్ కోసం DPRలు/నవీకరణ (అందుబాటులో ఉన్న DPRల కోసం) తయారీ కోసం, సాచురేషన్ (నీటి సరఫరా/అండర్ గ్రౌండ్ డ్రైనేజీ/స్టార్మ్ వాటర్ డ్రైనేజీ) కి అనుగుణంగా ప్రతిపాదన(లు), SE(PH) సర్కిల్, వరంగల్ పరిధిలోని ULBలలో ఎంపిక చేసిన ULBలు/గుర్తించబడిన DMAల కోసం 24x7 నీటి సరఫరాను అమలు చేయడానికి ప్రతిపాదనను సిద్ధం చేయడం వంటి కన్సల్టెన్సీ సేవ కోసం EOI ఆహ్వానించబడింది. EOI సమర్పణ ముగింపు తేదీ: 19.03.2024 సా॥ 4.30 గం॥లు. RFP వివరాల కోసం, https://tender.telangana.gov.inని సందర్శించండి. సంప్రదించండి: 9704601864.

DIPR R.O. No. : 2955-DP/CL/ADVT/1/2023-24, Date: 11-03-2024 సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, పి.హెచ్. సర్కిల్, వరంగల్

# చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడితే చర్యలు



**మందమర్రి , మార్చి 11(ప్రజాజ్యోతి) :** ఎవరైనా చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి అన్నారు. సోమవారం మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో గల రౌడీ, సస్పెక్ట్ షీటర్లకు సర్కిల్ ఆఫీస్ ఆవరణలో ఆయన కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారి నేర చరిత్ర, ప్రస్తుత జీవన విధానం,స్థితిగతులను,నేర ప్రవృత్తి వైపు తిప్పడానికి ప్రేరేపించిన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. ఫోరెన్సిక్ మాడ్యూల్స్, శాస్త్రీయ దర్యాప్తు పద్ధతులలో పురోగతితో, 'నేరస్థులు చట్టం నుండి తప్పించుకోవడం అసాధ్యం' అని అన్నారు. వారు ఏ నేరం చేసినా పోలీసులు ట్రాక్ చేస్తారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. నేరస్థులు తమ అకృత్యాలు పునరావృతం కాకుండా సరైన మార్గదర్శకత్వంతో వారి ఆలోచనా విధానంలో మార్పు తీసుకురావడానికి పోలీసు శాఖ ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. మొండిగా ఉండి, తమ పాత పద్ధతులను వదులుకోని వారి మీద అదేవిధంగా మళ్ళీ నేరాలు చేసే వారిపై పిడి యాక్ట్ నమోదు చేయడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. రానున్న లోక్ సభ ఎన్నికలలో మందమర్రి సర్కిల్ పరిధిలో గల షీటర్ లు ఎటువంటి అలజడి సృష్టించకుండా మంచి ప్రవర్తన కోసం బైండోవర్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్సై ఎస్. రాజశేఖర్, ఏఎస్ఐ మల్లేశం, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు..

# మహిళాభివృద్ధికి సింగరేణి కృషి

**మందమర్రి , మార్చి 11(ప్రజాజ్యోతి) :** జనాభాలో సగమై ఉన్న మహిళలకు తగిన ప్రాధాన్యతనిస్తే దేశం మరింతగా అభివృద్ధి చెందుతుందని, సింగరేణి కాలరీస్ కంపెనీ మహిళల ఆర్థికాభివృద్ధికి, సాంఘిక అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతోందని జనరల్ మేనేజర్ మార్కెటింగ్ జి.దేవేందర్ పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో సోమవారం మధ్యాహ్నం నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలో ఆయన ప్రసంగించారు. సింగరేణిలో మహిళల ఆర్థిక స్వావలంభన కోసం సింగరేణి సేవాసమితి ద్వారా గత 20 సంవత్సరాలుగా అనేక వృత్తి శిక్షణలను ఉచితంగా అందించా మని, దాదాపు 15 వేల మంది ఈ శిక్షణ లు పొందారని, అనేక మంది స్వయం ఉపాధి బాట పట్టారన్నారు. పోలీసు రిక్రూట్మెంట్ లో కూడా మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చిన నేపథ్యంలో సింగరేణి ప్రాంతం నుంచి అనేకమంది పోలీసు ఉద్యోగాలు సాధించారని పేర్కొన్నారు. ప్రతి ఏడాది అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సింగరేణి వ్యాప్తంగా 12 ఏరియాలో ఘనంగా నిర్వహిస్తున్నామని వివరించారు. సింగరేణి నిర్వహించే ఉద్యోగ నియామక పోటీ పరీక్షల్లో కూడా మహిళలు పెద్ద సంఖ్యలో ఉద్యో గాలు సాధించారని వివరించారు.

అడిషనల్ జనరల్ మేనేజర్ ఎన్.వి.రాజశేఖర్ రావు మహిళా దినోత్సవ ప్రాధాన్యత గురించి, సింగరేణిలో మహిళల అభ్యున్నతికి తీసుకున్న చర్యలు గురించి వివరించారు . సింగరేణి ఉద్యోగి ప్రజాకవి జయరాజ్ ఈ సందర్భంగా మహిళా శక్తి పై పాటలతో ఉత్తేజ పూరితం గావివరించారు. షర్మిల మోజెస్, లక్ష్మీ ప్రియ సమాజాభివృద్ధిలో మహిళల పాత్రపై ప్రసంగించ ారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని హైదరాబాద్ లో పనిచేస్తున్న మహిళలకు వివిధ క్రీడా, సాంస్కృతిక విభాగాలలో పోటీలు నిర్వహించగా సేవ నాయకురాలు స్వరూప దేవేందర్ ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు. అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఎన్.భాస్కర్ సారథ్యంలో ఈ కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించడం జరిగింది.





# సింగరేణి నోటిఫికేషన్ పై సింగరేణి సీఎండి సమీక్ష



**మందమర్రి , మార్చి 11(ప్రజాజ్యోతి) :** సింగరేణి ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ సోమవారం సాయంత్రం సింగరేణి ప్రధాన కార్యాలయ సి%డ%ఎండి ఛాంబర్ లో గత నెలలో సింగరేణి సంస్థలో మొత్తం 321 పోస్టులను ప్రత్యక్ష నియామకాల పద్ధతిలో భర్తీ చేయుటకు మొదటి విడతగా 272 పోస్టుల భర్తీకి 2024 ఫిబ్రవరి 22న ఎంప్లాయ్మెంట్ నోటిఫికేషన్ నెంబర్ 01/2024 నోటిఫికేషన్, సింగరేణి బొగ్గు గనుల సంస్థలో ఆయా విభాగాలలో ఖాళీగా ఉన్న 173 పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు విడుదల చేసిన నోటిఫికేషన్ లపై సింగరేణి డైరెక్టర్ పా ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్, డైరెక్టర్ డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్‌జి .వేంక టేశ్వర రెడ్డి, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ ఆర్సి కే.బసవయ్య లతో చర్చిం చారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ నందు ఇవ్వవలసిన 279 పోస్టులను ప్రత్యక్ష నియామకాల (ఎక్స్టర్నల్) ద్వారా, 1073 పోస్టులను అంతర్గత పోస్టుల( ఇంటర్నల్) నోటిఫికేషన్ పై ఆయా విభాగాల వారీగా సంబంధిత అధికారులతో వివరముగా చర్చించి త్వరితగతిన నోటిఫికేషన్ విడుదల చేయవలసినదిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో సింగరేణి ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ తోపాటు సింగరేణి డైరెక్టర్ పా ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్, డైరెక్టర్‌డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్( జి.వేంకటేశ్వర రెడ్డి, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ ఆర్సి కే.బసవయ్య, జిఎం(పర్సనల్) ఐఆర్ పిఎం బి.హనుమంత రావు, జిఎం(ఎంఎస్) టి. సురేశ్ బాబు, రిక్రూట్ మెంట్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# కెసిఆర్ సుదీర్ఘ ఆలోచనే కల్యాణ లక్ష్మి

**బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**నేరడిగొండ లో కల్యాణ లక్ష్మి ఆర్థిక సహాయం పంపిణీ**



**నేరడిగొండ మార్చి 11 , (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో పేద కు టుంబాలను ఆదుకోవడం కో సం సుదీర్ఘ ఆలోచనతో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రం లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబా రక్ పథకాలను ప్రారం భించార ని,ఈ పథకం వల్ల పేద ఆడబిడ్డ ల కుటుంబాలకు ఎంతో నిర్భయాన్ని, ఆత్మవిశ్వాసం ఇస్తోందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. సోమవారం నేరడిగొండ మండల కేంద్రంలోని ఆయన స్వగృహంలో లబ్ధి దారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తల పెట్టిన పేదల సంక్షేమం కోసం తమ సుధీర్ఘ ఆలోచనే కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ పథకం అని అన్నారు, ఇప్పుడు ఉన్న ప్రభుత్వానికి పేద ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే తక్షణమే రైతులకు రైతు బంధు, రైతు రుణమాఫి చేయాలని అన్నారు, కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన కళ్యాణ లక్ష్మి ఆర్థిక సహాయం తో పాటు తులం బంగారం ఏ మైందని ప్రశ్నించారు? ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్, నేరడిగొండ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పా ల్గొన్నారు. అనంతరం లబ్దదారులు మాజీ ముఖ్యమంత్రి కే సీఆర్ కు కృతజ్ఞతలు తెలిపా రు.

# మహిళల చైతన్యం..
# ప్రతిరంగంలో మీ స్ఫూర్తి గొప్పది

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు**



**చిన్నకోదూరు ప్రజాజ్యోతి :** చిన్నకోడూర్ మండలం లోని పెద్ద కోడూర్, చంద్లపూర్ గ్రామల్లో ఉచితంగా కుట్టు శిక్షణ పొందిన 300మంది మహిళకు ఉచితంగా కుట్టు మిషన్ లు పంపిణి చేశారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఈ సందర్బంగా హరీష్ రావు మాట్లాడుతు. ఈ రోజు నాకు చాలా సంతోషంగా ఉంది.. ఎన్నికలకు ముందు మీకు ఇచ్చిన మాట ప్రకారం కొంత కష్టం అయినా కుట్టు మిషన్ లు పంపిణీ చేయడం జరిగింది. అన్నారు.మహిళల చైతన్యం.. ప్రతి రంగం లో మీ స్ఫూర్తి గొప్పది. అన్నారు సిద్దిపేట నియోజకవర్గం లో 2200 మంది మహిళలకు ఉచితంగా శిక్షణ ఇచ్చామని, 10వేలు విలువ గల మిషన్ లు కూడా ఉచితంగా ఇస్తున్నమన్నారు అందరూ ఇవి సద్వినియోగం చేసుకోవాలి అని ఆర్థికంగా ఎదగాలి మీరందరు సంతోషం గా ఉండాలి. అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్య లను గాలికి వదిలేసి అనాలో చితంగా వ్యవహరిస్తోంది..అన్నారు గత ఎండా కాలం ఈ సమయానికి కాళేశ్వరం ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేయించి చెరువుల్ని, కుంటల్ని, చెక్ డ్యామ్ లను నింపుకున్నాం.. అన్నారు నిండు ఎండా కాలం లో పంటలు ఎండిపో కుండా కాపాడు కున్నాం.అని ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయమే ప్రధానంగా కాళేశ్వరం ప్రాజెక్టు పై తప్పుడుప్ర చారం చేస్తూ నీళ్లు విడువడం లేదు..అన్నారు నీళ్ల అందక రైతులు కష్టాలు పడుతున్నా ప్రభుత్వం పట్టిం చుకోవడం లేదు. అన్నారు సిద్దిపేట అభివృద్ధి కోసం, ఇక్కడి ప్రజలను కాపాడుకోవడం కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తా. ఎంత దాకయినా కొట్లాడుతా.అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ రోజా రాధాకృష్ణశర్మ, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాధా కృష్ణ శర్మ , ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి, నాయకులు సదానందం గౌడ్, కనకరాజ్, మధుసూదన్, జంగిటి శ్రీనివాస్, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు ఉమేష్ చంద్ర, మాజీ సర్పంచ్ లింగం, ఏపీఎం మహిపాల్, సీసీలు శ్రీనివాస్, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి మద్దూరు మండల నూతన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా కొడువాటి సాయప్ప



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మార్చి11:** నారాయణపేట జిల్లా ఉమ్మడి మద్దూర్ లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాయికంటి రామ్ దాస్ ఆధ్వర్యంలో ఉమ్మడి మద్దూరు మండల నూతన మండల అధ్యక్షునిగా ఖాజీపూర్ కొడవటి సాయప్పను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల ఉద్యక్షులుగా :భీం రాజు,పత్యప్పా, శేకర్,లక్ష్మ న్,ప్రధాన కార్యదర్శి:ఎం కృష్ణ సహాయ కార్యదర్శులుగా:వెంకట్, మోహన్ ,మనిక్ష, నర్సింహులుగా ఎన్నుకున్నారు.కమిటీ అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు మంత్రి పదవులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తోంది.రాబోయే రోజుల్లో ఎస్సీ వర్గీకరణ దిశగా ఏ పార్టీ వుంటే ఆ పార్టీకి పార్లమెంట్ ఎలక్షన్లలో ఎమ్మార్పీఎస్ తరుపున పూర్తి మద్దతు వుంటుందిఅని తెలిపారు.కార్యక్రమంలో దళితసంఘనాయకులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో సాధికారత సాధించాలి



**తొగుట మార్చ్ 11 (ప్రజా జ్యోతి ):** మహిళలు అన్ని రంగాల్లో సాధికారత సాధించాలని వెంకట్రావ్ పేట కార్యదర్శి నర్సింగరావు అన్నారు మహిళా దినోత్సవ సందర్భంగా పురస్కరించుకొని సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను సాల్వల కప్పి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కంకణాల నర్సింలు ఆయన మాట్లాడుతూ మహిళలు లేనిదే ప్రపంచమే లేదన్నారు సృష్టికి మూలం అమ్మేనని ఆమె లేనిదే సృష్టి లేదన్నారు మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని కోరారు కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం అంగన్వాడి టీచర్స్ ఆశ వర్కర్ మహిళలు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

# గౌడ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



**చిన్నకోదూరు ప్రజాజ్యోతి:** చిన్నకోదూరు మండల కేంద్రంలో గౌడ కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించారు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఈ సందర్బంగా హరీష్ రావు మాట్లాడుతూ ఎల్లమ్మ దయతో ఈ ఆల యం దినదిన అభివృద్ధి జరిగిందన్నారు 20ల క్షలతో ఈ భవనం ప్రారంభం చేసుకున్నామ న్నారు రాష్ట్రంలో నీళ్ళు లేక పంటలు ఎండిపోతుంటే ఈ మండలంలో ఎండాకాలం లో కూడా చెరువులో నీరు ఉందంటే కాళేశ్వరం వల్లే, కెసి ఆర్ వల్లే.అన్నారు . గతంలో 30ఏండ్ల వరకు ప్రాజెక్టులు పూర్తి కాకుండే కానీ కెసిఆర్ హయాం లో 4ఎండ్లలలో ప్రాజెక్ట్ లు పూర్తి చేశామన్నారు . మాజీ సిఎం కెసిఆర్ వచ్చాక గౌడ కమ్యూనిటీకి చెట్ల పన్ను రద్దు చేశాం, వైన్స్ టెండర్ల లలో గీత కార్మికులకు రిజర్వేషన్ లు తెచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ రోజా రాధాకృష్ణ శర్మ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాధా కృష్ణశర్మ, ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి, ఎంపీపీ ఉపాధ్య క్షులు కీసరి పాపయ్య, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు ఇట్టబోయిన శ్రీనివాన్,ఎంపీటీసీ పాను గంటి శారద, కర్రె మల్లు సాయి , వివిధ గ్రామా ల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతి నిధులు గౌడ సంఘం సభ్యులు, పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :**

దుద్దెడ ముస్లిం మైనార్టీ సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా ఎండి రఫీయోద్దీన్, ఉపాధ్యక్షునిగా జావిద్, నయీమ్, ప్రధాన కార్యదర్శిగా షాదుల్ హుస్సేన్, సహాయ కార్యదర్శిగా అస్లాం , క్యాషియర్ గా హైమద్, గౌరవ అధ్యక్షులుగా అబ్దుల్ రజాక్, మొయినుద్దీన్, నవీద్ సలహాదారులుగా అబ్దుల్ నబి, ఖాజా బాయ్, జహంగీర్లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ.. మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేస్తామని, ప్రభుత్వం నుండి అందే సంక్షేమ ఫలాలను ప్రతీ ఒక్క పేద ముస్లిం కుటుంబానికీ అందేలా చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఉపాధ్యక్షులు నూరుద్దీన్, మాజీ ప్రధాన కార్యదర్శి పాషా, అక్రమ్, శాదుల్ తదితరులు పాల్గొన్నారు.

# నిత్యవసర సరుకులా గంజాయి అమ్మకాలు



**గ్రామాల్లో గంజాయి మత్తుకు బానిస అవుతున్న యువత**

**మామూళ్ల మత్తులో అధికారులు**

**బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణకంటి నరేష్**

**హుస్నాబాద్, మార్చి 11 (ప్రజా జ్యోతి):** గంజాయి అమ్మకాలు నిత్యవసర సరుకులా మారాయని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణకంటి నరేష్ ఆరోపించారు. సోమవారం పట్ట ణ కేంద్రంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణకంటి నరేష్ మాట్లాడు తూ హుస్నాబాద్, అక్కన్నపేట పట్టణ, గ్రామాలలో విచ్చలవిడిగా గంజా యి అమ్మకాలు జరుగుతున్న అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు.

కిరాణా షాపులు, పాన్ షాపులలో, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు అడ్డాగా గంజాయి అమ్మకా లు జరుగుతున్న అధికారులు కనీ సం అటువైపు కన్నెత్తి చూడకపోవడం లో ఆంతర్యం ఏమిటని ప్రశ్నిం చారు. కొన్ని పాన్ షాప్ల లలో సిగరెట్లలో గంజాయిని పెట్టీ మరీ సిగరెట్ అమ్మకాలు చేస్తున్నారని పాన్ షాపు యజమానులు, కిరాణా షాప్ యజ మానులు పాఠశాలకు వెళ్లే విద్యా ర్థులకు సైతం సిగరెట్లు అమ్ముతున్నారని చిన్న పిల్లలకు సిగరెట్లు అమ్మకూడదని నిబంధనలు ఉన్నా వారి ధనార్జన ధ్యేయంగా పిల్లల భవిష్య త్తును గంజాయి మత్తులోకి నెట్టేస్తున్నారని అన్నారు. అధికారుల పర్యవేక్షణ లేక నిషేధిత తం బాకు, గుట్కా ప్యాకెట్ల ను బహిరంగ అమ్మకాలు జరుగుతున్నాయని గతంలో అంబర్, గుట్కాల అక్రమ రవాణా చేసిన వారే కొత్త తరహాలో గంజాయి అక్రమ రవాణా చేస్తున్నారని ధ్వజమెత్తారు.

ఇప్పటికైనా అధికారులు హుస్నాబాద్, అక్కన్నపేట మండలం పరిధిలోని గ్రామాలలో గంజాయి అమ్మకాలను అక్రమ రవాణాను అరికట్టాలని లేని పక్షంలో బీజేవైఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.



# నా దందాకు అడ్డెవ్వరు

★ రేషన్ బియ్యం దందా అంత ఇంతా కాదు★ అధికారుల సహకారంతోనే సరఫరా

- నలుదిక్కుల నుండి రేషన్ బియ్యం పోగుచేస్తు సిరొంచ కు తరలింపు
- భూపాలపల్లి ఎమ్మెల్యే సత్తన్న సీరియస్



**భూపాలపల్లి బ్యూరో మార్చి 11 (ప్రజా జ్యోతి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ దందా ఆటంకం లేకుండా సాగుతున్నది. రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా మామూళ్ల మత్తులో జోగుతున్న పై అధికారుల నుండి క్రింది స్థాయి అధికారుల వరకు ఈ వ్యాపారానికి అండ దండలు పుష్కలంగా ఉండటమే కారణమని రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకునే అధికారులే కరువయ్యారని ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు. ఈ నెల 3తారీకు ఆదివారం రోజు తెల్లవారుజామున మహాదేవపూర్ మీదుగా మహారాష్ట్రలోని సిరోంచకు రెండు డీసీఎం వాహనాలలో 200 కింటల మేర రేషన్ బియ్యాన్ని అక్రమంగా తర లిస్తుండగా యువకులు పట్టుకొని రెవెన్యూ శాఖ అధికా రులకు అప్పజెప్పిన విషయం విధితమే. కేసులు చేసిన రెవిన్యూ అధికారులపై ఇతర శాఖల అధికారులు తీవ్ర ఒత్తిడి పెట్టినట్లు సమాచారం. అన్నారం బ్యారేజీ మీదుగా ఈ దందా అడ్డు అదుపు లేకుండా ఇంత జరుగుతున్నా అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద ఒక్క చెక్ పోస్ట్ పెట్టిన దాఖలాలు లేవు. మహాదేవపూర్ ద్వారా కన్నెపల్లి అంతరాష్ట్రవంతన మీదుగా జోరుగా సాగిన పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా యువకులు కాపు కాసి పట్టుకోవడంతో అప్రమత్తమైన రేషన్ బియ్యం స్మగ్లర్ల టీం కొత్త మార్గాన్ని ఎంచుకున్నారు. వరంగల్, ములుగు, భూపాలపల్లి జిల్లాల నుండి వాహనాలలో వచ్చే రేషన్ బియ్యాన్ని కాటారం మీదుగా వయా గంగారం, అన్నారం బ్యారేజీ మీద నుండి చెన్నూరు మార్గాన సిరోంచ కు డీసీఎం వాహనాలలో భారీ ఎత్తున తరలిస్తున్నారు. ఈ వాహనాల ముందు పైలట్గా వ్యవహరించేవారు కుడా మరింత అప్రమత్తమైనట్టు సమాచారం. ఈ అక్రమ రేషన్ బియ్యం నిర్వాహకుడు తాజాగా భూపాలపల్లి ఎమ్మెల్యే దగ్గరకు వెళ్లి మాకు సహకారం అందించాలని ప్రాధేయపడ్డట్టు సమాచారం. ఆ ఎమ్మెల్యే ససే మీరా అనడమే కాకుండా అక్రమ రేషన్ బియ్యం దందాను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి రవాణాకు అడ్డుకట్ట వేయడమే కాకుండా అందుకు సహకరిస్తున్న అధికారులపై కూడా వేటు వేయడానికి రంగం సిద్ధం చేసినట్టు సమాచారం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ రేషన్ బియ్యం రవాణా జరగకుండా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి బియ్యం దందాను అరికట్టాలని, ఈ దందాకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఓసి 2 వద్ద ధర్నా చేస్తున్న ఫకీర్ గడ్డ ,ఆకుదారివాడ రైతులు



**భూపాల్ పల్లి టౌన్ ,ప్రజా జ్యోతి, మార్చి 11:** ఫకీర్ గడ్డ, ఆకుదారి వాడ కు చెందినటువంటి భూములు,ఇండ్లు గత ఐదు సంవత్సరాల నుండి సర్వే చేసి సర్వే పూర్తి చేసి రిపోర్ట్ కూడా పూర్తి చేసి డబ్బులు కూడా సాంక్షన్ అయిన తర్వాత సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల ఇంతవరకు భూనిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించనందున దానికి నిరసనగా పకీరు గడ్డ, ఆకుదారి వాడకు చెందినటువంటి రైతులు ఈ రోజు OC 2 లో ధర్నా చేసి పనులు బందు చేసినారు... ఈ సందర్భంగా రైతులు గత ఐదు సంవత్సరాల నుంచి రైతులకు నష్టపరిహారం చెల్లించకుండా దుమ్ము, దూళి అదేవిధంగా బ్లాస్టింగ్ లతో ఈ ప్రాంత రైతులు అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు... ఈ కార్యక్రమంలో పక్కిరిగడ్డ మరియు ఆకుదారువాడ కు చెందినటువంటి రైతులు పాల్గొన్నారు.

## ఐదు వందలకే నేరుగా గ్యాస్ సిలెండర్ అందించాలి

*ప్రజా సంఘాల నాయకుడు పీక కిరణ్



**మహాముత్తారం,మార్చి 11.ప్రజా జ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న గ్యాస్ సిలెండర్ నేరుగా ఐదు వందలకే లబ్ధిదారులకు అందించాలని ముందు మొత్తం పైసలు చెల్లించి గ్యాస్ సిలెండర్ తీసుకుంటే ఆతర్వాత లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలో పైసలు జమ చేసే విధానాన్ని ఉపసంహరించుకోవాలని ప్రజా సంఘాల నాయకుడు పీక కిరణ్ డిమాండ్ చేశారు.ఈసందర్భగా అయన మాట్లాడుతూ లబ్దిదారులు బ్యాంకులకు వెళ్లి పైసలు తీసుకోవాలంటే పట్టణం మరియు మండల కేంద్రాలకు వెళ్ళక తప్పదని తెలిపారు. ప్రభుత్వం పైసలు తీసుకోవటం ఇవ్వడం కాకుండా మొదటనే ఐదు వందల రూపాయలు తీసుకొని గ్యాస్ సిలెండర్ ఇస్తే ఎటువంటి సమస్య ఉండదన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం కూడా సబ్సిడీ పైసలు బ్యాంకు ఖాతాలలో జమ చేస్తున్నామని చెప్పి రెండు మూడు నెలలు జమ చేసి ఆతరువాత జమ చేయలేదని విమర్శించారు. మొత్తం పైసలు ముందు చెల్లించి గ్యాస్ సిలెండర్ తీసుకోవాలంటే పేదలకు ఆర్థికంగా ఇబ్బందిగా ఉంటుందని వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని నేరుగా లబ్ధిదారులకు ఐదు వందల రూపాయలకు గ్యాస్ సిలెండర్ ఇవ్వాలని పీక కిరణ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు అక్కల బాపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వానకొండయ్య శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ నూతన కమిటీ ఎన్నిక



**దేవరుప్పుల, మార్చి 11, (ప్రజాజ్యోతి):** మండలంలోని కడవెండి గ్రామ పరిధిలో ఉన్న శ్రీ వానకొండయ్య లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ నూతన కమిటీని ఛైర్మెన్, అర్చకులు సంపత్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పెద్ది రమేష్, ఉపాధ్యక్షుడిగా గంగరబోయిన మల్లయ్య, కార్యదర్శిగా భాషిపాక యాదగిరి, డైరెక్టర్లుగా దరగాని శ్రీనివాస్, మైనాల రమేష్, పోతరబొయిన వెంకన్న, జీడి ఎల్లయ్య, గుమ్మడవెల్లి యాదగిరి, సుడిగెల కొమురయ్య, ఎండీ యకుపాష, జెరిపోతుల కిష్టయ్య, మూడ వీరన్న, బానోత్ శ్రీను లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటి సభ్యులు మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో కడవెండి, పొట్టిగుట్ట తండా గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే క్రిమినల్ కేసులు

**చిట్యాల( ప్రజా జ్యోతి ) మార్చి 11** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే క్రిమినల్ కేసులు నమోదు అవుతాయని సీఐ డి మల్లేష్ తెలిపారు సోమవారం మండలంలోని నవాబుపేట, జడల పేట గ్రామాల నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసులు నమోదు చేసినట్లు తెలిపారు అక్రమంగా ఇసుకను తరలిస్తే క్రిమినల్ కేసులు ఇడియట్ కేసులు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని అన్నారు.



## ఆకేరు ఒడ్డున గంగమ్మ తల్లి



- గంగమ్మ విగ్రహ ప్రతిష్టాపన
- ఆలయాలతో గ్రామాల్లో ఆధ్యాత్మికత
- ఆలయ నిర్మాత నూకల నరేష్ రెడ్డి

**మరిపెడ,మార్చి 11(ప్రజాజ్యోతి):** గ్రామాల్లో ఆలయాల నిర్మాణాలతో ఆధ్యాత్మికత సంతరించుకుంటుందని, ప్రతి ఒక్కరికి భక్తి భావన అవసరమని గంగమ్మ ఆలయ నిర్మాత నూకల నరేష్ రెడ్డి అన్నారు. మరిపెడ మండలంలోని పురుషోత్తమయగూడెం ఆకేరు ఒడ్డున ఆయన ఆధ్వర్యంలో నిర్మించబడిన గంగమ్మ ఆలయ, విగ్రహప్రతిష్టాపన మహోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. మూడు రోజుల పాటు జరిగే ఈ క్రతువులో తొలిరోజు ఆలయ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ట జరిగింది. గ్రామంలోని యాదవ కులస్తుల కోరిక మేరకు, గ్రామస్తుల సుభిక్షం, పాడి పంటల సమృద్ధి కోసం ఆలయం సొంత ఖర్చులతో నిర్మించినట్లు నూకల నరేష్ రెడ్డి తెలిపారు. ఆలయ అర్చకులు సంతోష్ ఆధ్వర్యంలో గంగభవాని ఆలయ, విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం పురుషోత్తమయగూడెం ఆకేరు వాగు ఒడ్డున నిర్వహించటం జరిగింది. తొలుత గణపణతి పూజ, పుణ్యాహవాచనం, రక్షబంధనం, మూల మంత్ర హోమాలు, చతుర్ లింగ సర్వతో భద్ర మండల మంటప ఆరాధన యంత్ర ప్రతిష్ట పూర్ణహుతి, కార్యక్రమాలు నిర్వహించటం జరిగింది. హోమం ఆలయ శాశ్వత చైర్మెన్ నూకల అభినవ్ రెడ్డి దంపతులు ఈ క్రతువు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెండో రోజు యాదవ కుల ఆచార సంప్రదాయాలను అనుసరించి గంపలు పట్టు కార్యక్రమం, బోనాల సమర్పించనున్నారని ఆలయ నిర్మాత నూకల నరేష్ రెడ్డి తెలిపారు. హాజరైన అతిరథ మహారథులు..ఆలయ, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళినాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోత్ నెహ్రూనాయక్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ గ్రామంలో గంగమ్మ దేవతను ప్రతిష్టించిన గ్రామ యాదవులంతా ఆనందాన్ని తెలిజేశారు. వారి వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, మరిపెడ పట్టణ అధ్యక్షుడు తాజోద్దీన్, జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, కాలం రవీందర్ రెడ్డి, పాశం నరేష్ రెడ్డి, నల్లు శ్రీకాంత్ రెడ్డి, షేక్ అఫ్జల్, గంధసిరి అంబరీష, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి, నెహ్రూ, భరత్, అఫ్సర్, గంగయ్య, గంధసిరి సుందర్, గంధసిరి బాబు, తదితరులున్నారు.

## కాంగ్రెస్‌తోనే గ్రామాలు అభివృద్ధి సాధ్యం: జీఎస్ఆర్



**శాయంపేట మార్చి 11 ప్రజా జ్యోతి:** కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయాని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.సోమవారం మండలంలో వివిధ అభివృద్ధి పనులకు ఆయన చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు.గోవిందాపూర్ గ్రామ శివారులో ఉన్న కస్తూర్బా బాలికల విద్యాలయంలో 13 లక్షలతో సివిల్ వర్క్స్, కరెంట్ వర్క్స్, ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు కొరకు శంకుస్థాపన చేశారు. కొత్తగట్టు సింగారంలో 5 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులు,మాందారిపేట గ్రామంలో 10 లక్షలతో సీసీ రోడ్డు పనులు,గట్లకానిపర్తి గ్రామంలో శివాలయం చుట్టూ 10 లక్షలతో వ్యయంతో చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం మరియు కళ్యాణ మండపం నిర్మాణం కొరకు శంకుస్థాపనలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులతో పాటు అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తామని అన్నారు.ఈ కార్యక్రమాలల్లో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు ఉన్నారు.

## మేడారంలో కొనసాగుతున్న పారిశుధ్య పనులు



**మంగపేటమార్చి 11(ప్రజా జ్యోతి):** మండలం మేడారంలో పారిశుధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం మహా జాతర గత నెల ఫిబ్రవరి 21 నుండి 24వ తేది వరకు జరిగిన సంగతి తెలిసిందే. మేడారం మహా జాతరకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి లక్షలాదిమంది భక్తులు తరలిరాగా జాతర సమయంలో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు ఎదురవకుండా రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ , పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ అనిత రమచంద్రన్ పర్యవేక్షలో మేడారం జాతర పరిసర ప్రాంతాలలో ముమ్మరంగా పారిశుధ్య పనులను చేపట్టారు. అదే విధంగా జాతర అనంతరం జాతర పరిసర ప్రాంతాలలో జిల్లా పంచాయతీ అధికారి ( డీపీఓ ) ( ఎఫ్ఏసీ ) నాగపురి స్వరూప పర్యవేక్షణలో పలువురు ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సుమారు రెండు వందల మంది కార్మికులతో ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపట్టారు. గద్దెల ప్రాంగణం, గద్దెల పరిసరాలు, శివరాంసాగర్‌చెరువు, ఆర్టీసీ బస్టాండ్, మేడారం, రెడ్డిగూడెం, కన్నెపల్లి, ఊరట్టం, నార్లాపురం, కొత్తూరు, పడిగాపురం, చింతల్ క్రాస్ తదితర గ్రామాల్లో చెత్తాచెదారం తొలగిస్తున్నారు. భక్తులు వదిలివేసిన వ్యర్థాలు, ప్లాస్టిక్‌కవర్లు, ఆహార పదార్థాలను ట్రాక్టర్లలో ఎత్తి డంపింగ్‌యార్డులకు తరలిస్తున్నారు. జాతర పరిసర గ్రామాల్లో దుర్వాసన రాకుండా బ్లీచింగ్‌పౌడర్‌ను చల్లుతున్నారు. గద్దెల వద్ద అపరిశుభ్రంగా ఉన్న ప్రాంగణాన్ని నీటితో కడిగిస్తూ ఈగలు, దోమలు వృద్ధి చెందకుండా పలు రకాల మందులను పిచికారీ చేస్తున్నారు. గద్దెల ప్రాంగణంతో పాటు జాతర పరిసర ప్రాంతాలలో జరుగుతున్న పారిశుధ్య పనులను జిల్లా పంచాయతీ అధికారి ( డీపీఓ ) ( ఎఫ్ఏసీ ) నాగపురి స్వరూప పర్యవేక్షిస్తూ సిబ్బందికి తగిన సూచనలు ఇస్తూ పారిశుధ్య పనులను చేయిస్తున్నారు.



## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**తొర్రూరు, మార్చి 11 ( ప్రజా జ్యోతి ):** గ్రామపంచాయతీ కార్మిక హక్కులను హరించే మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దుచేసి, పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సంఘం (సిఐటియు అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో తొర్రూరు డివిజన్ కేంద్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మామిడాల యశస్విని రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలు డిమాండ్ లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతథిగా హాజరైన చాగంటి వెంకటయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు గత ఐదు నెలల నుండి వేతనాలు అందక గ్రామపంచాయతీ ఉద్యోగులు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మల్టీపర్పస్ వర్కర్ విధానంతో ఉద్యోగ భద్రత కోల్పోయారని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన 9,500 వేతన చట్టం అందరికీ అందడం లేదని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఐదు నుండి ఏడు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని అన్నారు. జీవో నెంబర్ 51 సవరించాలని మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి, అర్హత కలిగిన కారోబార్ బిల్ కలెక్టర్ లకు పంచాయతీ సహాయ కార్యదర్శిలు గా నియమించి ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం 15,500 చెల్లించాలని, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు 5 లక్షల ఇన్సూరెన్స్ అమలు కోసం విధివిధానాలను ఖరారు చేయాలని అన్నారు. పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు అమలు చేసి ఆదివారం మరియు పండుగ సెలవులను కూడా పంచాయతీ కార్మికులందరికీ వర్తింపజేయాలని, కార్మికులు చనిపోతే దహన ఖర్చుల నిమిత్తం 20000 రూపాయలు చెల్లింపులు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ జమ్మల శ్రీనివాస్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జనగామ జిల్లా అధ్యక్షులు బత్తిని వెంకన్న, వరంగల్ జిల్లా అధ్యక్షులు గూడెల్లి ఉప్పలయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొమ్ము దేవేందర్, సిఐటియు నాయకులు బసవ రామచందర్, బానోతు లక్ష్మణ్, గార ఉపేందర్, సోమారపు వెంకన్న, పంతం యాదగిరి, పాలకుర్తి నియోజకవర్గం లోని మండలాల పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలు పెట్టే విధానాన్ని విరమించుకోవాలి

* మరిపెడప్రాజెక్టు నాయకురాలు బి పుష్ప



**మరిపెడ మార్చి11 (ప్రజా జ్యోతి)** అంగన్వాడీలకు కనీస వేతనం ప్రకటించకుండా సీసీ కెమెరాలు పెట్టి పని భారం పెంచడం సరైంది కాదని, సీసీ కెమెరాలు పెట్టే విధానాన్ని ప్రభుత్వం వెంటనే వెనుకకు తీసుకోవాలని అంగన్వాడి వర్కర్స్ అండ్ ఎల్పర్స్ యూనియన్ (సిఐటియు)మరిపెడ ప్రాజెక్టు నాయకురాలు భాషిపంగు పుష్ప అన్నారు. సోమవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని ఐసిడిఎస్ సిడిపిఓ శిరీషకు వారు వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా పుష్ప మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలతో ఇచ్చిన విధంగానే సెలవులు వర్తింపచేయాలని, మే నెల అంతా సెలవు ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గతంలో ఇచ్చిన మొబైల్ ఫోన్ లో ఆన్లైన్ సర్వేలుచేయలేకపోతున్నామని, వాటి స్థానంలో కొత్త మొబైల్ లు అందించాలని కోరారు. లేనియెడల పాత మొబైల్ ఫోన్లను ప్రభుత్వానికి వాపసిస్తామన్నారు. తదితర సమస్యలను పరిష్కరించకపోతే ఈ నెల 12న కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల నాయకురాలు గుమ్మడి కళవతి, దోమల శ్రీలత, ఎం ఉమారాణి, తదితరులు ఉన్నారు.

## ఎండిపోయిన పంటలకు రూ.20 వేల నష్టపరిహారం చెల్లించాలి

మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**దేవరుప్పుల, మార్చి 11, (ప్రజాజ్యోతి):** మండలంలోని ధరావత్ తండా, ధర్మగడ్డ తండాతో పాటు పలు గ్రామాల్లో ఎండి పోయిన వరి, మిర్చి పంట పొలాలను సోమవారం మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరిశీలించారు. కాగా మూడు నెలల నుండి నీళ్ళు లేక పండించిన పంటలు ఎండిపోతున్నాయని, స్థానిక ఎమ్మెల్యేకు తమ గోడు విన్నవించినా కూడా పట్టించుకోవట్లేదని, నీళ్ళు లేకపోవడంతో చేతికొచ్చిన పంట పొలాలు పూర్తిగా ఎండిపోతున్నాయని, బోర్లు వేసినా కూడా ఫలితం లేకపోవడమే కాకుండా అప్పుల పాలయ్యామని, మీరే ఎలాగైనా ఆదుకోవాలని రైతులు మాజీ మంత్రికి విన్నవించుకున్నారు. సంబధిత అధికారులకు చరవాణిలో విషయం తెలిపి తక్షణమే రైతులు పండించిన పంట పొలాలకు నీళ్లను అందించాలని, లేనిచో రైతులు ధర్నాలు చేస్తారని మాజీ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజర్వాయర్లలో నీళ్లు ఉన్నా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క నిర్లక్షం వల్లే నీళ్లు రావడం లేదు అని ఆరోపించారు. అలాగే నష్టపోయిన రైతులకు రూ.20 వేల నష్టపరిహారం చెల్లించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, వైస్ ఎంపిపి కత్తుల విజయ్ కుమార్ రెడ్డి, గాంధీ నాయక్, మండల నాయకులు బస్వ మల్లేశ్, ఏల సోమ సుందర్, ధరావత్ రాంసింగ్ నాయక్, లింగాల రమేశ్ రెడ్డి, చింత రవి, వంగ అర్జున్, ధరావత్ గేమా నాయక్, సుడిగెల హనుమంత్,రైతులు, తదితరులున్నారు.



## 500 రూపాయలకే నేరుగా లబ్ధిదారులకు గ్యాస్ సిలెండర్ అందించాలి.

సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు.

సూర్యాపేట ప్రతినిధి మార్చి 11(ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న గ్యాస్ సిలెండర్ నేరుగా ఐదు వందల రూపాయలకు లబ్ధిదారులకు అందించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు.సోమవారం జిల్లా కేంద్రంలో ధర్మబిక్ష%శీ% భవన్ సిపిఐ ఆఫీస్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన గ్యాస్ సిలెండర్ తీసుకొంటే,నేరుగా లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాలలో పైసలు జమ చేస్తామనటం కరెక్ట్ కాదని,ఐదు వందల రూపాయలు తీసుకొని గ్యాస్




సిలెండర్ ఇస్తే ఏ గందరగోళం ఉండదని ఆయన అన్నారు.గతంలో కేంద్ర ప్రభుత్వం కూడా సబ్సిడీ పైసలు బ్యాంకు ఖాతాలలో జమ చేస్తున్నామని చెప్పి,రెండు,మూడు నెలలు జమచేసి ఆ తర్వాత జమ చేయలేదని ఆయన అన్నారు.మొత్తం పైసలు ముందు చెల్లించి గ్యాస్ సిలెండర్ తీసుకోవాలన్నా పేదలకు ఆర్థికంగా ఇబ్బంది గా ఉంటుందని,వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని నేరుగా లబ్ధిదారులకు ఐదు వందల రూపాయలకే,గ్యాస్ సిలెండర్ ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో నాయకులు నిమ్మల ప్రభాకర్,పెన్రాడ్డా కృష్ణ,దండుగల సురేష్,సింగజోగి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్య స్థాపన కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం... ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య

కోదాడ టౌన్ మార్చి 11 ( ప్రజా జ్యోతి) గ్రామ స్వరాజ్య స్థాపనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కోదాడ ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య అన్నారు. సోమవారం కోదాడ మండల పరిధిలోని ఎర్రవరంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి ల సహకారంతో మండలంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానన్నారు.



గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలను తమ దృష్టికి తేవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎర్రవరం గ్రామంలో సిసి రోడ్డు శంకుస్థాపన ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కృష్ణకుమారి శేషు, మండల పార్టీ అధ్యక్షుడు తుమాటి వరప్రసాద్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రేపూరి వెంకటాచారి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎస్.కె లతీఫ్,వెటర్నరీడాక్టర్ నాగేంద్రబాబు, పంచాయతీ కార్యదర్శి, వెంకటేశ్వర్లు ,నాగేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన 'ఎర్రబెల్లి ' శ్రీ లింగమంతుల దిష్టిపూజ

-దేవరపెట్టె వద్ద పూజలు నిర్వహిస్తున్న యాదవులు

నిడమనూరు ,మార్చి11(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో రెండవ అతిపెద్దదైన శ్రీలింగమంతులస్వామి (ఎర్రబెల్లి) జాతర దిష్టిపూజ మహోత్సవం సోమవారం ముగిసింది. ఆదివారం అర్ధరాత్రి తర్వాత గట్టుకు చేరుకున్న దేవరపెట్టెలోని దేవతావిగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మశిముక్కు ,మన్నెం వంశస్థులు తమ వెంట తీసుకొచ్చిన తల్లి,పిల్ల గొర్రె పిల్లను బలిచ్చి బలిహరణ నిర్వహించారు. సోమవారం తెల్లవారుజామున తల్లి పిల్లమాంసంతో వండిన వంటను భక్తులకు వండించారు. అనంతరం దేవరపెట్టె ముందు పసుపుతో వేసిన ముగ్గును మశిముక్కు ,మన్నెం వంశస్థులు గొర్లవారితో కలిసి ఒక్కరాశిగా చేర్చి దానిని ఆలయం ముందుభాగంలో ఉన్న పుట్టలో పోశారు. ఈ సందర్భంగా భక్తులు భారీగా తరలి వచ్చి పూజలు నిర్వహించారు. దేవరపెట్టెను సాయంత్రం యాదవులు భుజాలపై ఎత్తుకొని తిరిగి ఎర్రబెల్లి గ్రామ తరలించి అక్కడ మశిముక్కు వారి ఇంట్లో ఉంచారు. 15 రోజుల పాటు అక్కడే ఉంచి రోజూ ప్రత్యేక పూజలు నిర్వహించి తిరిగి పౌర్ణమి రోజు ఎర్రబెల్లి గుట్టకు తీసుకొస్తారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి దేవస్థాన కమిటీ చైర్మన్ మశిముక్కు మట్టయ్య,మశిముక్కు ,మన్నెం వంశస్థులు, తదితరులు,పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 10 పిర్యాదులు

సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే.

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 11(ప్రజాజ్యోతి): సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 10 పిర్యాదు వచ్చినాయి,వివిధ




సమస్యల పై బాధితుల నుండి వచ్చిన అర్జిలను,జిల్లా ఎస్పీ స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజావాణి లో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదుల పై ఆయా పోలీసు స్టేషన్ ల అధికారులతో మాట్లాడుతూ పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో,బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. బాధితు లకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా కల్పించారు. భార్యాభర్తల తగాదాల వల్ల సమస్యలు పెరిగి కుటుంభం విడిపోతుంది, పిల్లలు మంచి భవిష్యత్తును కోల్పోతారు,సమాజంలో గౌరవం తగ్గుతుంది కావున భార్యాభర్తలు సమస్యలను అధిగమించి మంచి తల్లిదండ్రులుగా ఉండాలని ఎస్పి తెలిపారు.చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ శాంతిభద్రతల పరిస్థితులకు భంగం కలిగించేవారి పట్ల,మహిళలపై జరిగే వేదింపులు పట్ల కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.

# ఎన్నికల బాండ్ల వివరాలను బహిర్గతం చేయాలి

ఎస్ బి ఐ చైర్మన్ ను అరెస్టు చేయాలి.

సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్.

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 11(ప్రజాజ్యోతి): సుప్రీంకోర్టు ఆదేశం మేరకు ఎస్బిఐ చైర్మన్ ను వెంటనే అరెస్టు చేసి,ఎన్నికల బాండ్ల వివరాలను బహిర్గతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లుకేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం సిపిఎం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఏపూరు బస్టాండు సమీపంలోని ఎస్బిఐ బ్యాంకు ముందుధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల వ్యవస్థను రాజ్యాంగ విలువలను దిగజార్చే రీతిలో మోడీ ప్రభుత్వం దేశంలోని కార్పోరేట్ సంస్థల యజమానులతో కుమ్ముక్కై లక్షల కోట్ల ప్రజాధనాన్ని ప్రతి ఏటా కార్పోరేటు సంస్థలకు రుణాలను మాఫీ చేస్తుందన్నారు.ఇందుకు ప్రతిఫలంగా బిజెపి పార్టీ ఈ కార్పోరేటు సంస్థల యజమానుల నుండి ఎన్నికల బాండ్ల రూపంలో ఎస్బిఐ బ్యాంకు ద్వారా బిజెపి దాని మిత్ర పార్టీలు వేలకోట్ల రూపాయలను ఎన్నికల ఫండ్ గాపొందుతున్నారనివిమర్శించారు.దీంతో ఎన్నికల వ్యవస్థను రాజ్యాంగాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ఈ విధానం సరియైనది కాదనిఅన్నారు.సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ, ఇతర మేధావులు సుప్రీంకోర్టును ఇటీవల ఆశ్రయించడంతో ఈ ఎన్నికల బాండ్ల వ్యవస్థ విధానం సరైంది కాదని దీన్ని రద్దు చేస్తూ ఇప్పటివరకు ఎస్బిఐ ద్వారా ఏ పార్టీకి ఎంత సొమ్ము ముట్టిందని,ఈ సొమ్మును ఎవరెవరు ఇచ్చారనే వివరాలను తక్షణమే బహిర్గతం చేయాలని తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు.ఈ సుప్రీంకోర్టు తీర్పును ఎస్బిఐ బ్యాంకు చైర్మన్,బిజెపి పార్టీ మోడీ అనుసరిస్తున్న దానికి తొత్తుగా వ్యవహరిస్తూ ఎన్నికల బాండ్ల వివరాలను బహిర్గతం చేయకుండా కాలయాపన చేస్తున్నాడని ఆరోపించారు.వెంటనే బహిర్గతం చేసే అవకాశం ఉన్న దీనిని తాత్సారం చేస్తున్నాడని ఎస్బిఐ బ్యాంకు చైర్మన్ వ్యవహార శైలి సరైంది కాదన్నారు.ఇది దేశ భద్రతకు, ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు.వెంటనే ఎన్నికల బాండ్లను వివరాలను బహిర్గతం చేయని పక్షంలో ఎస్బిఐ చైర్మన్ ను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ ఎన్నికల బాండ్ల విషయంలో జరుగుతున్న మోసాన్ని దేశంలో ప్రతి ఒక్క ప్రజాస్వామ్య వాది ఈ విధానాన్ని ఖండించాలని పిలుపునిచ్చారు.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు,కోట గోపి,డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండ వెంకటరెడ్డి జిల్లపల్లి నరసింహారావు, వీరబోయిన




రవి,ఎల్గూరి గోవింద్,బెల్లంకొండ వెంకటేశ్వర్లు,చిన్నపంగా నరసయ్య,మేకన బోయిన శేఖర్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు,సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీను,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కొండమడుగుల చిన్న వెంకటేశ్వర్లు,సిఐటియు పట్టణ కన్వీనర్ మామిడి సుందరయ్య,నాయకులు నగర కంటి నరసయ్య,మట్టయ్య,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ మారుతున్నట్లు నా పై జరుగుతున్న రాజకీయ దుష్ప్రచారాన్నీ ఖండిస్తున్నా

నా కట్టె కాలే వరకు కాంగ్రెస్,రేవంత్ రెడ్డి తోనే ఉంటాను.

టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ పటేల్ రమేష్ రెడ్డి.

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 11(ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతున్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి నా రాజకీయ ప్రత్యర్ధులు నా ఎదుగుదలను ఓర్వలేకనే నాపై



తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు.నన్ను బదనాం చేసే చర్యలు ఇప్పటికైనా మానుకోవలన్నారు.పార్టీ మార్పు ప్రచారం ప్రత్యర్థుల కుట్ర మాత్రమే నాకు పార్టీ మారే ఆలోచన ఏమాత్రం లేదు దీనిని ఖండిస్తున్న.కొన్ని మీడియాల్లో వ్యతిరేక వార్తలు వస్తున్నాయి.ఎలాంటి కారణాలు చూపకుండా వార్తలు రాస్తున్న వారిపై పరువు నష్ట దావా వేస్తాం.నా రాజకీయ ప్రయాణం తెరిచిన పుస్తకం.ఎమ్మెల్యే టికెట్ ఆశించినప్పుడు పార్లమెంట్ టికెట్ పై హామీ ఇచ్చారు.పార్టీ నిర్ణయం బాధగా ఉన్నా అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటా.రేవంత్ నా చిన్ననాటి మిత్రుడు ఆయనకు నా పూర్తి మద్దతు ఉంటుందన్నారు.చివరి శ్వాస వరకు కాంగ్రెస్,రేవంత్ తోనే ఉంటాను.ఏ పార్టీలు నన్ను సంప్రదించలేదు,ఆ ధైర్యం ఎవరికి లేదు.నా జీవితం కాంగ్రెస్ కి,సూర్యాపేట ప్రజలకు అంకితం.నల్లగొండ పార్లమెంట్ టికెట్ పై నాతో అధిష్టానం సంప్రదింపులు జరిపారు.నాకు సముచిత స్థానం కల్పిస్తామని ఏఐసీసీ,పీసీసీ నుండి స్పష్టమైన హామీ ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి రాజాగోదాల రంగారెడ్డి,48వ వార్డ్ కౌన్సిలర్ వెలుగు వెంకన్న,వార్డు కౌన్సిలర్ షఫీ ఉల్లా,రమేష్ నాయుడు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను అలసత్వం చేయకుండా పరిష్కారం చేయాలి

ప్రభుత్వ ప్రాధామ్య పథకాల సత్వర అమలు పై దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన

నల్లగొండ మార్చి 11(ప్రజాజ్యోతి): ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం, ప్రభుత్వ ప్రాధామ్య పథకాల సత్వర అమలు పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన కోరారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి పిర్యాదులను స్వీకరించారు.



ప్రజావాణిలో భాగంగా ఈవారం సైతం ఎప్పటిలాగే ఫిర్యాదుదారులు వారి వ్యక్తిగత సమస్యలు, ఉద్యోగ, ఉపాధి, భూముల సమస్యలు, తదితర అంశాలపై ఫిర్యాదులను సమర్పించారు. ఫిర్యాదుల పరిష్కారంలో భాగంగా జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులను తన వద్దకు పిలిపించుకొని పిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద అర్హత ఉన్న ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకునే విధంగా ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని, ఇందుకుగాను ఆయా శాఖలకు సంబంధించిన లబ్ధిదారుల కు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని, అదేవిధంగా ఇతరులకు కూడా ఈ పథకం గురించి తెలియజేసి వారు లబ్ధి పొందే విధంగా చూడాలని కలెక్టర్ చెప్పారు. ఎన్నికలకు సంబంధించి ఉద్యోగుల డేటాను తక్షణమే సమర్పించాలని అన్నారు. టి- ఎస్ ఐ పాస్, డి ఐ పి సి కింద వచ్చిన దరఖాస్తులపై కలెక్టర్ సమీక్షించారు. టీ-



ఎస్ ఐపాస్ కింద వచ్చిన దరఖాస్తులన్నింటిని ఆయా శాఖలు సకాలంలో పరిశీలించి అనుమతులు ఇస్తుండగా నిర్దేశించిన సమయంలో అమ్మట్లు ఇవ్వడంపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని కోరారు డిఐపిసి కింద ఎస్.సి, ఎస్.టి యూనిట్లకు సుమారు 56 దరఖాస్తులు రాగా, వాటన్నిటిని పరిశీలించి సిద్ధంగా ఉంచడం జరిగిందని, రవాణా శాఖ అనుమతి వచ్చిన తర్వాత వాటికి మంజూరు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆర్ఓ డి. రాజ్యలక్ష్మి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

## రైతులకు పంట నష్ట పరిహారం వెంటనే చెల్లించాలి

రెండు లక్షల రుణమాఫీపై ప్రకటన చేయాలి

-రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్

మిర్యాలగూడ, మార్చి 11,( ప్రజా జ్యోతి ): సాగునీళ్లు లేక ఎండిపోయిన పంట పొలాలకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక అనుదితి ఫంక్షన్ హాల్ లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భూగర్భ జలాలు అడుగంటిపోయి సాగునీరు లేక నల్గొండ, ఖమ్మం జిల్లాల లో వరి పంట పూర్తిగా ఎండిపోయాయని మిర్చి పంటకు తెగుళ్లు వచ్చి దెబ్బతిన్నాయని ప్రభుత్వం వెంటనే నష్టపోయిన పంట వివరాలను సేకరించి రైతులకు




పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి తీవ్ర ఆందోళనకు, ఒత్తిడికి గురవుతున్నారని పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయారని నీటి విడుదల చేసేందుకు అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం దానిపై దృష్టి పెట్టలేదని ఆరోపించారు. ఎండిపోతున్న పంటల సమస్యను కనీసం ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, దూర దృష్టి లేకపోవడం కారణం తోనే పంటలు పూర్తిగా ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా రైతులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్న రైతు భరోసా కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా కౌలు రైతుల విషయంపై స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. వారిని ఆదుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా రైతులందరూ ఎదురుచూస్తున్న రెండు లక్షల రుణమాఫీ ని ఎప్పుడు అమలు చేస్తారో తేదీని స్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.అనేక కష్టాలు పడి పండించిన పంటకు ప్రభుత్వం మంచి ధర కల్పించి వారిని ఆదుకోవాలని కోరారు. ఎన్నికల బాండ్ల విషయంలో ఎస్బిఐ అనుసరిస్తున్న వైఖరి సరైంది కాదని తక్షణమే ఎన్నికల బాండ్ల వివరాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అడుగంటుతున్న భూగర్భజలాలు..

-ఎండిపోతున్న పంట పొలాలు
-ఆందోళనలో అన్నదాతలు
-పశువులకు మేతగా మారుతున్న పైర్లు

నిడమనూరు,మార్చి11(ప్రజాజ్యోతి): భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. దీంతో చేతికి వచ్చిన పంటలన్నీ ఎండిపోతున్నాయి.. ఆయకట్టు చివరి భూములకు నీరు రావడం లేదు.. పచ్చని పొలాలు ఎండిపోవడంతో రైతులు తట్టుకోవడం లేదు. వాగు సమీపంలో ఉన్న పొలాలు కూడా ఎండిపోతున్నాయి. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలోని ఎడమ కాలువకు త్రాగు,సాగునీటిని పది-15టిఎంసిలు రోజులు విడుదల చేసి తమ పంటలను కాపాడాలని అన్నదాతలు కోరుతున్నారు . ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పలు ప్రాంతాల్లో పంటలు ఎండిపోతున్నాయి. ముఖ్యంగా ఆయకట్టు ప్రాంతంలో కూడా సరిగా నీరు రావడం లేదు. అయకట్టు పరిధిలో సాగుకు అనుకూలంగా ప్రాజెక్టులో నీరు లేకపోవడంతో పాటు భూగర్భ జలాలు అడుగంటిపోయాయి.బోరు, బావులు నీరు అందకపోవడంతో భూములకు నీరు అందడం లేదు. ఇప్పుడు అన్ని ప్రాంతాల్లో వరి పొట్ట దశలో ఉంది. మరో 15 రోజులు గడుస్తే తప్పా.. పంట దక్కే అవకాశం ఉంది.. కానీ.. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి నీరు విడుదల చేయాలని పలువురు రైతులు డిమాండ్ చేశారు. దీని కారణంగా పంటలు ఎండిపోతున్నాయి. నిడమానూరు,త్రిపురారం, తిరుమలగిరి (సాగర్), మాడ్గులపల్లి, గుర్రంపోడ్,పెద్దవూర పలు మండలాల్లోని పెద్ద ఎత్తున పంటలు ఎండిపోతున్నాయి. పక్కనే వాగు ఉంది. వాగులో నీటి చుక్క లేదు.. గతంలో సాగర్ ఎడమ కాలువ ద్వారా వచ్చే ఊట నీరు వాగుకు నీటిని వదిలి పెట్టేవారు. కానీ.. ఎడమ కాలువకు నీటిని విడుదల చేయడం లేదు. అదేధంగా చివరి ప్రయత్నంలో బావులు



పూడిక తీస్తున్నారు. కానీ నీరు రావడం లేదు. బోర్లన్నీ ఎండిపోతున్నాయి. ఇప్పటికే ఇక్కడ వంద ఎకరాలకు పైగా వరి ఎండిపోయింది. పొలాలను.. కాపాడేందుకు నానా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పుడు నీరు రాకపోతే.. పెద్ద ఎత్తున పొలాలు ఎండిపోయే అవకాశం ఉంది. కేవలం ఇక్కడే కాదు.. చాలా ప్రాంతాల్లో వరి పొలాలు ఎండిపోతున్నాయి.. ప్రధాన ప్రాజెక్టులో కూడా



గణనీయంగా నీటి శాతం తగ్గుతుంది. దీని కారణంగా దిగువకు నీటిని విడుదల చేయలేకపోతున్నారు. పొలాలు ఎండిపోవడంతో.. రైతులు తట్టుకొని పరిస్థితి.. కెనాల్ నీటిని విడుదల చేయాలని కోరుతున్నారు. సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు ప్రాంతంలో కూడా సరిగా నీరు రావడం లేదు. వరితో పాటు ఇతర ఆరు తడి పంటలు కూడా



ఎండిపోతున్నాయి . ప్రభుత్వం వెంటనే స్పందించి నీటిని విడుదల చేయాలని అన్నదాతలు కోరుతున్నారు.వంటలన్ని ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొట్ట దశలో ఎండిపోవడంతో.. తీవ్రంగా నష్టపోతున్నామని తెలుపుతున్నారు. వెంటనే.. నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని కోరుతున్నారు. మొత్తం పంటలన్నీ ఎండిపోతున్నా రైతులు అంటున్నారు. మరో 15 రోజులైతే.. పంట చేతికి వచ్చే అవకాశం ఉందని తెలుపుతున్నారు.

## రాత్రి 10:30కు వ్యాపారులు మూసివేయాలని ఆదేశాలు

– పోలీస్ కమిషనర్ పట్టించుకోని వ్యాపారులు




**ప్రజా జ్యోతి ప్రతినిధి ఇందల్వాయి** మండలం జాతీయ రహదారి 44వ హైవే పక్కనే ఉన్న ఇందల్వాయి టోల్ ప్లాజా వద్ద టైం ప్రకారం షాపులు తెరిచి ఉంచాలని పోలీస్ కమిషనర్ ఆదేశాలు జారీచేసిన ఇక్కడ చేస్తున్న వ్యాపారులు మాత్రం ఏమీ తెలియనట్టు వ్యవహరిస్తున్నారు అధికారులు చెప్పిన పట్టించుకోని షాప్ యజమానులు రాత్రి పది అయ్యిందా యువతరం గంజాయికి అలవాటు పడుతున్నారు అంటే ఇదే నిదర్శనం గంజాయితో ఆడుకున్నట్టే అధికారుల మాట నిర్లక్ష్యం చేస్తూ ఓ టైం ప్రకారం నడిపించాలని తెలిసి కూడా వారు ఇలా చట్టానికి నిరుద్ధంగా వాళ్ళ వ్యాపారాలని నడిపిస్తున్నారు అంటే దీని వెనుక ఏదో పెద్ద వ్యవస్థ యువకులను పక్కదారి పట్టిస్తున్నదన్న అర్థం ఇందల్వాయి టోల్ ప్లాజా వద్ద షాపులు తెరిచి ఉండడంతో ఎక్కడి నుంచో వస్తున్న నేరస్తులకు కూడా నీడ ఇచ్చినట్టుగా వారు ఇక్కడే ఉండి కొన్ని అలవాట్లకు అక్రమాలకు క్రైమ్ కు దారితీస్తుందని ఇలాంటి వి అరికడితే తప్ప యువత ను అరికట్టలేమని పలువురు వాపోతున్నారు ఈ వ్యాపారులకు ఎన్ని సార్లు చెప్పినా వినకుండా యువతను పలు మత్తు పదార్థాలకు అలవాటు చేస్తున్నారని పలువురు ప్రజలు వ్యాపోతున్నారు అధికారుల మాట నిర్లక్ష్యం వహిస్తూ వ్యాపారాలు సాగిస్తున్న వ్యాపారస్తులు నిర్లక్ష్యం పరస్తులగా వేచి చూడవలసిందే నిర్లక్ష్యంగా మాట్లాడుతున్న వ్యాపారస్తుడు తక్షణమే వీరిపై చర్య తీసుకోవాలని జిల్లా పోలీస్ కమిషనర్ అధికారులకు ఆదేశాలు జారీచేసిన విషయం పోలీసులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నట్టు అర్థం దీని వెంటనే కఠిన చర్యలు వారిపై తీసుకోవాలని వ ప్రజలుకోరారు.

## క్షేత్రస్థాయిలో పంటను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి



**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 11 :** క్షేత్రస్థాయిలో వరి పంటలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్ పరిశీలించారు. రెంజల్ మండలంలోని బాగేపల్లి గ్రామ శివారులో గల వరి పంటలను సోమవారం మండల వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. వేసవికాలం పంటకు కావలసిన నీరు పలు రకాల మందుల స్ప్రే ల వివరాలపై పూర్తిస్థాయిలో రైతులను అడిగి తెలుసుకున్నారు. వరి పంట దిగుబడి వచ్చేందుకు చేయవలసిన వాటి యొక్క వివరాలను అడిగి, రికార్డుకు నమోదు చేసిన వాటిని పరిశీలించారు. అంతకు కావాల్సిన నీటి లభ్యత మరియు కోత యొక్క వివరాలను తెలుసుకున్నారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి లక్ష్మీకాంత్ రెడ్డి, ఏఈఓ కవిత రైతులు సురేందర్ గౌడ్, సుదర్శన్, ఇస్మాయిల్, నాగయ్య రైతులు తదితరులు ఉన్నారు.

## సేవాలాల్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలి

– నేడు ఎల్లారెడ్డిలో అధికారికంగా సేవాలాల్ జయంతి వేడుకలు



**ఎల్లారెడ్డి మార్చి -11( ప్రజా జ్యోతి)** నేడు ఎల్లారెడ్డి పట్టణంలోని ముత్యాపు రాఘవుల ఫంక్షన్ హాల్లో అధికారికంగా నిర్వహించే సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయా మండలాల ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం నాయకులు అన్నారు. సోమవారం ఎల్లారెడ్డి పట్టణంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నేడు (మంగళవారం) పట్టణంలో బంజారాల ఆరాధ్యదైవం సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఎల్లారెడ్డి నియోజకవర్గ స్థాయిలో ఎల్లారెడ్డిలో సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నే ప్రభాకర్ తో పాటు, అధికారులు, ప్రజాప్రతినిధులు నియోజకవర్గ వివిధ మండలాల బంజారాల నాయకులు, కరొబార్లు, యువకులు, గిరిజన సంఘాలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. సంత్ సేవాలాల్ శాంతి స్వరూపని, ఆయన చూపిన అడుగు జాడల్లో బంజారాలంతా నడుచుకోవాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం జయంతి వేడుకలకు నిధులు మంజూరు చేసి అధికారికంగా జయంతిని నిర్వహించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల బంజారా సంఘం అధ్యక్షులు లింబేస్ రాథోడ్, గన్యా, శంకర్, బాబు సింగ్, నాయకులు సురేందర్, సక్రు, గోవింద్, పరుశురాం, హరి లాల్ ,పీర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఆర్జీలను జాప్యం లేకుండా పరిష్కరించాలి

– కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 11.** ప్రజావాణి ద్వారా స్వీకరించిన అర్జీలను జాప్యం లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి 48 అర్జీలను స్వీకరించారు. ప్రధానంగా ఇందులో భూ సమస్యలకు సంబంధించి 24 వినతులు రాగా, రెండు పడకల ఇల్లు కావాలని 6, ఉపాధి కల్పనకై 5 వినతులు వచ్చాయి. అదేవిధంగా పంచాయతీ రాజ్, మునిసిపల్, ఆర్ అండ్ బి, విద్యుత్,పొలిసు శాఖకు సంబందించిన వచ్చిన వినతులను ఆయా శాఖాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని, తద్వారా దరఖాస్తుదారులకు సత్వర మేలు చేకూరే అవకాశముందని అన్నారు. ముఖ్యంగా నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాల్సిన ఆర్జీలకు ప్రాధాన్యతని ఇచ్చి వాటి పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జిల్లా స్థాయితో పాటు క్రింది స్థాయి అధికారులు సైతం ఫిర్యాదుల పరిష్కారంలో చొరవ చూపాలన్నారు.కొన్ని ఫిర్యాదులను స్వయంగా పరిశీలిస్తూ సంబందిత అధికారులను తన దగ్గరకు పిలిపించుకొని వాటి పరిష్కారానికి మార్గాలు సూచిస్తూ చర్యలు తీసుకోవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఓ పిడి చందర్ నాయక్, జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారి బావయ్య, కలెక్టరేట్ ఏ.ఓ. మసూర్ అహ్మద్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఓబీసీ జిల్లా అధ్యక్షుడుగా తోట బాలరాజు నియామకం




**మాచారెడ్డి ప్రజాజ్యోతి మార్చి 11.** సోమవారం కామారెడ్డి నియోజకవర్గం లోని భారతీయ జనతా పార్టీ కామారెడ్డి ఓ బి సి జిల్లా అధ్యక్షులుగా పాల్వంచ మండలానికి చెందిన నియమితులైన తోట బాలరాజు, మాచారెడ్డి మండలం అధ్యక్షుడిగా బూస సురేష్ పాల్వంచ మండలం అధ్యక్షునిగా పోసు అనిల్ ఎన్నికైన సందర్భంగా కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మరియు కార్యకర్తలు సన్మానం చేయడం జరిగింది.

## అప్పుల బాధతో ఉరి వేసుకుని వ్యక్తి మృతి



**రుద్రూర్, మార్చ్ 11 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండలంలోని చిక్కడపల్లి గ్రామానికి చెందిన మచ్కురి శంకర్ వయస్సు (38) అనే వ్యక్తి తన ఆర్థిక పరిస్థితులు బాగా లేక, కుటుంబ పోషణకై అప్పులు చేశాడని, అట్టి అప్పులను తిరిగి తీర్చలేక తనలో తాను బాధపడి జీవితంపై విరక్తి చెంది నిన్న తేదీ : 10 - 3 – 2024 రోజున చిక్కడపల్లిలోని తన ఇంట్లో మిద్దె పైన ఉరివేసుకొని మృతి చెందినట్లు రుద్రూర్ ఎస్సై మహేందర్ తెలిపారు. శంకర్ కి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుని భార్య జానకి ఫిర్యాదు మేరకు రద్రుర్ ఎస్సై మహేందర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

## పరీక్షా సామాగ్రి పంపిణీ చేసిన పూర్వ విద్యార్థులు




**(ప్రజాజ్యోతి, నందిపేట్)** నందిపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు సోమవారం పూర్వ విద్యార్థులు(1989–90) పరీక్షా సామాగ్రి (ప్యాడ్,స్కెల్,పెన్నులు,పీన్సిల్, ఏరిజర్) పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం ఇస్తున్నట్టుగానే ఈ సంవత్సరం కూడ ఇచ్చినమని పూర్వ విధ్యార్థి ప్రముఖ రాజకీయ వేత్త సిలిండర్ లింగం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మరియు పూర్వ విద్యార్థుల అయినటువంటి సిలిండర్ లింగం మురళీధర్ గౌడ్ సాయిరాం మోహన్ గంగారెడ్డి సంజీవ్ రాజేందర్ భోజ గౌడ్ లక్ష్మీనారాయణ సుధాకర్ భోజన హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలో మొక్కలను పరిశీలించిన ఎంపీడీవో



**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 11 :** నర్సరీ లోని మొక్కలను సంరక్షించాలని ఎంపీడీవో శంకర్ సూచించారు. రెంజల్ మండలంలోని నీలా, కందకుర్తి, పేపర్ మిల్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి నర్సరీ లను సోమవారం ఎంపీడీవో పరిశీలించారు. వేసవి కలం సమీపిస్తున్న సందర్భంగా నర్సరీలో మొక్కల పెరుగుదలకు నిత్యం నీరును అందిస్తూ ఉండాలని, నిర్లక్ష్యంగా లక్ష్యంగా ఉండవద్దని క్షేత్ర సహాయకున్ని ఆదేశించారు. నర్సరీలో ఉన్న మొక్కల సంరక్షణను ఎప్పటికప్పుడు పర్యేక్షించాలన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో 100% ట్యాక్సను కూడా వసూలు చేయాలని ఆయన ఆదేశించారు. ఆయన వెంట సూపర్డెంట్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు రాణి, అమ్రిన్ బేగం, క్షేత్ర సహాయకులు ఉన్నారు.

## పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించాలి



**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 11 :** పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలను సాధించాలని మండల విద్యాశాఖ అధికారి, ప్రధానోపాధ్యాయులు గణేష్ రావు అన్నారు. రెంజల్ మండలంలోని ధూపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతిలో పరీక్షల్లో విద్యార్థులు భయాన్ని వీడి ప్రశాంతమంతమైన వాతావరణంలో పరీక్షలను రాసి, మంచి ఫలితాలను సాధించి, తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. 10వ తరగతి విద్యార్థులకు 9వ తరగతికి చెందిన విద్యార్థులు వేడుకోలు పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులు డాన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్టి మండల అధ్యక్షులు, కార్యదర్శులు సోమలింగం గౌడ్, సాయి రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు వెంకటలక్ష్మి, పరమేశ్వర్, సాయన్న, రాజేశ్వర్, లక్ష్మీదేవమ్మ, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ఇంటింటా సర్వే చేపట్టిన వైద్యాధికారులు



**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 11 :** రెంజల్ మండలంలోని దూపల్లి, వీరన్న గుట్ట ,కూనేపల్లి గ్రామాలలో ఇంటింటా సర్వేను వైద్యాధికారులు చేపట్టినట్లు ఆరోగ్య విస్తీర్ణ అధికారి శ్రవణ్ కుమార్ తెలిపారు. సోమవారం ఆయా గ్రామాలలో లేప్రోజ ఎడ్యుకేషన్ ప్రోగ్రాంలో ఇంటింటి కి వెళ్లి ఎవరి కైన రాగి రంగులో దురద లేని, స్పర్శ లేని మచ్చలు, కాళ్ళు చేతుల నరాలలో వాపు నొప్పి మరియు బలహీనత మరియు తిమ్మిర్లు , ముఖము పై మరియు చేవి బయట నూనె పుసినట్లు ఉండడం మొదలగు లక్షణాలు కనిపించినచో అనుమానితులుగా గుర్తించడం జరుగుతుందన్నారు. అనంతరం డాక్టర్ గారి వద్దకు పంపాలి డాక్టర్ గారు రోగ నిర్ధారణ చేసిన చికిత్స డాక్టర్ సలహా మేరకు అందించాలి. ఈ సర్వే ను 11/3/24 నుండి 24/3/24 వరకు కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు తదితరులు ఉన్నారు.

## పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

– బోధన్ ఏసీపీ శ్రీనివాస్



**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 11 :** రాబోయే రంజాన్ పండుగను సోదరులు ప్రశాంతవంతమైన వాతావరణంలో జరుపుకోవాలని బోధన్ ఎసిపి శ్రీనివాస్ సూచించారు. సోమవారం రెంజల్ మండలంలోని సాటపూర్ రైతువేదికలో పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రంజాన్ పండుగను ప్రశాంతవంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, బయట వ్యక్తుల మరియు సోషల్ మీడియాలో వచ్చే వాటిని నమ్మి వివాదాలకు దారితీయకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. కుల మతాలకు అతీతంగా కూడా పండుగను ఒకరి సహకారంతో ఒకరు కలిసిమెలిసి నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో బోధన్ రూరల్ సీఐ నరేష్, ఇంచార్జ్ ఏఎస్ఐ రవీందర్, కానిస్టేబుల్ నారాయణ, శంకర్, మైనార్టీ సోదరులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా వీరభద్ర స్వామి జాతర మహోత్సవం



**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 11:** మండలంలోని వీరన్న గుట్ట వీరభద్ర స్వామి జాతర మహొత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం జాతర మహొత్సవ సందర్భంగా ఉదయం నుండి ఈరోజు వీరభద్ర స్వామికి ప్రత్యేకంగా అభిషేకాలు పూజా కార్యక్రమాలను నిర్వహించగా, స్వామి వారిని భక్తులు మహిళలు స్వామివారిని దర్శనం చేసుకున్నారు. రెంజల్ గ్రామం నుండి మహాశివరాత్రి ఉపవాస దీక్షలను ముగించిన రోజు తర్వాత మొదటి రోజున స్వామివారిని గ్రామం నుండి ఊరేగింపుగా తీసుకోవచ్చు స్వామివారికి పూజ కార్యక్రమం నిర్వహిస్తారు. అనంతరం రథోత్సవాన్ని చేపట్టారు. రెండు రోజులపాటు జాతర మహొత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, మహిళలు, భక్తులు యువతీ, యువకులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ మాచరెడ్డి మండల అధ్యక్షుడుగా నినియామకం



**మాచారెడ్డి ప్రజాజ్యోతి మార్చి 1** కామారెడ్డి నియోజకవర్గం లోని మాచారెడ్డి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గా లచ్చపేట గ్రామానికి చెందిన బూస సురేష్ ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ దశలో ఏబీవీపీ మండల కన్వీనర్, డిగ్రీ కాలేజీ దశలో బాగ్ కన్వీనర్ గా, బీజేవైఎం మండల అధ్యక్షులు గా, గతంలో బిజెపి జనరల్ సెక్రెటరీ పనిచేసి పార్టీ కష్టకాలంలో నుండి అధికారంలోకి వచ్చేంతవరకు నమ్ముకున్న పార్టీ సిద్ధాంతం కోసం, ఒకే జెండా మోసి,ప్రస్తుతం మండల అధ్యక్షునిగా ఎన్నిక కావడం జరిగింది. నా మీద నమ్మకంతోని ఈ బాధ్యత అప్పగించినందుకు జిల్లా అధ్యక్షురాలికి మరియు కామారెడ్డి శాసనసభ సభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలపడం జరిగింది. రానున్న రోజుల్లో పార్టీకి ఇంకా ఎక్కువ పని చేయడానికి కృషి చేస్తాను

## బీఆర్ఎస్ పార్టీకి కామారెడ్డి పట్టణంలో భారీ షాక్

– కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ నిట్టు జాహ్నవిపై అవిశ్వాస తీర్మానానికి రంగం సిద్ధం చేసిన కాంగ్రెస్ పార్టీ

– అవిశ్వాసం కోరుతూ జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్‌కు వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 11.** కామారెడ్డి పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ నిట్టు జాహ్నవిపై మున్సిపల్ కౌన్సిలర్లు సోమవారం అవిశ్వాస నోటీసు ఇచ్చారు. అవిశ్వాసానికి సరిపోయే కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్ సంతకాలతో కూడిన నోటీసును కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ కు అందజేశారు. అవిశ్వాస ప్రక్రియకు అనుమతించాలని జిల్లా కలెక్టర్ ను డిసిసి అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిలర్లు కోరారు. అనంతరం వైస్ చైర్ పర్సన్ గడ్డం ఇందూప్రియ చంద్రశేఖర్ రెడ్డి, మరియు ఉరుదొండ వనిత రవి, అధ్వర్యంలో కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న క్యాంపు లో విహారయాత్రలకు వెళ్లారు మున్సిపాలిటీలో మొత్తం 49 మంది కౌన్సిలర్స్ ఉండగా.. కాంగ్రెస్ పార్టీకి నిట్టు జాహ్నవి పై అవిశ్వాసం నెగ్గే సంఖ్యాబలం. ఉంది ఇతర పార్టీల మద్దతుతో అవిశ్వాస తీర్మానం నెగ్గాలని కాంగ్రెస్ వ్యూహం రచిస్తుంది.

## ఎంపీ బీబీ పాటిల్‌ను కలసిన యువకులు



**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి మార్చ్ 11** మోదీ పాలనా నచ్చి బీజేపీ లో చేరినట్లు జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బి. బి. పాటిల్ తెలిపారు. పెద్ద కొడప్ గల్ మండల కేంద్రం లో స్థానిక యువకులు ఎంపీ ను మర్యాద పూర్వకంగా కలసి ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడ్తు దేశ ప్రజలు మోదీ పరిపాలనను మరో సారి కోరుకుంటున్నారని దింతో ప్రతి ఒక్క యువకులు అందరు కష్టపడిపని చేయాలనీ కోరారు. ప్రపంచ దేశాలు మోదీ పాలను కొనియాడుతున్నారు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక యువకులు, బీజేపీ కార్యకర్తలు పాలొగొన్నారు.

## జహీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

* చైర్మన్ గా ఎ.సాయిచరణ్ (బిటెక్)



**జహిరాబాద్, మార్చ్ 11( ప్రజా జ్యోతి న్యూస్ )** జహిరాబాద్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం సోమవారం అట్టహాసంగా జరిగింది. చైర్మన్ గా ఎ సాయి చరణ్ (బిటెక్) భాద్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ చంద్రశేఖర్ విచ్చేశారు. వ్యవసాయ పాలక మండలి సభ్యులచే వ్యవసాయ శాఖ అధికారి..... ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా నూతనంగా భాద్యతలు స్వీకరించిన చైర్మన్ మాట్లాడుతూ.... రైతులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తాం అని అన్నారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి రైతుకు చెరవేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడానికి సర్వదా కృషి చేస్తాం అన్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం కాంగ్రెస్ శ్రేణులు అభిమానులు భారీ గజ మాలతో చైర్మన్ ని సన్మానించారు, కార్యక్రమానికి హాజరైన నాయకులు సాయి చరణ్ కి శాలువా పూల దండాలు కప్పి సన్మానించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా తిరుపతి రెడ్డి, డైరెక్టర్లుగా నరేష్ గౌడ్, కిషన్ రాథోడ్, వంశీ రాజ్, సుజాత, జాఫర్, శేఖర్, అశోక్, అఖిల్ హమ్మద్,అమ్జాద్ మియా, మల్లారెడ్డి, నర్సింహులు, శంకరప్ప పాటిల్, తదితరులు భాద్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు, జెడ్పీటీసీ లు, యంపిపి లు యంపిటిసి లు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎన్నికల బాండ్ల వివరాలు బయట పెట్టాల్సిందే



**జహీరాబాద్, మార్చ్ 11( ప్రజా జ్యోతి న్యూస్ )** ఎన్నికల బాండ్ల వివరాలను బయట పెట్టాల్సిందేనని, సుప్రీం కోర్టు ఆదేశాలను ధిక్కరించిన ఎస్ బిఐ మేనేజర్ ను అరెస్టు చేయాలని సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్ డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం అఖిల భారత కమిటీ పిలుపు మేరకు ఎస్బిఐ బ్యాంకు ముందు ధర్నా చేసి బ్యాంక్ మేనేజర్ కి వినతి పత్రం అంద జేయడం జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లడుతూ... సుప్రీం ఇచ్చిన గడువును ఎస్బిఐ ఉల్లంఘించడం సరికాదన్నారు. ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధ మని ప్రకటించి, మార్చి 6వ తేదీ కల్లా ఆ వివరాలను ఎన్నికల సంఘానికి అందజేయాలని సుప్రీం ఆదేశించిందన్నారు. తమకు జూన్ 30 వరకు గడువు కావాలంటూ సుప్రీం కోర్టుకు దరఖాస్తు చేయడం ఎంత మాత్రం సమర్థనీయం కాదన్నారు. 48 కోట్ల ఖాతాలు కలిగిన, ఉన్నత స్థాయిలో డిజిటలైజేషన్ జరిగిన, దేశంలోనే అతిపెద్ద బ్యాంక్ అయిన ఎస్బిఐ, రికార్డులు రాతపూర్వకంగా భద్రపరిచా మనే పేలవమైన సాకు చూపి గడువు పొడిగించమని కోరడం హాస్యాస్పదంగా ఉందని వ్యాఖ్యా నించారు. సార్వత్రిక ఎన్నికల్లోగా తాము సమాచారం అందించలేమని ఎస్బిఐ చెప్పడం చూస్తుంటే అధికారంలో వున్న ప్రభుత్వం పై ఎలాంటి విమర్శలు రాకుండా కాపాడేందుకు ఎస్బిఐ ఒక కవచంలా వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. బాండ్లు ఇచ్చిన వారికి, తీసుకున్న వారికి మధ్య క్విడ్ ప్రోకో భాగోతం నడిచిందని అన్నారు. విరాళాలు ఇచ్చిన వారికి ప్రభుత్వం చేసి పెట్టిన పనుల వివరాలు కూడా బయటకు రావాలని కోరారు. దేశంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ ను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజల పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు సలీమోద్దీన్, బక్కన్న, ముజాహెద్, మసి, నరేష్, తదితరులు ఉన్నారు..

## అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలి

**కొల్చారం ప్రజాజ్యోతి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం , ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకుంటారు కావున ఇది మహిళల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక మరియు రాజకీయ విజయాలను గుర్తించే ప్రపంచ దినోత్సవమని జడ్పీటీసీ మేఘమాల సంతోష్ అన్నారు.జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో పూర్స్ డెవలప్ మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల జెడ్పీటీసీ మేఘమాల సంతోష్ హాజరై మాట్లాడుతూ ఈ రోజు లింగ సమానత్వాన్ని వేగవంతం చేయడానికి చర్యకు పిలుపుని కూడా సూచిస్తుంది. ఇది మహిళలు సాధించిన విజయాలు మరియు పురోగతిని జరుపుకోవడమే కాకుండా, సమానత్వం కోసం జరుగుతున్న పోరాటాలను మరియు ప్రపంచవ్యాప్తంగా నిరంతర న్యాయవాద మరియు చర్య యొక్క అవసరాన్ని కూడా ఇది హైలైట్ చేస్తుందన్నారు.ప్రస్తుతం లింగ సమానత్వం కోసం జరుగుతున్న పోరాటంలో మానవ హక్కుల గురించి పట్టించుకునే ప్రతి ఒక్కరి సమిష్టి ప్రయత్నాలను హైలైట్ చేయడానికి ప్రపంచవ్యాప్తంగా అనేక సంఘటనలు జరుగుతాయన్నారు . గ్లోరియా స్టైనెమ్ సముచితంగా పేర్కొన్నట్లుగా, సమానత్వం కోసం మహిళల పోరాట కథ ఒక స్త్రీవాద లేదా ఏ ఒక్క సంస్థకు చెందినది కాదు, కానీ మానవ హక్కుల గురించి పట్టించుకునే వారందరి సమిష్టి అని పేర్కొన్నారు.మహిళలందరూ అన్నిరంగాల్లో ముందుండాలని, చదువుల్లో ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు సంతోష్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్ ,ఉపాధ్యాయు లు నాగభూషణం ఇతర ఉపాధ్యాయులు, పూర్స్ డెవలప్ మెంట్ సొ సైటీ ప్రతినిధి నాగమణి, సభ్యులు శేకర్, నాగరాజు, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.



# దుర్గమ్మ రుణం తీర్చుకుంటా

- యాదాద్రి తరహాలో ఏడుపాయలను అభివృద్ధి చేస్తాం
- వంద సత్రాలు నిర్మించి భక్తులకు వసతి కల్పిస్తాం
- ముత్తాయకోట శివపార్వతుల కళ్యాణంలో పాల్గొన్న మైనంపల్లి దంపతులు
- ఎన్నడు లేని విధంగా ఏడుపాయల జాతరను నిర్వహించాం
- అవినీతికి తావులేకుండా జాతర ఉత్సవాలను జరిపాం
- ఏడుపాయలపై డెవలప్ మెంట్ కమిటీని ఏర్పాటు చేస్తా
- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు వ్యాఖ్య



**ప్రతినిధి మెదక్ ప్రజాజ్యోతి :** యాదాద్రి తరహాలో ఏడుపాయల వనదుర్గభవాని దేవస్థానం ను అభివృద్ధి చేస్తానని, ఎన్నడు లేని విధంగా ఈ ఏడు ఏడుపాయల జాతర ఉత్సవాలు జరిగాయని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. సోమవారం మెదక్ నియోజక వర్గంలో మైనంపల్లి హన్మంతరావు సుడిగాలి పర్యటించారు. హావేళిఘణపురం మండలం కూచన్ పల్లి గ్రామంలోని శేరి మహేందర్ రెడ్డి తండ్రి ఇటీవల మరణించిన దృష్ట్యా వారి కుటుంభాని పరామర్శించారు. అనంతరం ముత్తాయికోటలోని శివాలయం దేవాలయంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో మైనంపల్లి హన్మంతరావు సతీమణి వాణి లు పాల్గొన్నారు. అనంతరం ఏడుపాయల దుర్గాభవాని మాతను మైనంపల్లి హన్మంతరావు కుటుంభ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడుపాయల అభివృద్ధిపై డెవలప్ మెంట్ కమిటీ ని ఏర్పాటు చేస్తానని ఆయన అన్నారు. రాజకీయంగా నాకొడుకును ఆశీర్వదించి ఎమ్మెల్యేగా తీర్చిదిద్దిన ఏడుపాయల అమ్మవారి రుణం తీర్చుకుంటానని అన్నారు. యాదాద్రి తరహాలో ఏడుపాయల దుర్గమ్మ దేవాలయాని సుందరీకరిస్తానని తెలిపారు. పక్కా షెడ్ ల నిర్మాణంతో పాటు యాత్రికులకు ఉండేలా వంద రూములతో వసతి సత్రాలను నిర్మింపజేస్తామని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల రాజేష్, న్యాయవాధి జీవన్ రావ్, బొజ్జ పవన్, హావేళిఘణపురం మండల నాయకులు శేరి మహేందర్ రెడ్డి, పరుశురాం, లక్కరి శ్రీనివాస్ లతో పాటు పాపన్నపేట మండల నాయకులు ప్రశాంత్ రెడ్డి, గోవింద్ నాయక్, ప్రభాకర్ రెడ్డి లతో పాటు చిన్నశంకరంపేట మండల నాయకులు గంగా నరేందర్, రాజిరెడ్డి, గోపాల్ రెడ్డి, సత్యనారాయణలతో పాటు ఏడుపాయల దేవస్థానం చైర్మెన్ బాలాగౌడ్ తోపాటు ఆలయ ఇ.ఓ మోహన్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## అర్హతను బట్టి సమస్యను పరిష్కరిస్తేనే నమ్మకం కలుగుతుంది

* పెండింగ్ దరఖాస్తుల పై నివేదిక ఇవ్వండి
* ప్రజావాణి లో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్



**మెదక్ ప్రతినిధి ప్రజాజ్యోతి : మార్చి11:** ప్రజావాణికి వచ్చే అర్జీలు ఎప్పటికప్పుడు వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.సోమవారం పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులపై అధికారులతో రివ్యూ నిర్వహించిన కలెక్టర్ జిల్లాలో ప్రజావాణిలో వివిధ సమస్యలపై 250 పెండింగ్ దరఖాస్తులు ఉన్నట్టు తెలిపారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ అలాగే హైదరాబాద్ లోని ప్రజాభవన్ లో నిర్వహించిన ప్రజావాణికి ఇప్పటిదాకా ఎన్ని పెండింగ్ ఉన్నాయి వాటికి సరైన కారణాలు తెలుపుతూ నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ప్రజావాణికి వచ్చిన వారు మళ్లీ పదే పదే రాకూడదని అర్హతను బట్టి వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో సమస్య పూర్వపరాలను వివరించాలన్నారు. అప్పుడే ప్రజావాణి పై ప్రజలకు ఒక నమ్మకం ఏర్పడుతుందని చెప్పారు. ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని పేర్కొన్నారు. ప్రజావాణికి మొత్తం100 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ శాఖ కు 35 డి ఆర్ డి ఓ-11 ఇతర శాఖలకు సంబంధించి 54 దరఖాస్తులు వచ్చాయని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రమేష్, రెవిన్యూ అదరపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈఓ ఎల్లయ్య, మైన్స్ జయ రాజ్, ఏడి అగ్రికల్చర్ గోవింద్, జిఎం ఇండస్ట్రీస్ కృష్ణమూర్తి ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస్ రావు,యువజన క్రీడల అధికారి నాగరాజు,సివిల్ సప్లై అధికారి బ్రహ్మారావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాత కక్షలతో షాపు ధ్వంసం చేశారు



* భార్య పిల్లల్ని చంపుతామని బెదిరిస్తున్నారు
* జిల్లా ఎస్పీ కి పిర్యాదు చేసిన భాదితుడు మహమ్మద్ రఫీ

**ప్రతినిధి మెదక్ ప్రజాజ్యోతి :** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి డా.బి.బాలస్వామి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలుసూచనలు చేయడం అయినది. ఈ కార్యక్రమంలో రామాయంపేట పట్టణానికి చెందిన మహమ్మద్ రఫీ రామాయంపేట పట్టణంలోని గాంధీ రోడ్ లో ముత్తూట్ ఫైనాన్స్ పక్కన చికెన్ సెంటర్ నడుపుకుంటూ జీవనాన్ని సాగిస్తున్నానని కానీ కొంతమంది పాత కక్షలతో నా యొక్క షాపు ధ్వంసం చేసి మొత్తం కూలగొట్టినారని నాకు ఇప్పుడు ఎలాంటి జీవనాధారం లేదని నేను ఇప్పుడు నా కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలని అంతేకాకుండా వాళ్లు మమ్మల్ని మానసికంగా హింసిస్తున్నారని నా ముందే నా భార్య పిల్లల్ని చంపుతానని బెదిరిస్తున్నారని వారి వల్ల ప్రాణహాని ఉన్నదని కావున వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయగా చట్టప్రకారం ఫిర్యాదికి తగిన న్యాయం చేయమని సంబంధిత అధికారులకు సూచనలు చేయటం జరిగింది. అలాగే శివంపేట మండలం భీమ్లా తాండకు చెందిన కేతావత్ శిరీష తనకు శివంపేట మండలం భీమ్లా తాండకు చెందిన సంతోష్ తో 2021లో వివాహం జరిగిందని మాకు ఒక బాబు ఉన్నాడని నాకు గత సంవత్సరం జూలై నెలలో ఆరోగ్యం బాగాలేక మా తల్లిదండ్రుల ఇంటికి వచ్చినానని ప్రస్తుతం నా ఆరోగ్యం బాగా అయినందున నా భర్తను మా ఇంటికి తీసుకెల్లమని అడిగితే నా భర్త నన్ను తీసుకు వెళ్లడం లేదని నా ఆరోగ్యం బాగాలేదని కారణంతో నాకు తెలియకుండా గత నెల 10వ తారీఖున శివంపేట కు చెందిన ఒక అమ్మాయిని వివాహం చేసుకున్నాడని తెలిసినదని నా భర్త కూడా మా ఇంటి వద్ద లేడని పెద్ద మనుషులతో పంచాయితీ పెట్టినా కూడా మాట వినడం లేదని కావున తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయగా చట్టప్రకారం ఫిర్యాదికి తగిన న్యాయం చేయమని శివంపేట ఎస్.ఐ కి సూచనలు చేయటం జరిగింది. ఈ రోజు జిల్లా నలుమూలల నుండి పలు ఫిర్యాది దారులు రావడం జరిగినది.

## పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

* జిల్లాలో 68 సెంటర్లలో పరీక్షలు
* మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు నిషేధం
* జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రతినిధి మెదక్ ప్రజాజ్యోతి :** మార్చి 11, పదో తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ గా నిర్వహించుటకు ఆయా శాఖల అధికారులు సమన్వయంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరం, పదో తరగతి పరీక్షల నిర్వహణపై రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు మార్చి 18 వ తేదీ నుంచి ఏప్రిల్ 2వ తేదీ దాకా నిర్వహించనున్నారని కలెక్టర్ తెలిపారు. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తారని వివరించారు. మొత్తం విద్యార్థులు 10,300 మంది హాజరు కానున్నారని వెల్లడించారు. జిల్లాలోని మొత్తం 68 సెంటర్ లలో పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు పరీక్ష సమయానికంటే గంట ముందే చేరుకోవాలని, మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు వెంట తీసుకురావద్దని సూచించారు.

**ఫ్లయింగ్ స్క్వాడ్ మూడు బృందాలు**

పనిచేస్తాయని చెప్పారు ప్రతి సెంటర్కు రెండు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు పరీక్ష కేంద్రాలను శుభ్రం చేయించాలని, తాగునీటి వసతి కల్పించాలని, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంచాలని సూచించారు. వైద్య సిబ్బంది వద్ద మాత్రలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా పెట్టుకోవాలని, పరీక్షలు నిర్వహించే రోజుల్లో ఆర్టీసీ వారు బస్‌లను సమయానుకూలంగా నడిపించాలని, విద్యుత్ అధికారులు విద్యుత్ కోతలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. పరీక్ష పత్రాలు పోలీస్ బందోబస్తు మధ్య తరలించాలని, చీఫ్ సూపరింటెండెంట్ గదిలో సీసీ కెమెరాలు ఉండాలని కలెక్టర్ తెలిపారు. పటిష్ట పర్యవేక్షణ నడుమ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాదచారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే



**ఝరాసంగం, మార్చ్ 11( ప్రజా జ్యోతి న్యూస్ )** వేసవి కాలంలో పాదచారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఎంతో ఉపయోగ పడతాయి జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొల్లూరు చౌరస్తా లో బి అర్ ఎస్ యువ నాయకులు శివరాజ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలి వేంద్రంను ప్రారంభించ డానికి విచ్చేసిన ఎమ్మెల్యే పాల్గొని చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా చలివేంద్రం నిర్వా హకులు శివరాజ్ ను అభినందించారు .ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మాజీ అధ్యక్షులు రాచయ్య స్వామి, ఎంపిటిసి లు విజయేందర్ రెడ్డి సంతోష్ పాటిల్, లక్ష్మి రాజ్ కుమార్, మాజీ సర్పంచ్ పోరం అధ్యక్షులు జగదీష్ పాటిల్,కె ఎం ఆర్ యువసేన కన్వీనర్ పార్టీ నాయకులు చింతల గట్టు శివరాజ్, సీనియర్ జర్నలిస్ట్ రాయికోటి నర్సింలు, మానవ హక్కుల అధ్యక్షుడు రమేష్, సోషల్ మీడియా టౌన్ అధ్యక్షులు ఏజాజ్ బాబా ఇంచార్జి దిగంబర్, సోహెల్, జాన్ శ్రీకాంత్, బాలరాజ్, కొల్లూరు పార్టీ అధ్యక్షుడు నర్సింలు, వార్డు సభ్యులు వై నగేష్, ఎం విష్ణు, కొల్లూరు గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, పార్టీ నాయకులు రాజేందర్, సి రాజ్ కుమార్, టి యాదుల్, సి డేవిడ్ ,బి రమేష్, సి ప్రకాష్, సి విజయ్ కుమార్, సి ఐసాక్, సి రాజు,సి విజేయ్, బి సురేష్ యం రమేష్, సి ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వచ్చింది... కరువు తెచ్చింది



* కాంగ్రెస్ పాలనలో నీళ్ళ కష్టాలు, కరెంట్ కష్టాలు ప్రారంభం అయ్యాయి.
* మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో సిద్దిపేట నియోజకవర్గ ముఖ్యనాయకులతో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఈ సందర్భంగా హరీష్ రావు గారు మాట్లాడుతు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కావాలి అంటే బిఆర్ ఎస్ ఎంపీ లు గెలవాలి అన్నారు. కాంగ్రెస్ ఉద్దెర హామీలు ఇచ్చింది కానీ నగదు హామీలు. గ్యారెంటీ లు పత్తాలేవు. రైతు బందు, రైతు ఋణమాఫీ, వరి పంటకు బోనస్ ఇవ్వన్నీ ఉట్టి మాటలు ఉద్దెర మాటలు. అన్నారు ఆరోగ్య లక్ష్మి కింద 10 లక్షల పథకం అమలు చేస్తే రాష్ట్రం లో ఏ ఒక్కరికి అయిన 10 లక్షలు ఇచ్చారా. మహిళల 2500 ఇస్తా అన్న మాట ఏమైంది... ఇచ్చారా. అని ముసలోళ్ళకి డిసెంబర్ నెల నుండి 4వేల పెన్షన్ ఇస్తా అన్నారు 4 నెలలు అయింది కానీ ఇప్పటి కి అమలు కాలేదన్నారు కాంగ్రెస్ వచ్చింది... కరువు తెచ్చిందన్నారు. ఊర్లలో బోరు బండ్లు వచ్చాయి. నీటి కష్టాలు తెచ్చింది కాంగ్రెస్ పార్టీ. అన్నారు కాంగ్రెస్ పాలనలో నీళ్ళ కష్టాలు, కరెంట్ కష్టాలు ప్రారంభం అయ్యాయి.అన్నారు రైతుల విషయం లో కెసిఆర్ కున్న ప్రేమ కాంగ్రెస్ పార్టీ కి లేదు అన్నారు కెసిఆర్ కి రైతులు, విద్యుత్ విషయం లో మొదటి ప్రాధాన్యత కాంగ్రెస్ ది చివరి ప్రాధాన్యత. అన్నారు రైతుల విషయంలో లీస్ట్ ప్రాధాన్యం ఇస్తున్నారు.అని సగం మందికి రైతు బంధు ఇవ్వలేదు. రుణమాఫీ మాట తప్పారు.అన్నారు రైతు బంధు, 24 కరెంట్, పంటకు బోనస్ మోసం.కేసీఆర్ రైతు, వ్యవసాయం విద్యుత్ అంటే కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాల పట్ల అంతటా చర్చ మొదలైంది.అని ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచినా ఢిల్లీలో కాంగ్రెస్ వచ్చేది లేదు. ఓడినా ఎలాంటి నష్టం లేదు. అన్నారు. రైతు బంధు, పంటకు బోనస్, రుణమాఫీ ,కరెంట్ ఇవ్వకున్నా ఓటు వేస్తే కాంగ్రెస్ ఇక హామీలు నెరవేర్చదు.అన్నారు. దేశంలో ప్రధాన ప్రతిపక్ష హోదా కూడా కాంగ్రెస్ పార్టీకి రాదు. బీజేపీ తెలంగాణ కు చేసింది ఎం ఉంది.అన్నారు.ఒక్క ప్రాజెక్ట్ కు జాతీయ హోదా ఇవ్వలేదన్నారు .తెలంగాణ కు ఒక్క నవోదయ స్కూల్ ఇవ్వలేదు.అని దేశం లో 157 మెడికల్ కాలేజ్ లు మంజూరు చేస్తే తెలంగాణ కు ఒక్క మెడికల్ కాలేజ్ ఇవ్వలేదన్నారు. రైతుల విషయం లో కెసిఆర్ కి ఉన్న ప్రేమ కాంగ్రెస్ కి ఎప్పటికి ఉండదు.అన్నారు ఋణమాఫీ ఇస్తా అన్నారు ఏగొట్టారు..రైతు బందు ఇస్తా అన్నారు ఏగొట్టారు.24 గంటల కరెంట్ కి రాం రాం..16 గంటల కరెంట్ కూడా సరిగా రావడం లేదు కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఆటే పోయింది.. ఇలా ప్రతి విషయం ప్రజల్లో చర్చ పెట్టాలి. అన్నారు ఎంపీ ఎన్నికల్లో సిద్దిపేట మెజారిటీ లో అగ్రస్థానం లో నిలవాలి. అన్నారు. సిద్దిపేట అంటే ప్రత్యేకత ఉంది... అభివృద్ధి అన్న మెజారిటీ అన్న సిద్దిపేట వైపు చూస్తారు.అని పులివెందుల, కుప్పం, సిద్దిపేట అనేది ప్రత్యేకత సాధించుకున్నమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ ,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్ రావు శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసంలో నిర్వహించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని పేర్కొన్నారు.పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదర సోదరీమణులంతా నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలతో నిష్టగా అల్లాను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని అన్నారు. అల్లా రక్షణ, కరుణ పొందాలనే లక్ష్యంతో రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తు ప్రతి ఒక్కరూ ఉన్నదానిలో ఎంతోకొంత దానధర్మాలు చేస్తారని అన్నారు. సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకోవడం ఎంత సంతోషంగా ఉంటుంది అని అన్నారు.

## బస్సు రాకడ కొరకు ఎదురుచూస్తున్న దుర్గం చెరువు గ్రామస్తులు

మోమిన్ పేట్ ఫిబ్రవరి 11. (ప్రజా జ్యోతి)
గ్రామస్తులుతెలంగాణ ఆర్టీసీ డిపో మేనేజర్ దుర్గం చెరువు గ్రామస్తుల విజ్ఞప్తి గ్రామస్తులు కోరుతున్నారు సదాశివపేట్ రూట్ నుండి ఉదయాన్నే ఫస్ట్ బస్సు దుర్గం చెరువు గ్రామానికి 5:30 నిమిషాలకు దుర్గం చెరువు గ్రామానికి వచ్చి పోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు. సమయంలో సదాస్పెట్ వికారాబాద్ వెళ్లే ప్రజలు. ఈ బస్సు 5:30 మా ఊరికి ఈ సమయంన



అందుబాటులో ఉంటే దుర్గం చెరువు నుండి వికారాబాద్ . సదాశివపేట్ వెళ్లే ప్రజలకు అనుకూలంగా ఉంటదని దుర్గం చెరువు గ్రామస్తులు చెప్పడం జరిగింది దుర్గం చెరువు గ్రామం నుండి. హైదరాబాద్ పూల వచ్చిందావ్యపారం నిమిత్తం బయలుదేరుతారని చెప్పడం జరిగింది ఆ సమయానికి మా గ్రామానికి. బస్ పంపితే వేలు కవితలని చెప్పడం జరిగింది మాకెంతో మేలు కలుగుతారని చెప్పడం జరిగింది.

## మంచి సాంకేతిక పరిజ్ఞానం సాధించాలి

### షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
### మంచి మొబైల్ కావాలా.. అయితే "అడ్డా"కు రావాల్సిందే అంటున్న ఎమ్మెల్యే"వీర్లపల్లి శంకర్"
### మొబైల్ అడ్డాను ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి
### ప్రారంభోత్సవానికి హాజరైన జడ్పిటిసిలు వెంకట్రాంరెడ్డి విశాల, పుర ప్రముఖులు

కొత్తూరు మార్చి 11 (ప్రజా జ్యోతి)
మంచి సాంకేతిక విలువలతో కూడిన పరిజ్ఞానం అందరికీ అందుబాటులో ఉండాలని నూతన పద్ధతులను అనుసరించి సాంకేతిక విప్లవం సమాజంలో ఊపందుకుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం పట్టణంలో ఓల్డ్ హైవేలో నూతన "మొబైల్ అడ్డా" షోరూమ్ ను లాంఛనంగా ప్రారంభించారు. మొబైల్ అడ్డా యజమానులు నవీన్ భార్గవ్ కుమార్ రెడ్డిల





ఆహ్వానంతో షోరూంను ఎమ్మెల్యే శంకర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి సీనియర్ నేత శ్యాంసుందర్ రెడ్డి జెడ్పిటిసిలు విశాల శ్రావణ్ రెడ్డి, పి వెంకటరామిరెడ్డి, కాంగ్రెస్ నేతలు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ చింది తిరుపతి రెడ్డి రఘు, పట్టణ ప్రముఖులు బండారు రమేష్, మాజీ సర్పంచ్ అనంతపద్మనాభ రెడ్డి, బిజెపి నాయకులు వెంకటేశ్వర రెడ్డి, ఆర్ఎస్ఎస్ నాయకులు నాగిల్ల ప్రభాకర్, సీనియర్ జర్నలిస్ట్ కెపి, మాణిక్ ప్రభు, రాఘవేందర్ గౌడ్, శరాపు రమేశ్, లక్కాకుల రమేష్ కుమార్, అరుణ్ కుమార్, శ్రావణ్, నరసింహారెడ్డి, నరేందర్, ప్రముఖ సామాజికవేత్త వంగూరి గంగిరెడ్డి, కౌన్సిలర్ ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షోరూం ప్రారంభోత్సవం అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ యువత వ్యాపార రంగంలో అగ్రగామిగా రాణించాలని ప్రజల అవసరాలకు అనుగుణంగా మంచి సాంకేతిక విప్లవంతో కూడిన పరిజ్ఞానాన్ని సొంతం చేసుకోవాలని అన్నారు. మంచి సెల్ఫోన్లు హెూమ్ థియేటర్లు ప్రజలకు అందుబాటులో పెట్టడం అభినందనీయమని నాణ్యమైన ధరకు వారికి అందించాలని ఎమ్మెల్యే శంకర్ సూచించారు. యువత స్వయం ఉపాధి దిశగా రాణించాలని అన్నారు. ఈ సందర్భంగా షాపు యజమానులు నవీన్, భార్గవ్ కుమార్ రెడ్డి ఆహ్వానితులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జగదీష్, మాధవరెడ్డి, లీలా మనోహర్ రెడ్డి, ప్రజా సంఘం నాయకులు జాంగారి రవి, పవన్ చౌహన్, ఈశ్వర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు..!

నందిగామ, మార్చి 11 (ప్రజాజ్యోతి):
నందిగామ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ ఆధ్వర్యంలో షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి



శంకర్ సమక్షంలో బిఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు ఎర్రగారి రమేష్, జంగారి రాములు, కృష్ణ, శ్రీను, రఘు, శివ, శ్రీకాంత్, ప్రవీణ్, కృష్ణ. ఈ కార్యక్రమంలో రాంరెడ్డి, కొమ్ము కృష్ణ, కుమార్ గౌడ్, వెంకట్ రెడ్డి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## జిపీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి

– ప్రతి కార్మికుడికి ఉద్యోగ భద్రత కల్పించాలి
– తాండూర్ ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పించిన సిఐటియు

తాండూర్ మార్చ్ 11వ ప్రజాజ్యోతి:
గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు చెల్లించవలసిన 7 నెలల పెండింగ్ వేతనాలు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని



తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని కలిసిన సిఐటియు, పంచాయతీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. సోమవారం రోజు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ పిలుపు మేరకు సిఐటియు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్(ప్రజా భవన్) కార్యాలయం ముందు గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులకు గత ఏడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిదంగా మల్టీపర్పస్ వర్కర్స్ విధానంతో ఉద్యోగ భద్రత కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన రూ 9వేల 500 వేతనాలు ప్రతి కార్మికుడికి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 51ని సవరించాలని మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని వెంటనే రద్దు చేసి,కారోబార్, బిల్ కలెక్టర్ లకు పంచాయతీ సహాయ కార్యదర్శులు గా నియమించాలన్నారు. అదేవిదంగా పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న కార్మికులందరికీ కూడా పర్మినెంట్ చేసి జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని కోరారు. కార్మికులకు ఐదు లక్షల వ్యక్తిగత ఇన్సూరెన్స్ అమలు కోసం విధివిధానాలను ఖరారు చేయాలన్నారు. కార్మికులకు పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలన్నారు. మృతి చెందిన కార్మికుల దహన సంస్కరణల కోసం రూ 20 వేల రూపాయల ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ప్రతి నిధులు వివిధ మండలాలకు చెందిన కార్మిక సంఘం అధ్యక్షులు జిలాని, అంబరప్ప, నర్సింలు, వెంకటమ్మ,శాంతమ్మ, శ్యామప్ప, లక్ష్మి,లచ్చప్ప, రాములు,అంజిలప్ప, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు స్వయం శక్తితో ఆర్థికంగా ఎదగాలి

– బిజెపి నాయకుడు, చేవెళ్ల మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, మార్చి11( ప్రజా జ్యోతి):
మహిళలు ఆర్థికంగా స్వయం శక్తితో ఎదగాలని బిజెపి నాయకుడు, చేవెళ్ల మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ఆర్.రుద్రమదేవి సంస్థ ఆధ్వర్యంలో సోమవారం వికారాబాద్ అదేవిధంగా ఉద్యోగ సాధనలో కూడా ముందుండాలని సూచించారు. తమకంటూ ఒక గోల్ ను నిర్దేశించుకొని లక్ష్యాన్ని చేరే వరకు పట్టు వదలరాదని వారు స్పష్టం చేశారు. మున్సిపల్ కౌన్సిలర్ శ్రీదేవి మాట్లాడుతూ, మహిళలు ప్రతి రంగంలో





జిల్లా కేంద్రంలోని సత్యభారతి ఫంక్షన్ హాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, మహిళలు తమ కుటుంబం పోషణకు తనకు నచ్చిన ఏదో ఒక వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. తమ భర్తల సంపాదనపై భారమేసి బతుకు బండిని లాగకూడదని హితవు పలికారు. భర్త సంపాదనకు ఏమాత్రం తీసిపోకుండా భార్య కూడా సంపాదించాలని ఆయన సూచించారు. ఆర్.రుద్రమ దేవి సంస్థ వ్యవస్థాపకురాలు కరాటే స్వాతి, వికారాబాద్ ఎస్ఐ అనితలు మాట్లాడుతూ, ఆడ పిల్లలు చదువుల్లో రాణిస్తున్నారని, రాణించేందుకు కృషి చేయాలని తెలిపారు. మహిళలు తమ కాళ్ళపై తాను నిలబడాలంటే ఏదో ఒక వృత్తి నైపుణ్యాన్ని సాధించాల్సి ఉంటుందన్నారు. మహిళలు ఇంటి పనులకే పరిమితం కాకుండా ఖాళీ సమయాల్లో తనకు నచ్చిన ఆర్థిక లబ్ది చేకూరే పనిని చేపట్టిలని కోరారు. సమాజంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని, గౌరవాన్ని పొందాలంటే విధిగా ఆర్థికంగా ఎదగాల్సిన ఆవశ్యకత ఉందని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మా శారద వ్యవస్థాపకుడు డాక్టర్ రాజశేఖర్, నారాయణపేట బిజెపి ప్రభారీ సదానంద రెడ్డి, తెలుగు సినిమా యాక్టర్లు ఝాన్సీ, లావణ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లింగ వివక్షత లేని సమ సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

– మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది సమాజాన్ని ముందుకు నడపాలి
– జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, మార్చి 11(ప్రజా జ్యోతి):
మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెంది సమాజాన్ని ముందుకు నడిపించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశము హాలు నందు మహిళా శిశు సంక్షేమ శాఖ అద్వర్యం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి మహిళా సాదికారత కోసం కృషి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీలు, ఆశ వర్కర్లు, ఇతర ఉద్యోగులు మహిళా నవ సమాజ నిర్మాణానికి కృషి చేయాలనిఅన్నారు.
ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా మహిళ శిశు సంక్షేమ అధికారిణి జ్యోతి పద్మ మాట్లాడుతూ లింగ వివక్షత లేకుండా ఆడపిల్లలను మగ పిల్లాడిని సమానంగా చూడాలని ఇద్దరికి సమాన అవకాశాలు కల్పించాల్సిన అవశ్యతక ఉందన్నారు.





దినోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళ లు పెట్టుబడి పెట్టండి పురోగతిని వేగవంతం చేయండి అనే థీమ్ తో ముందుకు వెళ్లడం జరుగుతుందని, మహిళలు విద్యతోనే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, లింగ వివక్షత పూర్తి స్థాయిలో రూపుమాపాలని అన్నారు. ఈ సందర్భంగా లింగ వివక్షత లేని సమాజం కోసం ప్రతి ఒక్కరు సంసిద్ధం కావాలన్నారు. ఇంటి నుండే మార్పు ప్రారంభం కావాలన్నారు. మగపిల్లలు, ఆడపిల్లని వేరువేరుగా చూడకుండా ఇద్దరిని సమానంగా చూడాలన్నారు. ముఖ్యంగా పిల్లల్లో మార్పు తీసుకురావాలన్నారు. సమాజంలో పూర్తి స్థాయిలో లింగ వివక్షత రూపు మాపాలని , అప్పుడే నవ సమాజానికి నాంది పలుకుతుందన్నారు. మహిళలు తలచుకుంటే ఏదైనా అవలీలగా చేయగలరని అన్ని రంగాలలో రాణిస్తూ ముందుకు దూసుకు వెళ్లగలరని ఈ సందర్భంగా మహిళలను అభినందించారు. సమాజం లో అన్ని రంగాల్లో మహిళలు తమ నైపుణ్యాన్ని, పనితనాన్ని నిరూపించుకున్నారని, మహిళలు అన్ని రంగాలలో ముందుకు వెళ్ళినప్పుడే సమాజం ఇంకా అభివృద్ధి చెందుతున్న అని అన్నారు. బాల్యవివాహాలు అరికట్టాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు తల్లిదండ్రులను ఒప్పించి బాల్య వివాహాలు చేయకుండా అవగాహన కల్పించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందజేస్తే వారికి పుట్టే బిడ్డ ఆరోగ్యకరంగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఆడపిల్లల చదువుపట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ తీసుకోవాలని, ప్రతి ఇంటిలో తల్లిదండ్రులు ఆడ మగ తేడా లేకుండా ఇద్దరిని ఒకేలా చూడాలని అన్నారు. ఒక కుటుంబంలో మహిళ అక్షరాస్యురాలు అయితే ఆ కుటుంబం బాగుపడుతుందని ,ప్రతి కుటుంబం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళా సంరక్షణ, ఆరోగ్య పాత్ర పోషించాలని,ఆడపిల్ల కు వివక్షత లేకుండా ఉన్నత విద్యనూ అందించి వారి కాళ్ళ మీద వారు నిలబడేలా వారిని ప్రోత్సహించాలని అన్నారు. మహిళలు మహిళా మహిళలపై ఆరాచకాలు జరగకుండా ఎలా నిరోదించవచ్చు మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు కార్యక్రమాలు గురించి అవగాహన కల్పించాలని సూచించారు. మహిళలు విద్య, వైద్యం, వ్యాపార ఇతర అన్ని రంగాలలో అన్నింటా ముందుండి ఉన్నతంగా రాణించాలన్నారు. అమ్మాయిలు తాము ఎంచుకున్న రంగంలో రాణిచేలా తల్లి దండ్రులు ప్రోత్సహించాలన్నారు. బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ వెంకటేశం మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే కుటుంబం మరియు సమాజం బాగుపడుతుందని మహిళా ఉద్యోగులు పనిచేస్తున్న చోట మహిళలపై ఎలాంటి సంఘటనలు జరగకుండా కమిటీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న మహిళ అధికారులను, సిబ్బందిని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోసన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారిణి జ్యోతి పద్మ ,బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ వెంకటేశం, సభ్యులు ధనసిరి ప్రకాష్, సంగమేశ్వర్, మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ సుధారాణి, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ మల్లేశం,మోప్మా, పిడి రవికుమార్, గ్రౌండ్ వాటర్ అధికారిని దీపా రెడ్డి, సివిల్ సప్లై ఆఫీసర్ సుగుణ, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఉపేందర్, జిల్లా ఫారెస్ట్ అధికారి జ్ఞానేశ్వర్, డి పి ఆర్ ఓ చెనమ్మ ,ఇరిగేషన్ డిపార్ట్మెంట్ మాధవి, డివైఎస్ఓ హనుమంతరావు, అగ్రికల్చర్ ఆఫీసర్ గోపాల్, ఎల్ డి ఎం రాంబాబు , ,సిడిపిఓలు ప్రియదర్శిని, వెంకటేశ్వరమ్మ, కాంతారావు, విజయలక్ష్మి అంగన్వాడీ ఉద్యోగులు ఇతర మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శివ పార్వతుల కళ్యాణం..!

నందిగామ, మార్చి 11 (ప్రజాజ్యోతి):
నందిగామ మండల కేంద్రంలో వెంకమ్మగూడ గ్రామంలో శివపార్వతుల కళ్యాణ మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి,మాజీ జడ్పీటీసి శ్యామ్ సుంధర్ రెడ్డి, నందిగామ ఎంపీపీ ప్రియాంక శివ శంకర్ గౌడ్. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వచనాలు అందించారు. స్వామివారి కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ప్రజలందరూ పాడి పంటలతో సుఖ సంతోషాలతో జీవించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ గెలుపుకు బలం ఉంది

### మహబూబ్ నగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎన్. నవీన్ కుమార్ రెడ్డి
### అధికారంతో కాంగ్రెస్ ప్రలోభాలకు గురి చేస్తుంది..
### ప్రజా గొంతుకను శాసనమండలికి పంపించండి
### నామినేషన్ దాఖలు చేసిన బిఆర్ఎస్ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి

కొత్తూరు మార్చి 11 (ప్రజా జ్యోతి)
మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి సుమారు 900 ఓట్లు ఉన్నాయి.. మేము చాలా బలంగా ఉన్నాం.. ఖచ్చితంగా బీఆర్ఎస్ గెలుపు తథ్యం అంటూ స్థానిక సంస్థల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నాగర్ కుంట నవీన్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి తన నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో తాను కొత్తూరు జెడ్పిటిసిగా సేవలు గతంలో అందించానని గుర్తు చేశారు. 2006లో రాజకీయ అరంగ్రేటం చేసిన తాను ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు జెడ్పి వైస్ చైర్మన్ గా కూడా బాధ్యతలు నిర్వహించానని గుర్తు చేశారు. బిఆర్ఎస్ నాయకత్వం తనపై ఎంతో విశ్వాసంతో అధినేత కేసిఆర్, కేటీఆర్, హరీష్ రావు తదితరులు తనపై ఎంతో



నమ్మకంతో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా తన పేరు ఎంపిక చేశారని, వారి ఆశయానికి అనుగుణంగా ఈ ఎన్నికల్లో గెలుపొందేందుకు పూర్తి కసరత్తు చేస్తానని అన్నారు. జిల్లాలో టిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా భారీగా ఓట్లు ఉన్నాయని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అంతేకాకుండా తెలంగాణ వాదం ఎప్పటికి బలంగానే ఉంటుందన్నారు. అయితే కాంగ్రెస్ అధికార దర్పణంతో డబ్బుల మధంతో ఓటర్లను కొనుగోలు చేసేందుకు చూస్తున్నారని అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి ఆరోపించారు. జిల్లాలో జెడ్పిటిసిలు ఎంపీపీలు ఎంపీటీసీలు కౌన్సిలర్లు తమ పార్టీకి మద్దతు తెలిపి ఎన్నికల్లో ప్రజా గొంతుకను శాసనమండలికి పంపించాలని విజ్ఞప్తి చేశారు. 420 హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసి హామీలన్నీ 100 రోజుల్లో ఇప్పటికే గాలికి వదిలేసిందని నవీన్ రెడ్డి ఆరోపించారు. ఒక రైతు బిడ్డగా రాజకీయాల్లో తాను వచ్చానని ఎక్కువ ఓటింగ్ పరంగా తమ పార్టీకే బలం ఉందని ప్రజా ప్రతినిధులు విజ్ఞతతో తనకు ఓటు వేసి గెలిపించాలని ప్రజా గొంతుకను కాపాడుకోవాలని నవీన్ రెడ్డి అభ్యర్థించారు. ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు అన్ని వర్గాల నాయకుల సహాయ సహకారాలు తనకు పుష్కలంగా ఉంటాయని గెలుపు పై ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, జెడ్పి వైస్ చైర్మన్ ఈటా గణేష్, మున్సిపల్ చైర్మన్ నరేందర్, కిషోంపేట ఎంపీపీ రవీందర్ యాదవ్, మామిడిపల్లి ఎంపీటీసీ మాధవి రవీందర్, షాద్ నగర్ కౌన్సిలర్ వెంకటరామిరెడ్డి, జిల్లాలోని మాజీ ఎమ్మెల్యేలు, జెడ్పిటిసిలు, ఎంపీపీలు, కౌన్సిలర్లు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## బీజేపీ దృష్టి ఎప్పుడూ దేశాభివృద్ధిపైనే

చేవెళ్ళ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి

శేరిలింగంపల్లి,మార్చి11(ప్రజాజ్యోతి):
భారతీయ జనతా పార్టీ దృష్టి ఎప్పుడూ దేశాభివృద్ధిపైనే ఉంటుందని చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి తెలిపారు. చేవెళ్లలోని శంకర్పల్లి లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ వాసుదేవ్ కన్నా



ఆధ్వర్యంలో రెండు వందల మంది కార్యకర్తలు, సర్పంచ్ ఇంద్ర, లక్ష్మణ్ ఆధ్వర్యంలో వంద మంది కార్యకర్తలు కొండా విశ్వేశ్వర రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విపక్షాల దృష్టి కేవలం ఎన్నికలపైనే ఉంటుందన్నారు.ఈ దేశంలో ఒక విజన్తో పని చేసేది ఒక్క భారతీయ జనతా పార్టీ మాత్రమేనన్నారు. ప్రజాస్వామ్యంలో మార్పులు సహజమన్నారు.ప్రజలు మెచ్చిన ప్రభుత్వం వస్తే.. మళ్ళీ మళ్ళీ అదే ప్రభుత్వం వస్తుందన్నారు.దేశ,విదేశాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేరు మార్మోగుతుందన్నారు. అంతర్జాతీయంగా ఒక సర్వేలో గొప్ప ప్రధానమంత్రి ఎవరని అడిగితే 63 శాతం మంది నరేంద్ర మోడీ పేరు చెప్పారన్నారు. అమెరికా, బ్రిటన్, జపాన్, జర్మనీ దేశాధినేతలను కాదని, మోడీనే గొప్ప ప్రధానిగా పేర్కొన్నారన్నారు. భారతదేశం 2047 నాటికి ప్రపంచంలోనే నెంబర్ వన్ దేశంగా ఎదుగుతుందన్నారు.తెలంగాణను ధనిక రాష్ట్రమని చెప్పి ధనమంతా కాళేశ్వరంలో కుమ్మరించారని బీఆర్ఎస్ నేతలను దుయ్యబట్టారు. దీంతో కల్వకుంట్ల కుటుంబ సభ్యులు ధనవంతులయ్యారని తెలిపారు.ఉచిత బియ్యం ఇస్తుంది,వరికి మద్దతు ధర ఇస్తుంది, సబ్సిడీపై యూరియా ఇస్తుంది మోడీయేనన్నారు. తెలంగాణకు అన్ని విధాల సహాపడేది భారతీయ జనతా పార్టీయేనని చెప్పారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం,విశ్వారెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు గాయత్రి, రాజకుమార్, రాజాచంద్ర,రాజేంద్రసింగ్, రమేష్, సర్పంచ్ ఇంద్ర, లక్ష్మణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు ప్రహరీ గోడ నిర్మించాలని వినతి

● పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు అంగిడి కుమార్



**జమ్మికుంట, మార్చి11( ప్రజా జ్యోతి):** జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల మైదానం కి పూర్తికాని ప్రహరీ గోడను పూర్తి చేయాలని పిడిఎస్యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ ప్రిన్సిపాల్ కి సోమవారం వినతి పత్రం అందజేశారు.. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి ప్రహరీ గోడ లేకపోవడంతో కొంత మంది అసాంఘిక కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లుగా తెలిపారు.. బయట వ్యక్తులు లోపలికి రావడం ద్వారా అనేక రకాల సమస్యలు విద్యార్థులు ఎదుర్కొంటున్నారని అన్నారు..వెంటనే ప్రహరీ గోడ నిర్మించి డిగ్రీ పీజీ కళాశాల విద్యార్థులు కు భద్రత కల్పించాలని ప్రిన్సిపాల్ కి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.. సకాలంలో ప్రహరీ గోడ నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సకాలంలో గోడ నిర్మించని యెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతాం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో ఓజ్జా శ్రీకాంత్, జక్కుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు..

## నిరుపయోగంగా కాళేశ్వరం ప్రాజెక్టు నిధులు నీళ్లపాలేనా?

కాళీశ్వరానికి హాలిడేస్!



**మంథని, మార్చి 11 (ప్రజా జ్యోతి)** మేడిగడ్డ,అన్నారం, సుందిళ్ల ఈ మూడింటి పనుల్లోనూ అవకతవకలు, నాణ్యతా లేమి చోటు చేసుకున్నాయి. ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టుకు హాలిడేస్!తెలంగాణలోని గత కేసీఆర్ ప్రభుత్వం మిషన్ భగీరథ పేరుతో ఎంతో అట్టహాసంగా, వేలాది కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు పనుల్లో పలు అవకతవకలు, నాణ్యతా లోపాలు బయటపడ్డ సంగతి తెలిసిందే. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో పనులు నాసిరకంగా ఉండటంతో వాటిలో పిల్లర్లు కుంగిపోవడం, బ్యారేజీకి నెర్రెలు ఇవ్వడం, పగుళ్లు రావడం జరిగాయి. కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్లు నింపాలంటే ముందు దీనికి ఎగువన నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో నీటిని నింపాల్సి ఉంటుంది. అయితే ఈ మూడింటి పనుల్లోనూ అవకతవకలు, నాణ్యతా లేమి చోటు చేసుకున్నాయి. దీంతో వీటిలో నీటిని నిల్వ చేయడం సాధ్యం కాదని తేలిపోయింది. ఈ నేపథ్యంలో మరమ్మతులు చేసే వరకు కాళేశ్వరం ప్రాజెక్టులో నీటిని నిల్వ చేయడం సాధ్యం కాదని అంటున్నారు. మేడిగడ్డ బ్యారేజీలో కుంగిపోయిన పిల్లర్లు, నెర్రెలిచ్చిన గోడలకు మరమ్మతులు చేయాలంటే నాలుగు నెలల తర్వాతే సాధ్యమంటున్నారు. అన్నారం, సుందిళ్ల పరిస్థితి కూడా ఇదేనని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఆ బ్యారేజీల్లో నిల్వ చేసిన నీటిని వదిలేసి వాటిని ఖాళీ చేస్తున్నారు. నీటి నిల్వ అలాగే ఉండే బ్యారేజీ గోడలపై ఒత్తిడి పెరిగి.. ఏ క్షణమైనా అవి మరింత ప్రమాదకర స్థాయికి చేరొచ్చని ఉన్నతాధికారులు, ఇంజనీరింగ్ నిపుణులు ప్రభుత్వానికి సూచించినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో నిల్వ ఉన్న నీటిని వదిలేసి బయటకు పంపుతున్నారు. ఈ బ్యారేజీల గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ బ్యారేజీల డిజైన్లు, నిర్మాణాన్ని పరీక్షించేందుకు కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) మాజీ చైర్మన్ జె.చంద్రశేఖర్ అయ్యర్ ఆధ్వర్యంలో ఆరుగురితో నిపుణుల కమిటీని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్డీఎస్ఏ) ఏర్పాటు చేసింది. ఈ మేరకు ఎన్డీఎస్ఏ విధాన, పరిశోధన విభాగం డిప్యూటీ డైరెక్టర్ అమిత్ మిత్తల్ ఉత్తర్వులు ఇచ్చారు. నిపుణుల కమిటీ మూడు బ్యారేజీల్లో ఏర్పడిన సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాలు సూచించడంతోపాటు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు తిరిగి జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిఫారసు చేయాల్సి ఉంటుంది. ఇందుకు నాలుగు నెలల గడువు విధించారు. నిపుణుల కమిటీ బ్యారేజీలను పరిశీలించి నివేదిక సమర్పించాకే మరమ్మతులు, పునరుద్ధరణ పనులు చేపట్టడానికి ఆస్కారముందని ఇప్పటికే నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పలుమార్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో వచ్చే నాలుగు నెలలపాటు కాళేశ్వరం ప్రాజెక్టుకు హాలిడే ప్రకటించినట్లేనని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో నిపుణుల కమిటీ సిఫారసుల మేరకు జూలై తొలి వారం తర్వాతే బ్యారేజీల పునరుద్ధరణ పనులు చేపట్టే అవకాశం ఉందని విశ్వసనీయ సమాచారం. మరమ్మతులు చేపట్టాలంటే నిపుణుల కమిటీ సిఫారసులు, సూచనల కోసం వేచిచూడక తప్పని పరిస్థితి ఉందని ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 6న నిపుణుల కమిటీ బ్యారేజీల పరిశీలనకు రానుందని తెలుస్తోంది. కాగా గతేడాది అక్టోబర్ 21న మేడిగడ్డ బ్యారేజీలోని ఏడో బ్లాక్ కుంగిపోయిన విషయం తెలిసిందే. ఆ తర్వాత వరుసగా రెండుసార్లు అన్నారం బ్యారేజీకి బుంగలు ఏర్పడి భారీగా నీళ్లు లీక్ అయ్యాయి. ప్రణాళిక, డిజైన్లు, నిర్మాణం, నాణ్యత, పర్యవేక్షణ, నిర్వహణ లోపాలతోనే మేడిగడ్డ బ్యారేజీ కుంగిందని గతంలో ఎన్డీఎస్ఏ ఏర్పాటు చేసిన మరో నిపుణుల కమిటీ తేల్చిచెప్పిన సంగతి తెలిసిందే.

## టీకాలతో వ్యాధుల నుంచి రక్షణ

– వెటర్నరీ వైద్యాధికారి దివ్యశ్రీ



**కథలాపూర్, మార్చి 11(ప్రజాజ్యోతి):** మూగజీవాలకు సరైన సమయంలో టీకాలను వేయించడం వల్ల వ్యాధుల నుంచి రక్షించుకోవచ్చుని కథలాపూర్ వెటర్నరీ వైద్యాధికారి డాక్టర్ దివ్యశ్రీ అన్నారు. సోమవారం మండలంలోని దులూరు గ్రామంలో గొర్రెలకు పోక్స్ వ్యాక్సినేశన్ కార్యక్రమాన్ని మండల వెటర్నరీ వైద్యాధికారి డాక్టర్ దివ్యశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలో దాదాపు 2500 గొర్రెలకు వ్యాక్సిన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి 6 నెలల కంటే తక్కువ వయస్సు ఉన్న గొర్రె పిల్లలకు టీకాలు తప్పనిసరిగా పెంపకందారులు వేయించుకోవాలన్నారు. వ్యాధి నిరోధక టీకాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్థులు, గొర్రెల పెంపకందారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## దీక్ష విరమణ చేసిన మామిడి నారాయణరెడ్డి



**మెట్పల్లి ప్రతినిధి మార్చ్ 11 ( ప్రజా జ్యోతి) :** చెరకు ఫ్యాక్టరీ పునఃప్రారంభం చేసే వరకు దీక్ష చేపడతామని దీక్ష చేపట్టిన మామిడి నారాయణ రెడ్డి చెరకు ఫ్యాక్టరీ రానున్న రోజుల్లో ఫ్యాక్టరీ ని పునఃప్రారంభం చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇవ్వడంతో సోమవారం కొండగట్టు ఆంజనేయ స్వామి కి మొక్కులు చెలించి మామిడి నారాయణరెడ్డి దీక్ష విరమణ చేశారు. సందర్భంగా మామిడి నారాయణ రెడ్డి కి మెట్ పల్లి కాంగ్రెస్ నాయకులు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్,కూన గోవర్ధన్,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వాకిట సత్యం రెడ్డి,ఫిషేర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్న రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు దామెరా రాజశేఖర్ రెడ్డి,వెంపేట మాజీ ఉప సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్,జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి గజ్జి రమేష్,సామల్ల గంగాధర్,ముద్దం ప్రశాంత్,కోరే రాజ్ కుమార్,జీదుల శ్రీలోక్ రైతులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## పుసాలలో బొడ్రాయి ప్రతిష్టాపనకు తీర్మానం



**సుల్తానాబాద్ మార్చ్ 11( ప్రజా జ్యోతి)** మున్సిపల్ పరిధిలోని పూసాలలోని బొడ్రాయి గ్రామ దేవతలను ప్రతిష్టించాలని అన్ని కులాల పెద్దమనుషుల సమక్షంలో సోమవారం తేదీ నిర్ణయించుకోవడానికితీర్మానించడం జరిగింది,ఎన్నో ఏండ్ల కింద చేసినటువంటి భూలక్ష్మి ఊరు కొలుపులు బొడ్రాయి విగ్రహాల ప్రతిష్టాపన కొరకు అన్ని కులాలు పాల్గొని కమిటీ వేయడం జరిగింది, కులానికి కొంతమంది చొప్పున కమిటీలను వేసుకొని, భూలక్ష్మిని బొడ్రాయిని ఊరు కొలుపు గ్రామదేవతల కొలుపు చేసుకోవడానికి పూసాల ప్రజలందరూ ఏకమై తీర్మానం చేసుకొని ముందు సన్నాహాలు చేసుకుంటున్నారు. ఇట్టి బొడ్రాయి గ్రామదేవతల కార్యక్రమం ఆపదలో ఉన్నప్పుడు గ్రామదేవతలే తమ కష్టాలు నష్టాల నుంచి కాపాడతారని అమ్మవార్లకు ప్రతికగా ఊరు మధ్యలో బొడ్రాయిని ప్రతిష్టిస్తారని, ఏటా కొలుపులు పూజలు చేస్తారు ఆ సమయంలో ఊరంతా ఏకమై కులమతాలకు అతీతంగా జాతర లా జరుపుతారని కొంతమంది పెద్దమనుషులు అంటున్నారు. ఈ కార్యక్రమంలో బుర్ర శ్రీనివాస్ వేగోళం అబ్బాయి గౌడ్ శ్రీనివాస్ కోట రంగారెడ్డి వేగోళం శంకర్ వలస నీలయ్య పురం రమణ గుర్రాల శ్రీనివాస్ ఉస్తె%శీ% గణేష్ లంక శంకర్ తోపాటు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## నిర్విరామంగా కొనసాగుతున్న శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్

– వార్డు సమస్యల పరిశీలన – చైర్పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు



**సుల్తానాబాద్ మార్చ్ 11( ప్రజా జ్యోతి)** నిత్యం వార్డు సమస్యలను పరిష్కరించేందుకు చేపట్టిన ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమ%శీ% నిర్విరామంగా కొనగుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు పేర్కొన్నారు సోమవారం మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు శ్రీరామ్ నగర్ లో పారిశుధ్య పనులను చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు గారు పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ వార్డు ప్రజలు కాలనీలను పరిశుభ్రంగా ఉంచేందుకు బాధ్యతగా వ్యవహరించాలని కాలనీలు శుభ్రంగా ఉంచుకునే%శీ%దుకు మురుగు కాలువలలో చెత్త చెదారం వేయవద్దని సింగిల్ యుజ్ ప్లాస్టిక్ కవర్లు వంటి వస్తువులను పూర్తిగా నిషేధించాలని వాటి ద్వారా అనేక ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు .కాలనీలలో రోడ్ల పై గాని ఇంటి చుట్టుపక్కల ఎలాంటి పిచ్చి మొక్కలు చెత్త చెదారం లేకుండా శుభ్రంగా ఉంచుకుంటే దోమలు ఈగలు దరిచేరకుండా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గారితో పాటు 9వ వార్డ్ కౌన్సిలర్ గొట్టెం లక్ష్మి మల్లయ్య గారు సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రవణ్ కుమార్ జవాన్ ఆనంద్ లతోపాటు కాలనీవాసులు పలువురు పాల్గొన్నారు.

## ఈ నెల 14న జరిగే ఆందోళనలను జయప్రదం చేయాలి

– ఐఎఫ్టియు పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు నరేష్



**గోదావరిఖని, మార్చి 11 (ప్రజా జ్యోతి)** కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈనెల 14న జిల్లా కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఐ ఎఫ్ టి యూ జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్ విజ్ఞప్తి చేశారు.సోమవారం గోదావరిఖని ఐ ఎఫ్ టి యు ఆఫీసులో భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐ ఎఫ్ టి యూ) పెద్దపల్లి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ చారిత్మాత్మకమైన రైతాంగ పోరాట ఫలితంగా మోడీ సర్కార్ రైతాంగానికి క్షమాపణ చెప్పి రైతాంగ సమస్యలను ఆరు నెలల్లో పరిష్కరిస్తానని చెప్పి లిఖితపూర్వకంగా హామీ ఇచ్చారని గుర్తు చేశారు. రెండు సంవత్సరాలు గడిచినా ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకుండా నిరంకుశంగా రైతాంగ ఉద్యమాలను అణిచివేసే ప్రయత్నం చేస్తుందని మండి పడ్డారు.మోడీ సర్కారు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా హర్యానా పంజాబ్ కు చెందిన లక్షల మంది రైతాంగం తమ వాహనాల్లో శాంతియుతంగా ఢిల్లీకి యాత్ర నిర్వహిస్తున్న వారిపై బాష్పవాయువు ప్రయోగించి తుపాకీతో రైతులను కాల్చి చంపారని విమర్శించారు.తక్షణమే కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని లేని పక్షంలో ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. రైతుల పంటకు గిట్టుబాటు,కనీస మద్దతు ధర ఇవ్వాలని, వ్యవసాయ వ్యతిరేక మూడు నల్ల చట్టాలను వాపస్ తీసుకోవాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్ కే ఎం)పిలుపులో భాగంగా జరిగే ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ సమావేశం లో ఐ ఎఫ్ టి యూ రాష్ట్ర నాయకులు ఐ.కృష్ణ, ఏ.వెంకన్న, బి. అశోక్,చిలుక శం

## ముఖ్యమంత్రిని విమర్శిస్తే సహించేది లేదు

– జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి



**రాజన్న సిరిసిల్ల, మార్చి 11, (ప్రజాజ్యోతి):** టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం నగరంలోని ప్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన మూడు నెలల లోపే ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వాన్ని సహించలేని కేటీఆర్ వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం పూర్తిగా వెనుకబడిపోయిందని, అందుకే తెలంగాణ రాష్ట్ర ప్రజలు ప్రభుత్వాన్ని మార్చి కాంగ్రెస్ పార్టీకి అధికారమిస్తే, ఓర్చుకోలేని టీఆర్ఎస్ పార్టీ నాయకులు విమర్శిస్తున్నారని తెలిపారు. అలాగే కరీంనగర్ జిల్లాలో జరిగిన భూకబ్జాల గురించి ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రిగా పనిచేసిన కేటీఆర్ ఎందుకు స్పందించలేదో చెప్పాలని, అదేవిధంగా టిఆర్ఎస్ కార్పొరేటర్లతో సహ మరి కొంతమంది సానుభూతిపరులు జైల్లోకి వెళ్తున్న కూడా దున్నపోతు మీద వాన పడ్డట్టుగా కేటీఆర్ ప్రవర్తన ఉందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో టిఆర్ఎస్ పార్టీ కనుమరుగడం ఖాయమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి పురమళ్ళ శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, రామిడి రాజిరెడ్డి, మామిడి అనిల్ కుమార్, నూనె గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆదాయ వ్యయలపై బడ్జెట్ సమావేశం

– మున్సిపల్‌ను అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తా

– మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు





**సుల్తానాబాద్ మార్చ్ 11( ప్రజా జ్యోతి)** మున్సిపల్ ను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో బడ్జెట్ సమావేశం 20 24-25 సంవత్సర ఆర్థిక ఆదాయ వ్యయలపై మరియు మున్సిపల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ ను రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి పరిచేందుకు స్థానిక శాసనసభ్యులు శ్రీ చింత కుంట విజయ రమణారావు సహకారంతో నిధులు వెచ్చించి మానేరు వాగు నుండి శాశ్వత మంచినీటి పరిష్కారానికి పాలకవర్గ సభ్యులతో కలిసి కృషి చేస్తామని అలాగే మున్సిపల్ లో ఉన్న ఇతర సమస్యలను ఆయా వార్డు కౌన్సిలర్ల సౌజన్యంతో అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తామని తెలిపారు కాలనీలలో సిసి రోడ్లు డ్రైనేజీలతో పాటు ఇతర సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు అనంతరం బడ్జెట్ పై సమావేశం కొనసాగింది 2024-25 మున్సిపాలిటీ ఆర్థిక సంవత్సరం అంచనా బడ్జెట్ మొత్తం 960.67 లక్షలు కాగా 2024-25. సంవత్సరం సాధారణ నిధులు అంచనా ఆదాయం 291.77 లక్షలు కాగా అంచనా వ్యయం 307.59 లక్షలు 2023-24 సంవత్సరపు సవరణ అంచనా ఆదాయం 270.57 లక్షలు కాగా వ్యయం 253.95 లక్షలు గా పేర్కొన్నారు మిగులు ఆదాయం 13.35 లక్షల అని తెలిపారు. ఈ సమావేశంలో కమీషనర్ కట్ల వేణుమాధవ్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ కౌన్సిలర్లు పసె డ్ల మమత సంపత్ నిషాద్ రఫీక్ ఊట్ల వర ప్రదీప్ కూకట్ల గోపి చింతల సునీత రాజు గొట్టం లక్ష్మి మల్లయ్య అనుమల అరుణ బాబురావు రేవెల్లి తిరుపతి దున్నపోతుల రాజయ్య గుర్రాల శ్రీనివాస్ కోఆప్షన్లు సయ్యద్ సాజీద్ ఫాతిమా ఖలీం మెంగాని రాధ మేనేజర్ అలీముద్దీన్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## యువతకు ఉద్యోగ అవకాశాలతో పాటు.. భవిష్యత్తులో వ్యాపార అవకాశాలు కూడా కల్పిస్తా..

– కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్






**మెట్పల్లి ప్రతినిధి మార్చ్ 11 ( ప్రజా జ్యోతి) :** కోరుట్ల నియోజకవర్గ యువతకు ఉద్యోగ అవకాశాలతో పాటు భవిష్యత్తులో కూడా వ్యాపార అవకాశాలు కూడా కల్పిస్తానని కోరుట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. సోమవారం మెట్ పల్లి వెంకటరెడ్డి గార్డెన్ కోరుట్ల నియోజకవర్గ యువతకు ఉద్యోగా జాబ్ మేళా ప్రారంభోత్సవంలో కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ జాబ్ మేళా ప్రారంభోత్సవం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ కోరుట్ల నియోజకవర్గ యువత కోసం 60 కంపనీలతో జాబ్ మేళ నిర్వహిస్తున్నామని, కోరుట్ల యువత భవిత కోసం వచ్చిన కంపనీ ప్రతినిధులందరికి ధన్యవాదాలు తెలిపారు.ఇంటర్వ్యూస్ కి సుమారు 3500మందిహాజరైనారని ఇందులో 2000 మందికి ఉద్యోగ అవకాశం కల్పిస్తామని తెలిపారు. రానివారు అధైర్యపడకుండ ఉండాలని, భవిష్యత్‌లో జాబ్ మేళాలతో పాటు, వ్యాపార అవకాశాల కోసం వ్యాపార దిగ్గజాలతో సమావేశాలు ఏర్పాటు చేసి యువతను వ్యాపార రంగం వైపు కూడా వెళ్లేలా కృషి చేస్తానని అన్నారు. కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం, యువతకు ఉపాధి అవకాశాల కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రానావేణి సుజాత , వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, ఎంపీపీ మారు సాయిరెడ్డి, కౌన్సిలర్ లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్, ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి పెట్టండి

– ధరణి పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష చేస్తా

– అధికారులు అన్ని వివరాలతో సిద్ధంగా ఉండాలి

– సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వండి – జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశం



**కరీంనగర్, మార్చి 11, (ప్రజాజ్యోతి):** వివిధ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి ప్రజా దర్బార్ తోపాటు ప్రజావాణికి వచ్చే ఫిర్యాదుల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ప్రజా దర్బార్, ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో పెట్టవద్దని చెప్పారు. ధరణి పెండింగ్ దరఖాస్తులపై బుధవారం నుంచి సమీక్ష జరుపుతానని వెల్లడించారు. వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలు, తదితర అన్ని అంశాలతో ఆయా మండలాల అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రతి రోజు 20 దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష చేస్తానని తెలిపారు. ప్రతి ఫిర్యాదు పై పూర్తి వివరాలు తెలుసుకొని పేదలకు అండగా ఉండాలని పేర్కొన్నారు. అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఈ అంశంలో నిర్లక్ష్యంగా మాత్రం ఉండవద్దని సూచించారు. ప్రజావాణికి జిల్లా వ్యాప్తంగా 330 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో కరీంనగర్ మున్సిపల్ కార్యాలయానికి 24, డిపిఓ కార్యాలయానికి 17, ఆర్డిఓ కార్యాలయానికి 14, కరీంనగర్ రూరల్ తహసిల్దార్ కార్యాలయానికి 30, కొత్తపెల్లి తహసిల్దార్ కార్యాలయానికి 21, మానకొండూర్ 17, చొప్పదండి 14, శంకరపట్నం 13, హుజురాబాద్ 13, తిమ్మాపూర్ 11, వీణవంక తహసిల్దార్ కార్యాలయానికి 10 దరఖాస్తులు వచ్చాయి. వారధి సొసైటీ కార్యాలయానికి 9 దరఖాస్తులు వచ్చాయి. వీటిపై ప్రత్యేక దృష్టిసారించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

**పోషణ్ పక్వాడా పోస్టర్ ఆవిష్కరణ**

మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరగనున్న పోషణ్ వారోత్సవాలను పురస్కరించుకొని రూపొందించిన పోషణ్ పక్వాడా పోస్టర్ ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులతో కలిసి ఆవిష్కరించారు. వారోత్సవాలను అందరూ విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఆయా కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, డీఆర్వో పవన్ కుమార్, ఆర్డిఓ కే మహేశ్వర్, మున్సిపల్ కమిషనర్ బీ శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి సుజాత, మార్కెటింగ్ అధికారి పద్మావతి, మెప్మా పీడీ రవీందర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నివారణకు పిహెచ్సి ఆధ్వర్యంలో ర్యాలీ

ముదిగొండ మార్చి 11(ప్రజా జ్యోతి)

ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్సి)లో కుష్టు వ్యాధి నివారణకు అవగాహన కల్పిస్తూ వైద్యశాఖ ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు.



ఈసందర్భంగా వైద్యాధికారి అంకం అరుణాదేవి మాట్లాడుతూ ఈనెల 11 నుండి 24 వరకు కుష్టు వ్యాధిపై గ్రామీణ ప్రాంతాల్లో ఏఎన్ఎంలు,ఆశాలు ఇంటింటి సర్వే నిర్వహించాలన్నారు.శరీరంపై మొద్దు బారిన మచ్చలు,వ్యాధి లక్షణాలు ఉంటే గుర్తించాలన్నారు.ఈకార్యక్రమంలో సిహెచ్ఓ గుండాల దుర్గమల్లేశ్వరి,హెల్త్ సూపర్వైజర్స్ కె లత, సరోజిని,ఏఎన్ఎంలు రాణి,కృష్ణమని, పద్మావతి, నాగేశ్వరమ్మ,హేమలత,మోహిరునిషా ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## నందినీ విక్రమార్కకి సీటు రావాలని సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు

బోనకల్,మార్చి 11, ప్రజాజ్యోతి:

అమ్మ ఫౌండేషన్ చైర్మన్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక, విద్యుత్ శాఖామంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందినీ విక్రమార్కకే ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థిగా సీట్ రావాలని ఆశిస్తూ మండల కేంద్రంలోని సాయిబాబా మందిరంలో సోమవారం మండలం ముస్లిం మైనారిటీ ఉపాధ్యక్షులు





షేక్ బడే,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేగల వేలాద్రి లు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.అమ్మా అని పిలిస్తే నేనున్నానంటూ అనునిత్యం పేద ప్రజల పక్షాన నిలుస్తూ వారికి ఏ కష్టం వచ్చినా చేదోడువాదోడుగా ఉంటూ అమ్మ ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, పదేళ్లపాటు పార్టీ అధికారంలో లేకపోయినా నమ్మిన కార్యకర్తల కోసం అహర్నిశలు అందుబాటులో ఉంటూ మధిర నియోజకవర్గం తో పాటు ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీని విజయ తీరంలో నడిపేందుకు శక్తివంచన లేకుండా అహర్నిశలు కృషి చేశారని తెలిపారు.జిల్లాలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్తతో ఆమెకు అవినాభావ సంబంధాలు ఉన్నాయని జిల్లా యొక్క భౌగోళిక పరిస్థితులు తెలిసిన వ్యక్తిగా,జిల్లాకి ఏం కావాలో సాధించగల నైపుణ్యం అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లూ నందిని విక్రమార్కకి ఉందనీ అలాంటి అమ్మకి అధిష్టానం సీటు కేటాయించి ఖమ్మం జిల్లాని ప్రగతి పథంలో నడిపేందుకు అధిష్టానం నిర్ణయం తీసుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలి :ఎం ఆర్ ఓ లతో వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ విపి గౌతమ్.

ఖమ్మం ప్రతినిధి మార్చి 11 ప్రజా జ్యోతి.

జిల్లా లో ధరణి కి సంబందించిన పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియ త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి. పి. గౌతమ్ తహసీల్దార్లను ఆదేశించారు.



సోమవారం నూతన కలెక్టరేట్ సముదాయంలో తహసీల్దార్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా లో ధరణి పెండింగ్ ఫైల్స్ ప్రక్రియ పై సమీక్షించి తహసీల్దార్ లకు పలు ఆదేశాలు చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మండలాల వారీగా తహసీల్దార్ కార్యాలయంలో ధరణి పెండింగ్ దరఖాస్తుల పై సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా రెవిన్యూ అధికారి రాజేశ్వరి, ఆర్.డి.ఓ. గణేష్, కలెక్టరేట్ ఎ.ఓ. అరుణ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు నాగేశ్వరావు, మదన్ గోపాల్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల సందర్భంగా నారాయణ కాలేజ్ ను తనిఖీ చేసిను జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్

ఖమ్మం ప్రతిని మార్చి,11 ప్రజా జ్యోతి.

ఇంటర్ మీడియట్ పరీక్షల నిర్వహణ సరళిని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరం నారాయణ జూనియర్ కాలేజీ ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కనీస మౌళిక సదుపాయాల కల్పన, ప్రహరీ గోడ భద్రత అంశాలను ఆయన పరిశీలించారు. వైద్య శిబిరాన్ని పరిశీలించి, ఎండల దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. చీఫ్ సూపరింటెండెంట్ తో సహా ఇన్విజిలేటర్లు, పరీక్షా నిర్వహణ విధులకు కేటాయించిన ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి, లోనికి అనుమతించాలని, సెల్ ఫోన్ ను అనుమతించకూడదని కలెక్టర్ భద్రతా సిబ్బందిని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు.

ఈ సందర్భంగా పరీక్ష కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ , అధికారులు తదితరులు ఉన్నారు.



## ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి మార్చి, 11 ప్రజా జ్యోతి.

ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ సంబంధిత శాఖల అధికారులు ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే లో అర్జీ దారుల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించి తగు చర్య నిమిత్తం అధికారులను ఆదేశించారు.

ఖమ్మం నగరం గుట్టల బజారుకు చెందిన ఎస్డి యాకూబ్ తనకు ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో సర్వే నెంబరు 131 మరియు 132 మించే కాలి ప్లాట్ నెంబరు 474 విస్తీర్ణం 125 గజములు తన స్వాధీనంలో కలదని, అట్టి స్థలంలో కరకట్ట నిర్మాణమునకు గాను నా యొక్క ప్లాట్ ను ప్రభుత్వం స్వాధీనం పరుచుకున్నారనీ దానికి బదులుగా ఇతర ప్రాంతంలో ఇంటి ప్లాటు మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఖమ్మం అర్బన్ తాసిల్దారును ఆదేశించినైనది. ఖమ్మం నగరం వెంకటేశ్వర నగర్ కు చెందిన పి రజిత, వల్లాల స్వరూప రాణి, తాము కూలి పని చేసుకుని జీవనం సాగిస్తున్నామని వెంకటేశ్వర నగర్ లో ఇంటి స్థలము కలదని ఇంటి నిర్మాణం నిమిత్తం గృహలక్ష్మి పథకం కింద ఆర్థిక సాయం మంజూరు



చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఖమ్మం అర్బన్ తాసిల్దారును ఆదేశించినారు.

మాటూరు పేటకు చెందిన ఎం వెంకట నరసమ్మ తాము పేదవారమని ప్రమాదంలో తన భర్త రెండు కాళ్ళు విరగడం జరిగిందని నివసించడానికి ఎలాంటి ఇల్లు లేదని సైదల్లిపురంలో ఖాళీగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఇల్లు మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తుని ముదిగొండ తాసిల్దార్ కు తగు చర్య నిమిత్తం ఆదేశించనారు. తల్లాడ మండలం లక్ష్మీపురం గ్రామం కు చెందిన బి జగన్మోహన్ రెడ్డి తన కుమారుడు ముగ్గుల జితేందర్ రెడ్డి కి జ్వరం రావడంతో గ్రామంలోని ఆర్ఎంపి వైద్యుడు వేమిరెడ్డి సత్యనారాయణరెడ్డి చేసిన వైద్యం వల్ల డ్రగ్ రియాక్షన్ అవ్వడం జరిగిందని హైదరాబాద్ డాక్టర్లు తెలియజేసినందున ఆర్ఎంపీ వైద్యులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాల్సిందిగా సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ఆదేశించారు. తల్లాడ మండలం కేశవపురం గ్రామం కు చెందిన మాగంటి కమల తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఓఎస్సీకి ఆదేశించారు. గ్రీవెన్స్ డే కార్యక్రమంలో అదరపు కలెక్టర్లు బి సత్యప్రసాద్, డి మధుసూదన్ నాయక్, జిల్లా రెవిన్యూ అధికారి రాజేశ్వరి, ఆర్. డి. ఓ. గణేష్ , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బావుల్లో నీళ్లు లేక ఎండిపోతున్న వరి పొలాలు

### తిరుమలాయపాలెం తాసిల్దార్ కి వినతిపత్రం ఇచ్చిన న్యూడెమోక్రసీ నేతలు

తిరుమలాయపాలెం, మార్చి 11, ప్రజా జ్యోతి :

వ్యవసాయ బావులు అడుగంటి పంట పొలాలు ఎండిపోతున్నాయని సాగర్ జలాల ద్వారా పాలేరు రిజర్వాయర్ నింపి నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండలంలో అన్ని చెరువులను నింపాలని, అదేవిధంగా మిషన్ భగీరథ ద్వారా అన్ని గ్రామాలకు తాగు నీరు అందించాలని తిరుమలాయపాలెం మండల తహసిల్దార్ పి.వి రామకృష్ణ కి వినతిపత్రం ఇవ్వటం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ రైతాంగం మొత్తం అప్పులు చేసి యాసంగి పంటలు పండిస్తున్నారని వరి పంట పూర్తిగా ఎండిపోయే పరిస్థితి ఉన్నదని తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం సాగర్ జలాల ద్వారా పాలేరు చెరువులను నింపాలని ఆ నీటిని భక్త రామదాసు ద్వారా మండలంలో అన్నిచెరువులను నింపి పంటలకు నీరు అందించాలని వారు అన్నారు తిరుమలాయపాలెం, బచ్చోడు, హస్నాబాద్, జూపెడ, కాకరవాయి, పిండిప్రోలు, కొక్కిరేణి, ఎదుళ్ళాచెరువు తదితర అన్ని గ్రామాల చెరువులకు నీరు అందించాలని వారు కోరారు వర్షాలు లేక భూగర్భ జలాలు అరుగంటిపోయి రానున్న వేసవి నెలలలో ఎండల తీవ్రత ఎక్కువ ఉండటం వలన ప్రజలకు తాగునీరుకి ఇబ్బందిగా ఉ ఉడబోతుందని తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం సాగర్ జలాల ద్వారా పాలేరు చెరువుల నుండి మండల రైతాంగాన్ని, ప్రజలను ఆదుకోవాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్)



న్యూడెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, డివిజన్ నాయకులు గొర్రెపాటి వీరస్వామి, పోలేపొంగు నాగయ్య , శ్రీనివాసరెడ్డి, సూరబోయిన మలుసూర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించిన మున్సిపల్ కమిషనర్:ఆదర్శ్ సురభి

ఖమ్మం కార్పొరేషన్ మార్చి 11 ప్రజా జ్యోతి.

ఈరోజు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 35 ఫిర్యాదులు



రాగా ఆ కంప్లైంట్స్ అన్నిటిని త్వరగా పరిష్కరించవలసిందిగా అధికారు లను ఆదేశించారు. ఇంతకుముందు ప్రజావాణిలో వచ్చిన అన్ని ఫిర్యాదులు పరిష్కారం అయ్యాయా లేదా అనేది అడిగి తెలుసుకొని, ఏమైనా ఫిర్యాదులు పరిష్కారం కానివి ఉంటే త్వరగా వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వారు ప్రతి దరఖాస్తు ను సుదీర్ఘంగా పరిశీలించి త్వరతగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ వి 106 ఏ జిల్లా ప్రధమ మైక్రో క్యాబినెట్ మరియు క్యాబినెట్ సమావేశము.

### వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ లోనే మొట్టమొదటిగా తయారుచేసిన జిల్లా డైరెక్టరీ ఆవిష్కరణ

ఖమ్మం కార్పొరేషన్ మార్చి 11 ప్రజా జ్యోతి.

డిస్టిక్ వి 106 ఏ జిల్లా ప్రధమ మైక్రో క్యాబినెట్ మరియు క్యాబినెట్ సమావేశము జిల్లా గవర్నర్ విఎన్ గుమ్మడవెల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన ఖమ్మంలోని శ్రీ వాసవి కన్యకా





పరమేశ్వరి దేవాలయం నందు గల ఫంక్షన్ హాల్ నందు ఘనంగా జరిగినది . మైక్రో క్యాబినెట్ కు ముఖ్య అతిథిగా విచ్చేసిన అడ్మినిస్ట్రేషన్ మల్టిపుల్ వైస్ ప్రెసిడెంట్ విఎన్ గంగిశెట్టి గంగాధర జగదీష్ కుమార్ జిల్లాలోని ఆఫీసర్లకు జిల్లాను ముందుకు తీసుకెళ్లడంలో చేయవలసిన కార్యక్రమాల గురించి తగు సలహాలు సూచనలు అందించారు .

ఆ తర్వాత జరిగిన ప్రథమ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ పూర్వ అధ్యక్షులు విఎన్ యాద నాగేశ్వరరావు ఈ రెండు నెలలు జిల్లాలో జరిగిన కార్యక్రమాలు తెలుసుకొని పిఎస్టి లను జిల్లా కార్యవర్గాన్ని అభినందించారు . ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ లోనే మొట్ట మొదటిగా తయారుచేసిన జిల్లా డైరెక్టరీ ని ఆవిష్కరించారు . ఇదే రీతిలో జిల్లాను సంవత్సరం మొత్తం పరుగులు పెట్టియాలని ఐఈసీలకు మార్గ నిర్దేశం చేశారు . ఈ కార్యక్రమంలో ఐఇసి ఆఫీసర్లు చిధిరాల లింగయ్య కడవెండి శ్రీనివాస్ , రేగూరి హనుమంతరావు , పోలిశెట్టి శివ కుమార్ , ఎర్రం సుజాత , దోసపాటి వెంకటేశ్వరరావు , జిల్లా కార్యవర్గం గోళ్ల రాధాకృష్ణమూర్తి , మాశెట్టి వరప్రసాద్ , దారా నరసింహారావు , దారా మల్లికార్జునరావు , రేగురి వాసవి , వూటూరు లక్ష్మీనరసింహారావు , గెల్లా కృష్ణారావు , ఓలేటి బాబురావు , అత్తులూరి పురుషోత్తం రావు , రేపాక రాజ మనోహర్రావు , కడవెండి విశ్వనాథ గుప్తా మరియు జిల్లా కార్యవర్గం జిల్లాలోని 49 క్లబ్బుల కార్యవర్గాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

## అర్హత కలిగిన పేదలందరికీ తెల్ల రేషన్ కార్డు ఇవ్వాలి

తిరుమలాయపాలెం, మార్చి 11, ప్రజా జ్యోతి :

అర్హత కలిగిన పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను డిమాండ్ మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామం లో సోమవారం పద్మనాభల పుల్లయ్య భవనంలో జరిగిన సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం దొండేటి నిర్మల అధ్యక్షతన జరిగింది. ఈ యొక్క సమావేశాన్ని ముఖ్య అతిథిగా సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను



పాల్గొని ప్రసంగించారు శ్రీను మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే పథకాలలో తెల్ల రేషన్ కార్డు తప్పనిసరి కావటం వల్ల రేషన్ కార్డు రాని పేదలు ప్రభుత్వ పథకాలలో నష్టపోతున్నారని కావున ఇప్పటికైనా ప్రభుత్వం గమనించి వెంటనే తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, రేషన్ కార్డు వచ్చేవరకు 6 గ్యారంటీల స్కీముల్లో వాళ్ళ కుటుంబంలో ఉన్నటువంటి రేషన్ కార్డులకు వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు గత పాలకులు తొమ్మిది సంవత్సరాల నుంచి ఒక్క రేషన్ కార్డు మంజూరు కాక మీ సేవలో దరఖాస్తు చేసుకున్న వేలాది మంది ప్రజలు ఉన్నారని ఇప్పటికైనా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు తల్లూరి నాగేశ్వరరావు, సిపిఎం శాఖ కార్యదర్శి దొడ్డ లింగస్వామి, రామనబోయిన రవి, పప్పుల ప్రసాద్, పప్పుల ఉపేందర్, మడికంటి వెంకన్న, పంజా సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై రామారావు చొరవతో ఊటవాగు ఆదివాసిగూడెంలో బోరు మరమ్మత్తు

కారేపల్లి, మార్చి 11, ప్రజా జ్యోతి:

సింగరేణి మండలం ఎర్రబోడు సమీపంలోని ఊటవాగు అదివాసీగూడెంలో త్రాగునీటి బోరు చేడి పోయి అక్కడి గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. 20 ఏండ్ల క్రితం వలస ఆదివాసీ గిరిజనుల కోసం ఐటీడీఏ హ్యాండ్ బోరును నిర్మించింది. ఆ బోరు చెడిపోయి నీటి కోసం అడవి లోని వాగుకు కిలోమీటరు దూరం వెళ్ళి చెలిమలలోని నీటిని తెచ్చుకోవల్సి వస్తుంది. తమ ఇబ్బందులను ఆదివాసీల అత్మబంధువు అయినా గత కారేపల్లి ఎస్సై ప్రస్తుతం ఖమ్మం రూరల్‌లో ఎస్సైగా పనిచేస్తున్న పుష్పాల రామారావు దృష్టికి అదివాసీ యువకులు తీసుకవెళ్లారు. వెంటనే స్పందించిన ఎస్సై పుష్పాల రామారావు అదివాసీగూడెంకు బోరు మెకానిక్‌ను పంపి



బోరుకు అవసరమైన మెటిరియల్‌ను రూ.15వేలను సొంత ఖర్చుతో తెప్పించి బోరు మరమ్మత్తులను చేయించారు. దీంతో అదివాసీల నీటి ఇబ్బందులు తొలగిపోయాయి. తమ నీటి బాధను తప్పించిన ఎస్సై పుష్పాల రామారావుకు ఆదివాసి గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్నికల బాండ్ల వివరాలను తక్షణమే వివరించాలి ఎస్బిఐ బ్యాంకుల ఎదుట సిపిఎం ధర్నా,

### బిజెపి మోడీ ఆదేశాల కారణంగానే యస్.బీ.ఐ పనిచేస్తోందన్న విషయం స్పష్టం!

### – ఖమ్మం ఎస్బిఐ బ్యాంకుల ముందు జరిగిన ధర్నాలో... సిపిఎం రాష్ట్ర నాయకులు.

ఖమ్మం మార్చి 11 ప్రజా జ్యోతి.

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు ఎస్బిఐ బ్యాంకు ముందు ఎన్నికల బాండ్ల వివరాలు తక్షణమే వెల్లడించాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.విక్రం అధ్యతన జరిగిన సభలో మాట్లాడుతూ,పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పోన్నం వెంకటేశ్వర రావు,యర్రా శ్రీకాంత్ లు మాట్లడుతూ... ఎలక్ట్రోరల్ బాండ్ల వివరాలను వెల్లడించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను ఎస్బిఐ పాటించాల్సిందేనని సిపిఎం డిమాండ్ చేసింది. సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ నిర్ణయంలో భాగంగా ఈరోజు సోమవారం ఖమ్మం జిల్లా కేంద్రమైన వైరా రోడ్ ఎస్బిఐ బ్యాంకు ముందు ఎన్నికల బాండ్ల వివరాలు తెలియజేయాలని డిమాండ్ చేస్తూ మోడీ సర్కార్ కు వ్యతిరేకంగా ఎస్బిఐ యాజమాన్యం తక్షణమే వెల్లడించాలని ధర్నా కార్యక్రమం నిర్వహించారు. మోడీ ప్రభుత్వం ఒత్తిడికి తలొగ్గి ఎన్నికలు అయ్యేదాకా ఎలక్ట్రోలు బాండ్ల వివరాలను వెల్లడించకుండా నాంచాలని ఎస్బిఐ చూస్తుందని, దీనికి వ్యతిరేకంగా ఎస్బిఐ ల ఎదుట నిరసన కార్యక్రమము తెలియజేయడం జరిగింది. ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని తీర్పు చెపుతూ ఈ బాండ్లకు సంబంధించిన వివరాలన్నింటిని మార్చి ఆరులోగా ఎన్నికల కమిషన్ అందజేయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయడంలో ఎస్బిఐ విఫలమయింది. ఈ సమాచారాన్ని ఇవ్వడానికి ఎస్బిఐకి ఇచ్చిన మూడు వారాల గడువు ముగిసింది. ఆ వివరాలను వెల్లడించడానికి బదులు ఎస్బిఐ గడువు ముగిస్తున్న సమయంలో మరో 116 రోజులు అదనపు గడువు కావాలని కోర్టును ఆశ్రయించింది. జూన్ 30 కల్లా మొత్తం కోరిన సమాచారమంతా అందజేస్తామని తెలిపింది. అంటే ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించకుండా ఉండేందుకు పన్నాగం పండినట్టుగా స్పష్టం అవుతుందని సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ. తన కార్యకలాపాలన్నింటినీ డిజిటల్ చేసిన ఎస్ బి ఐ ఎన్నికల బాండ్లకు సంబంధించిన వివరాలను కొద్ది రోజుల్లో పొందుపరిచి ఇవ్వలేకపోయిందంటే నమ్మశక్యంగా లేదని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకువస్తున్న వత్తిడి కారణంగానే ఎస్బిఐ ఈ నిర్ణయం తీసుకుందని సిపిఎం పార్టీ భావిస్తుంది. ఇప్పటికైనా ఎన్నికల బాండ్లకు సంబంధించిన వివరాలన్నీ ఎస్బిఐ అందజేసేలా సుప్రీంకోర్టు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరించిన ఎస్బిఐ చైర్మన్ అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. పబ్లిక్ బ్యాంకును బిజెపి బ్యాంకుగా మార్చవద్దని కోరుతున్నాము. ఎన్నికల బాండ్ల వివరాలను తక్షణమే బహిర్గతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఎన్నికల బాండ్లు మోడీ గారి అతిపెద్ద అవినీతి బాగోతం అని అట్టి బాగోతాన్ని బయటపెడితే పరువు పోతుందని ఎస్బిఐ కాపాడడానికి ఎందుకు ప్రయత్నిస్తుందని సిపిఎం




జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. ఎస్బిఐ బ్యాంకు మోడీ గారి జేబు సంస్థ కాదని ప్రజలందరినీ పబ్లిక్ సంస్థ అని, సుప్రీంకోర్టు చెప్పినా బేకాతరి చేయకపోవటం అన్యాయమని, ఇప్పటికైనా ఎన్నికల బాండ్ల వివరాలను తక్షణమే ఎన్నికల కమిషన్ అందజేయాలని సిపిఎం పార్టీ విజ్ఞప్తి చేస్తుంది.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శులకు సభ్యులు మాచర్ల భారతి,సిహెచ్.కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు మాధినేని రమేష్,మెరుగు సత్యనారాయణ నందిపాటి మనోహర్, ఎమ్ ఏ జబ్బార్, బషీరుద్దీన్, ఆర్ ప్రకాష్, నవీన్ రెడ్డి జిల్లా నాయకులు బత్తిని ఉపేందర్, తుడుం ప్రవీణ్, అమరావతి,బీబీ, సదానందం,ప్రతాపనేని వెంకటేశ్వర్లు,పి.సంగయ్య, జిల్లా ఉపేందర్, చిన్నా, నరహరి,పుల్లారావు,బోడేపూడి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## భట్టిని కింద కూర్చోబెట్టారు

మొదటిపేజీ తరువాయి..

అవమానం జరుగుతుందన్నారు. యావత్ దళిత జాతిని ఈరోజు అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి భట్టి విక్రమార్క ఫోటో పక్కన పెడుతున్నారని.... ప్రభుత్వ యాడ్స్‌లో డిప్యూటీ సీఎం ఫోటోను పక్కన పెట్టారన్నారు. జరిగిన ఘటనపై నయా దేశ్ ముఖ్ సీఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విసూనురి రామచంద్ర రెడ్డి లాంటి వాడు రేవంత్ రెడ్డి అని... భట్టి విక్రమార్కకు జరిగిన అవమానంపై కాంగ్రెస్ పార్టీ హైకామండ్ స్పందించాలన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటన జరగకుండా చూడాలని బాల్క సుమాన్ డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కొండా సురేఖను అవమానించారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. ఇది చాలా




దౌర్భాగ్యమని.. సీఎం వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లా కేంద్రంలో ఆమె సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ లో పూలే విగ్రహం పెట్టాలని స్పీకర్‌కు వినతిపత్రం ఇస్తే ఆనాడు కూడా దళితుడుకి వినతిపత్రం ఇచ్చారని రేవంత్ అవమానించారని గుర్తు చేశారు. అప్పుడు ఓపికపట్టామని.. ఇవాళ సాక్షాత్తు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సాక్షిగా భట్టి విక్రమార్కను అవమానించారన్నారు. సీఎం వెంటనే భట్టి విక్రమార్క, కొండా సురేఖలకు క్షమాపణలు చెప్పాలన్నారు. ఇవాళ మహిళలకు 47శాతం రిజర్వేషన్లతో ఉద్యోగాలు ఇచ్చామని రేవంత్‌రెడ్డి అబద్దాలు చెప్పారన్నారు. గురుకులాల్లో 85శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ఆనాడు కేసీఆర్ జీవో ఇచ్చారని.. దాన్ని కాంగ్రెస్ తీసివేసిందన్నారు. సీఎం చెప్పేవన్నీ అబద్ధాలేనని.. యువతను మభ్యపెట్టాలని చూస్తున్నారన్నారు. విద్యార్థులను మోసం చేయొద్దని.. బీసీలకు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అందు కోసమే రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కులగణన విషయంలో కాలయాపన చేయొద్దని.. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనన్నారు. ఖచ్చితంగా లోకల్ బాడీ ఎన్నికలకు ముందే 42శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. అందరికీ అండగా తాము అండగా ఉంటామని.. జై భీం.. జై బీసీ, జై పూలే నినాదంతో ముందుకెళ్తామని స్పష్టం చేశారు.

## పౌరసత్వ సవరణ చట్టం-2019 అమలుకు చర్యలు

మొదటిపేజీ తరువాయి..

పౌరసత్వ సవరణ చట్టం %--% 2019 కి డిసెంబర్ లోనే రాష్ట్రపతి అనుమతి లభించింది. కేబినెట్ ఆమోదం కూడా వచ్చింది. కానీ.. దీనిపై నిబంధనలు ఇంతవరకూ రాకపోవడంతో ఈ చట్టం అమల్లోకి రాలేదు. తాజాగా ఈ చట్టం విధివిధానాలపై కేంద్రం ప్రకటన చేసింది. లోక్ సభ ఎన్నికలకు మరో నాలుగురోజుల్లో షెడ్యూల్ విడుదల కానున్న నేపథ్యంలో.. అంతకంటే ముందే పౌరసత్వ సవరణ చట్టాన్ని అమలు చేయాలని కేంద్రం భావించింది. ఇటీవల కేంద్రహోంమంత్రి అమిత్ షా సైతం దీనిపై మాట్లాడారు. %జూూూ%పై లోక్ సభ ఎన్నికలకు ముందే నోటిఫికేషన్ విడుదలవుతుందని పేర్కొన్నారు. ఇది కూడా కాంగ్రెస్ పార్టీ నేతల వాగ్దానమేనని షా తెలిపారు. దేశ విభజన తర్వాత పొరుగు దేశంలో వేధింపులకు గురవుతున్న వారికి పౌరసత్వం కల్పిస్తామని వాగ్ధానం చేసిన నాటి కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆ తర్వాత దానిని నుంచి వెనక్కి తగ్గిందన్నారు. సీఏఏ పేరు చెప్పి ముస్లింలను భయపెడుతున్నారని, నిజానికి దీనివల్ల ఎవరి పౌరసత్వానికీ ఇబ్బంది ఉండదని తెలిపారు.
, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ లలో హింసకు గురై భారత్ కు వలసగా వచ్చిన ముస్లిమేతరులకు పౌరసత్వం ఇచ్చేందుకు తీసుకొచ్చిన చట్టం సీఏఏ అని అమిత్ షా వివరించారు. ఈ ప్రక్రియ అంతా ఆన్ లైన్ లోనే జరుగుతుంది. దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్న ప్రధాని మోదీ.. దీనిపై కీలక ప్రకటన చేస్తారని సమాచారం.

## ఎర్రబెల్లి శ్రీలింగమంతుల స్వామి జాతరకు

# వేళాయే...!



**తెలంగాణరాష్ట్రంలోని ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ఎర్రబెల్లి శ్రీలింగమంతుల స్వామి జాతరకు ఆదివారంమార్చి10 రాత్రి 8గంటలకు దిష్టిపూజ చేశారు. మరుసటి సోమవారం నుంచి ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల జాతర సంబంధించిన కార్యక్రమాలు ప్రారంభిస్తామని ఆలయ చైర్మన్ మశిముక్కు మట్టయ్య తెలిపారు.ఈసందర్భంగా వారు విలేకర్లుతో మాట్లాడుతు ఎర్రబెల్లి శ్రీలింగమంతుల స్వామి జాతర మార్చి23న శనివారం ప్రారంభమై 24,25,26వరకు ఎర్రబెల్లి లింగమంతుల జాతర కొనసాగునున్నది.**

నిడమనూరు,మార్చి11(ప్రజాజ్యోతి): యాదవులు నిర్వహించే జాతరలో పెద్దగట్టు (దురాజ్ పల్లి) తర్వాత ఎర్రబెల్లి శ్రీలింగమంతుల స్వామి జాతర ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండోస్థానంలో నిలుస్తుంది. రెండేళ్ళకోసారి జరిగే ఈ జాతర యాదవులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే జాతరలో ఎర్రబెల్లి లింగమంతుల జాతర జిల్లాలో రెండోవది. ఈ లింగమంతుల జాతరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాతోపాటు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాల నలుమూల నుంచి భక్తులు వచ్చి ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు మొక్కులు తీర్చుకుంటారని పేర్కొన్నారు.

**- జాతర ఉత్సవాలు వివరాలు...**

నాలుగు రోజుల పాటు నిర్వహించే ఈ జాతర గతేడాది వచ్చిన రోజుల్లో రావడం గమనార్హం. జాతర తేదీలు వేరైనా శనివారం జాతర మొదలై మంగళవారంతో ముగుస్తుంది. ఈసారి కూడా అదే మాదిరిగా ఎర్రబెల్లి శ్రీలింగమంతుల జాతర జరుగనున్నది.ఎర్రబెల్లి జాతర ఉత్సవాలు మార్చి23నశనివారం రాత్రి 8గంటలకు ఎర్రబెల్లి గ్రామ యాదవులు మందగంపలతో జాతర మొదలవుతుంది. ఆదివారం మార్చి 24వతేది రాత్రి 10గంటలకు తల్లిగంప, తెల్లవారుజామున 2గంటలకు లింగమంతులస్వామి మాణిక్యాలదేవి కళ్యాణం, మార్చి 25వతేది సోమవారం ఉదయం 8గంటలకు (నైవేధ్యం) బోనాలు సమర్పిస్తారు. మధ్యాహ్నం 2గంటలకు యలమంచమ్మ బోనాలు,26వతేది మంగళవారం మూడుగంటలకు మాణిక్యాలదేవి గొర్రెల మంద ప్రవేశంతో జాతర ముగుస్తుంది.

**(అ) పూర్వ (ప్రేమ)కథ..**

ఎర్రబెల్లి (శ్రీ లింగమంతుల స్వామి) జాతరకు సంబంధించిన రెండు కథలు ప్రజారంలో ఉన్నాయి. సుమారు 500 ఏళ్ల క్రితం జరిగినట్లు ప్రచారం జరిగిన కథ ఒకటి...నిడమనూరు మండలంలోని ఎర్రబెల్లి గ్రామం శివారులో గుట్ట ఉంది.దాని చుట్టు ఇతర గ్రామాలకు చెందిన చెంచులు గుడిసెలను ఏర్పాటు చేసుకొని, వరహాలను సాదుకుంటూ జీవనోపాధికి షికారులకు, ఇతర గ్రామాలకు వెళ్ళే వారు.ఆ ప్రాంతాన్ని చెంచుగూడెం అని పిలుచుకునే వారు. దీనికి ఎనుబోతునాయకుడిగా ఉండేవాడు.ఆయనకు ఏడుగురు కుమారుల తోడు ఒక కుమార్తె మాణిక్యాలదేవి ఆమె సౌందర్యవతి ఆమెకు తెలివితేటలు కలది.అంత మంది మగ పిల్లల తోడు ఒక్కతే అమ్మాయి కావడంతో మాణిక్యాలదేవి అల్లారుముద్దుగా చుసుకునేవారు.చెంచుగూడెం చుట్టూ ఎర్రబెల్లి దాని చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన యాదవులు గొర్రెల (జీవాలు) గుంపులను మేపులకు తిప్పేవారు. అందులో ఒక పెద్దగుంపుకు అన్నదమ్ములైన పెద్ద సోముడు,చిన్నసోముడు,లింగయ్య,అనే ముగ్గురు అన్నదమ్ముల గొర్రెల మందను మేపడానికి వచ్చేవారు.చెంచుగూడెంకు చెందిన మూగవాళ్లు, ఆడవాళ్లు వృత్తిలో భాగంగా ఇతర గ్రామాలకు ఉదయం వెళ్ళి తిరిగి చీకటి పడే సమయానికి ఇంటికి చేరుకునేవారు. చెంచుగూడెంలో వృద్ధులు,వివాహం కాని బాల,బాలికలు మాత్రమే ఉండేవారు. గొర్రెల కాపరిగా వచ్చిన లింగమంతుడు చెంచు యువతి అయినా మాణిక్యాలదేవిని చూసి ప్రేమిస్తాడు.చెంచు యువకులు ఎవరూ లేని సమయంలో గూడెంలోకి వచ్చి నిన్ను ఇష్టపడుతున్నాడు.తనను వివాహం చేసుకోవాలని లింగమంతుడు మాణిక్యాలదేవితో తన ప్రేమ విషయం తెలియపరుస్తాడు.అందుకు ఆమె ఒప్పుకోకుండా విషయం తన తండ్రికి చెప్పింది.నీ సంగతి చూస్తానని హెచ్చరిస్తుంది.తాను ఏనుబోతు నాయుడు కుమార్తెనని, మరోసారి ఇలా వస్తే పెద్దవాళ్ళకు చెప్పి బడిత పూజ చేయిస్తామని హెచ్చరిస్తుంది. మాణిక్యాలదేవి తిరస్కరణతో తీవ్ర కలతచెందిన లింగమంతుడు ఏవిధంగానైనా ఆమెను దక్కించుకోవాలని మాయోపాయంతో తన గొర్రెల మందలోని పెద్ద గొర్రెపోట్టేను వరహంగా మార్చి చెంచుగూడెం మీదికి ఉసుగొల్పుతాడు. ఆ వరాహం ఇష్టమొచ్చినట్లుగా వ్యవహరించి గుడిసెలను వెలాచెదురు చేసి అందరిని భయ భ్రాంతులకు గురి చేస్తుంది. మాణిక్యాలదేవి భాణం,ఎల్లంగు తీసుకొని వరహం వెంటపడుతుంది.
చాలా సేపటికి మాణిక్యాలదేవి వదిలిన బాణం తగిలి వరహం పడిపోయిన దాని స్థానంలో గొర్రెపొట్టేలు దర్శనమిస్తోంది.అది చూసిన వెంటనే మాణిక్యాలదేవి స్పృహతప్పి పడిపోతుంది. అదే అదునుగా భావించిన లింగమంతుడు మాణిక్యాలదేవి దాహం....దాహం తీర్చడానికి తిత్తిలోని సురాజనే మత్తు(సురాపానకం) పానీయం తాపీ,ఆమె మెడలో తాళీ కట్టి వివాహం చేసుకుంటాడు.చీకటి పడే సమయం అవుతుండడంతో ఆమెను తీసుకొని గుట్టలోకి వెళ్లాడు.గూడెం చేరుకొని చెంచు నాయకుడు ఎనుబోతు నాయుడు ఆయన కుమారుడు,మిగిలిన చెంచులు జరిగిన విషయం తెలుసుకొని ఆగ్రహంతో గుట్టవద్దకు చేరుకుంటారు.అక్కడ లింగమంతుడు చెంచునాయకులకు యుద్ధం జరుగుతుంది. గుట్టలోంచి మెరుపులా వచ్చి వాళ్ళపై దాడి చేసి చెరకలోకి పోతుంటాడు.

**- శివుడే..లింగమంతుడిగా..**

ఇక లాభం లేదనుకున్న చెంచుగూడెం వాళ్లందరు ఒకే సారి గుట్టచెరికలోకి ప్రవేశిస్తారు. అక్కడ లింగమంతులస్వామిని చూసి శాంతిస్తారు. అక్కడ వారికి లింగమంతుడు శివుడిగా దర్శనమిస్తాడు. దీంతో శివుడే లింగమంతుడు వచ్చి మాణిక్యాలదేవిని వివాహం చేసుకున్నాడని గ్రహించి అప్పటి నుంచి వారు శ్రీ



లింగమంతుల స్వామికి జాతర నిర్వహిస్తారు. అదే కాల క్రమేణా ఎర్రబెల్లి (శ్రీ లింగమంతల స్వామి) జాతరగా ప్రసిద్ధి చెందింది. ఇదే కథను జాతర సందర్భంగా కళాకారులు గుట్ట వద్ద ప్రదర్శిస్తారు. జాతర చివరి రోజు మాణిక్యాలదేవి ప్రవేశం ఆమె గొర్రె పోట్టేలను గాయపర్చడంతో జాత ర ముగుస్తుంది.

**-ఐదుగురు అమ్మలకు ప్రత్యేకపూజలు...**

జాతర సందర్భంగా లింగమంతుడుని మాణిక్యాలదేవి కళ్యాణం వారికి పూజలతో పాటు ఐదుగురు అమ్మలకు ప్రత్యేకంగా పూజలు నిర్వహిస్తారు. అదేవిధంగా గంగాభవాని, చాముండేశ్వరీ దేవి, ఆగుమంచమ్మ, యలమంచమ్మ, పాపమాక కోమరమ్మలకు ఇక్కడ ప్రత్యేక పూజలు జరుపుతారు.లింగమంతుల జాతరకు ప్రత్యేకబస్ సౌకర్యాలు.. నిడమనూరు

**-మార్చి23 నుంచి 26 వరకు ఎర్రబెల్లి శ్రీలింగమంతుల జాతర**

**-జాతరకు ముస్తాబైన ఎర్రబెల్లి శ్రీలింగమంతుల స్వామి దేవాలయం**

**-తెలంగాణ రాష్ట్రంలోని దురాజ్ పల్లి జాతర తర్వాత యాదవుల రెండోవ అతి పెద్ద జాతర**

**-శ్రీ లింగమంతుల జాతరకు వచ్చే భక్తులకు ఆర్టీసీ అధికారులకు ప్రత్యేక బస్ సౌకర్యాలు కల్పన**

**-ఎర్రబెల్లి గుట్ట వద్ద శ్రీ లింగమంతుల స్వామి,అమ్మవార్ల కథ ప్రదర్శన**

మండలంలోని ఎర్రబెల్లి గ్రామంలో మార్చి 23నుంచి 26 వరకు జరిగే ఎర్రబెల్లి లింగమంతుల జాతరకు వచ్చే భక్తులకు ఆర్టీసి భక్తులకు అధికారులు ప్రత్యేక బస్ సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆర్టీసి మిర్యాలగూడ డిఎం ఒక ప్రకటనలో తెలిపారు.
-ఈ జాతరకు వచ్చే భక్తులకు వసతులు



ఎర్రబెల్లి లింగమంతుల స్వామి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చూస్తున్నామని ఎర్రబెల్లి లింగమంతుల స్వామి ఆలయ చైర్మన్ మశిముక్కు మట్టయ్య అన్నారు. ఈసందర్భంగా ఎర్రబెల్లి జాతరకు వచ్చే భక్తులకు ప్రత్యేక వసతులు, త్రాగునీటి వసతుల కోసం ప్రత్యేకంగా మినిట్యాంక్లు , త్రాగునీటి అవసరాల కోసం సూమారు20 వాటర్ ట్యాంకర్లు అందుబాటులోకి ఉంచుతామని ఆలయ చైర్మన్ మశిముక్కు మట్టయ్య తెలిపారు.

## అన్ని రాష్ట్రాల అధికారులతో

# సీఈసీ భేటీ

మొదటిపేజీ తరువాయి..

పరిశీలకులతో కేంద్ర ఎన్నికల సంఘం సమావేశం అయింది. సీఈసీ రాజీవ్‌కమార్, సీనియర్ ఎన్నికల అధికారులు ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో తీసుకోవల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన విధానంపై ఎన్నికల సంఘం పలు సూచనలు చేసింది. ఈ సమావేశంలో మొత్తం 2150 ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను కేంద్ర ఎన్నికల సంఘం ట్వీట్ చేసింది. 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానంపై అధికారులతో సమీక్ష నిర్వహించినట్లు ఈసీ ట్వీట్ చేసింది. మరోవైపు దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల పార్టీలు ఎన్నికల యుద్ధంలోకి దిగిపోయాయి. ఆయా పార్టీలు ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించేశాయి. బీజేపీ ఇప్పటికే 195 మందితో కూడిన తొలి జాబితాను ప్రకటించింది. అలాగే కాంగ్రెస్ కూడా 39 మందితో కూడిన ఫస్ట్ జాబితాను రిలీజ్ చేసింది. ఆదివారం తృణమూల్ కాంగ్రెస్ కూడా పబ్లిక్ మీటింగ్‌లో అభ్యర్థులను ప్రకటించి.. ప్రజలకు సీఎం మమత పరిచయం చేశారు. ఇలా ఆయా ప్రధాన పార్టీలన్నీ అభ్యర్థులను ప్రకటించి.. ప్రచారంలో దూసుకుపోతున్నాయి. ప్రధాని మోడీ కూడా దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో పర్యటిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తున్నారు. ఎన్డీఏ కూటమి 400 సీట్లకు పైగా గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇంకోవైపు ఇండియా కూటమి కూడా అధికారంపై ఆశాభావం వ్యక్తం చేస్తోంది.




## 14 ఎంపీ సీట్లు

# గెలుస్తాం..

మొదటిపేజీ తరువాయి..

అర్థం చేసుకోవాలని కోరారు. ఖమ్మం అభ్యర్థిగా నామా నాగేశ్వరరావు పేరును ఎందుకు ప్రకటించలేదు? అని



నిలదీశారు. గులాబీ పార్టీకి దిక్కులేదా? అని ప్రశ్నించారు. మహబూబాబాద్ సిట్టింగ్ ఎంపీ మాలోత్ కవిత పేరు ఎందుకు ప్రకటించలేదు? ఆమెకు టికెట్ ఇవ్వరా? అని అడిగారు. కేసీఆర్, హరీష్ రావు ప్రాతినిధ్య వహిస్తున్న మెదక్ జిల్లాలో బీఆర్ఎస్ కు అభ్యర్థి దొరకడంలేదా? అన్నారు. నిజామాబాద్ లో కవితకు టికెట్ ఎందుకు ఇవ్వడం లేదు? ప్రజలు మళ్లీ బండకేసి కొడతారని అనుమానమా? అని ప్రశ్నించారు. సికింద్రాబాద్ లో గతంలో పోటీ చేసిన శ్రీనివాస్ యాదవ్ కొడుకుకి టికెట్ ఎందుకు ఇవ్వడంలేదు? అని రేవంత్ నిలదీశారు.లోక్ సభ ఎన్నికల విజయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో 14 ఎంపీ సీట్లు గెలుస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కు పార్టీకి కార్యకర్తలే బలమని స్పష్టం చేశారు. వారే హస్తం పార్టీని తెలంగాణలో అధికారంలోకి తీసుకొచ్చారని తెలిపారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ 9 స్థానాలు గెలిచింది. ఒక్కస్థానంలో మాత్రమే బీఆర్ఎస్ విజయం సాధించింది. 10 స్థానాలకుగాను 9 సీట్లు గెలిపించినందుకు ఓటర్లకు రేవంత్ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తుందని రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. 6 గ్యారంటీలను అమలు చేసి తీరుతామన్నారు. ఇప్పటికే మహలక్ష్మి, గృహజ్యోతి , ఆరోగ్యశ్రీ పథకాలను ఇచ్చిన మాట ప్రకారమే అమలు చేస్తున్నామన్నారు. మరో గ్యారంటీని అమలు చేయడానికి ఖమ్మంలో శ్రీకారం చుట్టామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తాజాగా సీఎం రేవంత్ రెడ్డి ఖమ్మంలో ప్రారంభించారు. పేదల ఇళ్లను దేవాలయాలుగా సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి రూ. 22, 500 కోట్లు కేటాయించామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయలేదని విమర్శించారు. కేసీఆర్ తెలంగాణ ప్రజలను పదేళ్లపాటు మోసం చేశారని మండిపడ్డారు.

## ఎన్నికల బాండ్ల వివరాలు

# వెల్లడించాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

వేర్వేరుగా భద్రపర్చామని, వాటిని మ్యాచ్ చేసి వివరాలను ఇచ్చేందుకు మరింత సమయం కావాలని బ్యాంకు తరఫు న్యాయవాది కోర్టును అభ్యర్థించారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తాజాగా విచారణ జరిపింది. ఈ సందర్భంగా ఎస్‌బీఐ తీరుపై కోర్టు అసహనం వ్యక్తం చేసింది. 'గత నెల ఇచ్చిన తీర్పు ప్రకారం విరాళాల వివరాలు వెల్లడించాలని మేం ఆదేశించాం. మీరు ఇలా అదనపు సమయం కోరుతూ మా దగ్గరకు రావడం చాలా తీవ్రమైన విషయం. మా తీర్పు స్పష్టంగా ఉంది. ఏ దాత నుంచి ఏ గ్రహీత ఎంత తీసుకున్నారన్న వివరాలను మ్యాచ్ చేసి మేం చెప్పమనలేదు. ఎన్ని బాండ్లను జారీ చేశారన్న వివరాలను ఉన్నది ఉన్నట్లుగా ఈసీకి ఇవ్వమని ఆదేశించాం. గత 26 రోజులుగా దీనిపై మీరు ఎలాంటి చర్యలు తీసుకున్నారు. ఆ సమాచారమేదీ మీరు చెప్పలేదు. మార్చి 12 సాయంత్రం పనిగంటలు ముగిసేలోగా దాతల వివరాలను మీరు ఈసీకి అందజేయాల్సిందే' అని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. అనంతరం ఆ వివరాలను బహిర్గతపర్చాలని ఈసీకి సూచించింది. బాండ్ల వివరాలు తెలియజేసేందుకు తాము మరింత సమయం ఇవ్వాలని ఎస్బీఐ తరఫున హరీష్ సాల్వే వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టు సీజేఐ జస్టిస్ డివై చంద్రచూడ్‌తో కూడిన ధర్మాసనం తిరస్కరించింది. రేపు ఈసీకి సమర్పించాలని, 15వ తేదీ లోపు సాయంత్రం 5 గంటల్లోపు ఎన్నికల సంఘం వెబ్ సైట్‌లో వివరాలు అప్ లోడ్ చేయాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.
ఎస్బీఐ బాండ్ల విషయంలో సుప్రీంకోర్టు తీర్పు ఎస్బీఐకి చెంప పెట్టు లాంటిదని సీనియర్



అడ్వకేట్ ప్రశాంత్ భూషణ్ అభిప్రాయ పడ్డారు. కోర్టు ఉత్తర్వులకు సంబంధించి ఎస్బీఐ చైర్మన్ అఫిడవిట్ ÷ల్ చేయాలని కోరారు. కోర్టు ఉత్తర్వులు పాటించకకుంటే ధిక్కరణ చర్యలు తీసుకుంటామని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. 2019 ఏప్రిల్ 12వ తేదీతో ఉన్న ఎలక్టోరల్ బాండ్ల వివరాలను ఎస్బీఐ తెలియజేయాల్సి ఉంది. ఎలక్టోరల్ బాండ్ కొనుగోలు చేసిన తేదీ, పేరు, బాండ్ విలువ, బాండ్ రిడీమ్ చేసుకున్న పార్టీ వివరాలు, తేదీ వెల్లడించాల్సి ఉంది. అందుకోసం ఎస్బీఐ సమయం కోరగా, సుప్రీం కోర్టు నిరాకరించింది

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967